తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

RNI NO.APTEL / 2013 /50370

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

గురువారం 09.05.2024 | సంపుటి : 10 సంచిక : 300 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్









# నాయకులకు ఉండాల్సిన ఉత్తమ గుణాలేంటి?

త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. మే 13 న మన రాష్ట్రం లో లోకసభ ఎన్నికలు జరగనున్నాయి.నాయకులు ఎలా వుండాలో తెలుసుకుందాం. పురాణాల్లో రాజుల గురించి విన్నాం చదివాం. ఆనాడు రాజులు ఆదర్శంగా ప్రజలకు జవాబుదారీగా ఉన్నారు. ప్రజలను కన్నబిడ్డలా చూసుకున్నారు. తమ పాలన గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోవడానికి రాజప్రసాధం లో మారువేశాలతో సాధారణ వ్యక్తుల జనావాసాలు సంచరించారని చదువుకున్నాం. కాలం మారింది రాజులు పోయారు. రాజ్యాలు పోయాయి. రాజరికం పోయి ప్రజాస్వామ్యం వచ్చింది. రాజులనాటి కాలంలో రాజులు చెప్పిందే వేదం అయితే ప్రజాస్వామ్యంలో ప్రజలు తమకు నచ్చిన వారిని సమర్ధులను ఎన్నుకుంటారు. అందుకే ప్రజల కోసం ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజలే పరిపాలకులుగా ఎన్నికయ్యే మహత్తరమైనది మన ప్రజాస్వామ్య వ్యవస్థ. కానీ ప్రజల కోసం సేవ చేసే నిజమైన నాయకుడు కొనసాగే ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థలో ప్రలోభాలు డబ్బు, మద్యం వంటి వాటి ప్రభావంతో పాటు నేరచరిత్రలో అక్రమార్కుల సైతం అక్కడక్కడ చొరబడితే వ్యవస్థ స్పూర్తి క్రమంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇలాంటి ప్రమాదం నివారించాలంటే ఓటర్లు ఓటు హక్కు ద్వారా తమ నాయకుణ్ణి ఎన్నుకోవచ్చు. నాయకులు వ్యవస్థ నడిపించే సత్తా కలిగిన వారై ఉండాలి .వారి మనసుతో పాటు నడక, నడత ఆలోచనలు చేసే పనులన్నీ నిస్వార్థంగా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం అందించేలా స్పూర్తి మంతపై మొత్తానికి ఆదర్శంగా ఉండాలి. ముఖ్యంగా చట్టసభల ఎన్నికల్లో నిలబడే నాయకుల లక్షణాల్లో ఓటర్లు గమనించాల్సినవి ఏమిటి అంటే నాయకుడికి తన నియోజకవర్గ ప్రజల పట్ల తల్లి లాంటి మనసు ఉండాలి. ఉదాహరణకు కోడి తన పిల్లలను రెక్కల కింద దాచుకొని శత్రువుల భారీ నుండి కాపాడుతుంది. పిల్లల భద్రత విషయంలో శత్రువు ఎంత పెద్దదైన ఆత్మవిశ్వాసాన్ని మదిలో నింపుకొని ఎదురు దాడి చేస్తుంది. నాయకుడు కూడా తన పరిధిలోని ఏ ఆపద వచ్చినా నేను ఉన్నానని భరోసా ఇచ్చే విధంగా కడుపులో పెట్టుకొని చూసుకోవాలి.ప్రజలందరినీ సమదృష్టితో చూడగలగాలి. రానున్న కాలానికి ప్రజల అవసరాలు ఎలా ఉంటాయి. అందుకు అనుగుణంగా ఏమి చేయగలమో చూడగలిగే దార్శనిక దృష్టి అవసరము. అర్హులైన అత్యంత పేదరికంలో ఉన్న వారిని గుర్తించగలగాలి. ప్రభుత్వము అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయో లేదో గమనించాలి. ప్రజల సమస్యలను వారి దృష్టి కోణంలో చూసి చట్టసభల్లో వాటికి పరిష్కారాన్ని వెతికే ప్రయత్నం చేయాలి. మొత్తానికి తన నియోజకవర్గ ప్రజలపై రాజకీయాలకు అతీతంగా చల్లని చూపు కలిగి ఉండాలి.

మంచి మాటలు చేటు కలిగించే చెడు మాటలను వేరు చేసి వినగలిగాలి. విమర్శలకు కృంగిపోకుండా పొగడ్తలకు పొంగిపోకుండా రెండిటిని సమంగా విని సమతుల్యత పాటించాలి. రామాయణంలో సీతమ్మ గురించి పామరుడైన ఒక పౌరుడు చేసిన విమర్శ వ్యాఖ్యను విన్న శ్రీరాముడు అవి పట్టించుకోవద్దని ఎందరు వారించిన వినకుండా ప్రజల మనోభావాలకు పాలకులు జవాబుదారులుగా ఉండాలని ప్రవేశం చేయించారని చెబుతారు. ముఖ్యంగా ప్రతిపక్షం చేసే విమర్శలను ఓపికగా విని వాటిలో నిజ నిజాలు గుర్తెరిగి అందుకు అనుగుణంగా వ్యవహరిస్తే బాగుంటుంది. ప్రజల బాగోగులపై స్పందించే గుణం ఉండాలి. అలాంటప్పుడే ప్రజల హృదయాల్లో కొంత కాలం మంచి స్థానం పొందుతారు. సమస్యలు బాధలతో తన వద్దకు తెచ్చే వినతులను దయార్ధ హృదయంతో స్వీకరించాలి. చేసే పనులు ఆచరణలో దయా గుణం ప్రతిబింబించాలి. రాజకీయం అంటే వృత్తి కాదు అని గుర్తించాలి. ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన వారు నిర్ణీత పదవీకాలం పూర్తి చేశాక తన జీవన గమనానికి కుటుంబ పోషణకు ఏదో ఒక వృత్తి ఎంచుకొని ముందుకు సాగేలా ఉండాలి. ఎమ్మెల్యే,యం.పి అంటే పాలకుడు కాదు చట్టసభలకు పంపించిన ప్రజల ప్రతినిధి మాత్రమే .చట్టసభల్లో చట్టాల రూపకల్పన సమయంలో తనకు ప్రజాక్షేత్రంలో ఉన్న సంబంధాలు ఒకటి అవసరాలను చట్టాలకు ఎలా అన్వయించవచ్చు తెలియజేయగలగాలి. పెద్దపెద్ద స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు సైతం భాగస్వామ్యాన్ని అందిస్తున్నాయి. ప్రజా సేవను అందించడంతో పాటు అవసరమైన చట్టాల రూపకల్పనలో భాగస్వామ్యం అనేది వారికి దక్కని తనకు మాత్రమే దొరికిన అవకాశం ఎంతో గొప్పదో అర్థం చేసుకోగలగాలి. చేతులకు అవినీతి అక్రమాల మకిలి అంటకుండా చూసుకోవాలి .తన పరిధిలోని ప్రజలకు ఇబ్బందులు ఉన్నప్పుడు వారికి అభయహస్తం అందించేలా ఉండాలి. ముందు తరాలకు ప్రజాస్వామ్య ఫలాలు అందించేలా ప్రణాళికలు రాయగలగాలి.గతం లో అనేకమార్లు వివిధ శాసన సభ ఎన్నికల్లో,పార్లమెంట్ ఎన్నికల లోఅనేక సార్లు గెలుపొంది ప్రజాదరణ పొందిన శాసన సభ్యులు,లోకసభ సభ్యులు వున్నారు.అవినీతి, అక్రమాల కి పాల్పడకుండా సాధారణ జీవితం గడిపి ఆర్టీసి బస్సులు,ఆటోలలో అసెంబ్లీ కి పోయిన శాసన సభ్యులు,పార్లమెంట్ సభ్యులు వున్నారు.శాసన సభ్యులు,పార్లమెంట్ సభ్యులు ప్రజలకు సేవకులు గా వుండాలి.అధికార గర్వం , అహంకారం వుండకూడదు.ఇన్ని లక్షణాలు పోటీ చేసే నాయకుడు లో వుండాలి.



**కామిడి సతీష్‌రెడ్డి,**
తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు
9848445134

# మహిళకు కాంగ్రెస్ ఇచ్చిన గౌరవం!

కాంగ్రెస్ పార్టీ దేశంలో మహిళ సాధికారతకు గ్యారంటీలు ప్రకటించింది. మహిళకు తద్వారా గౌరవం,స్వశక్తి మీద నిలిచే విధంగా బలం చేకూర్చనున్నది. కాంగ్రెస్ మ్యాను ఫాస్టో లో మహిళ కు అత్యంత ప్రధాన్యతను ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్, ఇండియా కూటమి మహిళలకు పెద్ద పీట వేయడం బీజేపీ కి ముఖ్యంగా పీఎం నరేంద్ర మోడీకి మింగుడు పడడం లేదు.మహిళలకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో 50 శాతం రిజర్వేషన్ తో పాటు, పేద మహిళలకు లిస్ట్ రూపొందించి మరీ నెలకు 8,500 రూపాయల చొప్పున, ప్రతీ ఏడాది లక్ష రూపాయలు వారి అకౌంట్ లో వేస్తారు.కోట్లాది మంది గృహిణు లకు కూడ దీని వల్ల ఒక ఆత్మ స్థయిర్యం పెరుగుతుంది. గతంలో తమిళనాడు లో సినీ నటుడు కమల్ హాసన్ కొత్తగా పార్టీ పెట్టి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే ముందు గృహిణులకు వేతనం ఉండాలి అనే ప్రతిపాదన తెచ్చారు. చైనా లో కూడ ఒక మహిళ ఇందుకోసము కోర్టుకు వెళ్ళింది. ఇలా మహిళల గృహంలో కుటుంబాన్ని నిలబెట్టడం కోసం శ్రమ చేస్తున్న విషయం మీద ప్రపంచంలో చర్చ కూడ జరిగింది.




## కాంగ్రెస్ మేనిఫెస్టోలో చోటు!

ఇప్పుడది కాంగ్రెస్ మ్యాను ఫాస్టో లో చోటు చేసుకోవడం సంతోషం గా ఉన్నది.ఈ స్కీం వల్ల మహిళలకు ఎలా లాభం జరుగుతుంది? కుటుంబం బడ్జెట్ కు ఎలా తోడు అవుతుందో వివరిస్తున్నారు.కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ లు తమ ఎన్నికల ప్రచారంలో అందరికీ అర్థమయ్యే విధంగా వివరిస్తున్నారు. పురుషునికి సమానంగా బయట 8 గంటలు ఉద్యోగం చేసి వచ్చి, ఇంటిలో వంట, ఇంటిపని అంతా చేస్తారు. భర్తకు, పిల్లలకు, ఇలా ఇంటిలో అందరికీ భోజనం పెట్టిన తర్వాత గాని ఆమె తినదు. ఒక్కోసారి అందరికీ వడ్డించినంక అన్నం మిగులదు, అయినా ఆకలి తో కూడ అన్నం తినకుండా పేద కుటుంబాల్లో అమ్మ పడుకుంటుంటుంది.ఇంటిలో అమ్మ ఒక అన్పెయిడ్ లేబర్ లాంటిది. ఆమె కు జీతం లేదు.ఈ దేశం భవిష్యత్తు అయిన పిల్లలను పౌరులను తీర్చి దిద్దుతున్నది అమ్మ! అలాంటి మహిళలకు ఇప్పుడు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రాధాన్యం ఇచ్చారు.

## పీఎంకు నచ్చలేదు!

ఇది ఇప్పుడు మన పది ఏండ్ల నుంచి దేశాన్ని పాలిస్తున్న పాలకులు, ముఖ్యంగా పీఎం నరేంద్ర మోడీకి, హోమ్ మంత్రి అమిత్ షా కు, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కు నచ్చడం లేదు. అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గొడ్డు మాంసం సరఫరా చేస్తారని, హిందువులు పూజించే గోవులను కోయడానికి అనుమతి ఇస్తారని, వారి మ్యానుఫాస్టో లో ఈ విషయం ఉందని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అతి పెద్ద అబద్దం ఆడుతున్నాడు!ఈ విషయమే అసలు మ్యాను ఫాస్టో లో లేదు.ఇలాంటి అబద్దాలు బోలెడు చాలా సులువుగా చెప్పేస్తున్నారు. జాతీయ ఛానల్ అయిన ఆజ్ తక్ కూడ పీఎం నరేంద్రమోడీ ప్రచారం చేస్తున్నట్టుగా కాంగ్రెస్ మ్యాను ఫాస్టో లో హిందువుల బంగారం, తాళి బొట్టు తీసుకుని ఇతరులకు ఇస్తారని, ఆస్తులు తీసుకుని ముస్లింలకు పంచుతారని, రెండు ఇండ్లు ఉంటే ఒక ఇల్లు, రెండు కార్లు ఉంటే ఒక కారు తీసుకుని ఇతరులకు ఇచ్చేస్తారని, ఎక్కడ కూడ రాసి లేదని స్పష్టంగా చెప్పడం విశేషం, ప్రభుత్వం ఒడిలో మీడియా గా పేరున్న ఆజ్ తక్ లాంటి ఛానల్ ఫ్యాక్ట్ చెక్ చేసి, పీఎం మోడీ చెప్పేది అంతా అబద్ధం అని పేర్కొనడం ద్వారా కొంత దేశంలోని బీజేపీ వ్యతిరేక గాలిని అర్థం చేసుకుంటున్నట్లు కనిపిస్తున్నది.

## జాతీయ ఛానల్స్ మారుతున్నాయా?

ఆజ్ తక్ ఒక్కటే కాదు,జి న్యూస్ వైఖరిలోను కొంత మార్పు వస్తున్నట్లు కనిపిస్తున్నది. దేశంలో బీజేపీ వ్యతిరేక గాలి ని కొన్ని నేషనల్ ఛానల్స్ అర్థం చేసుకుంటు న్నాయా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? చూడాలి? పరిశీలించాలి. ఇలా ప్రభుత్వ అనుకూల మీడియా లో మార్పు? ఇక కాంగ్రెస్ పార్టీ మ్యాను ఫాస్టో లోని ఐదు న్యాయ్ లు,25 గ్యారంటీలు ఇప్పుడు దేశంలోని నిరుద్యోగుల్లో, రైతుల్లో, మహిళల్లో చర్చ అయిపోయింది. పీఎం మోడీ ప్రభుత్వం పది సంవత్సరాలలో ప్రజలకు చేసిన న్యాయం ఏమీ లేదు అని గ్రహిస్తున్నారు. ఓటమి భయం తో బీజేపీ నేతలు రాహుల్ గాంధీ కుటుంబం మీద అబద్దపు ప్రచారం చేస్తున్నట్లు ఒక స్పష్టత వచ్చింది. రెండు, మూడు విడుతల పోలింగ్ లో ఇప్పటికే 289 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ కి వ్యతిరేకంగానే అధికంగా ఓట్లు పడ్డాయని పీఎం మోడీ కి అర్థం అయిపోయింది. అందుకే అబద్దాలు, మీద అబద్దాలు మాట్లాడుతున్నారు అనేది స్పష్టంగా కనిపిస్తున్నది. ఒక ప్రధాన మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి,2002 నుంచి గుజరాత్ లో సీఎం గా, 2014 నుంచి భారతదేశం ప్రధానిగా రెండు సార్లు అవకాశం లభించిన నేత ఇలా తన హోదాకు మచ్చ ను మిగిల్చే మాటలు, కేవలం గెలువడానికి, అధికారం కోసం అబద్ధపు మాటలు, ప్రజల్ని తప్పుదారి పట్టించే విధంగా విషపు, విద్వేషపు ఉపన్యాసాలు ఇవ్వడం దేశమే కాదు, ప్రపంచం సైతం చూస్తున్నది. మరో ఐదు విడుతల పోలింగ్ జరగాల్సి ఉన్నది. ఎన్నికల ప్రచారంలో పీఎం మోడీ, హోమ్ మంత్రి అమిత్ షా తిరుగుతున్నారు. ఇప్పటికే తెలంగాణ కు వచ్చినపుడు, ముస్లింలకు ఇస్తున్న రిజర్వేషన్ లను తాము అధికారం లోకి వస్తే రద్దు చేస్తాము అని అమిత్ షా బహిరంగంగా చెప్పి వెళ్లారు. బీజేపీ నేతలు, పీఎం మోడీ తదితరులు, మైనారిటీ లను టార్గెట్ చేసి మాట్లాడడం తో వారంతా కాంగ్రెస్ కే ఓటు వేయాలని తీర్మానించుకునే పరిస్థితి వచ్చింది. క్రిస్టియన్లు, దళితులు, ఆదివాసీలు,బిసి లలో, ఓబీ సిలలో కొంత సెక్షన్ మొత్తంగా ఎస్టీలు వన్ సైడ్ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపే పరిస్థితి వచ్చింది. తెలంగాణ లోనూ పరిస్థితి అలాగే ఉంది. తెలంగాణ లో జరిగిన గత అసెంబ్లీ ఎన్నికల్లోను ఇదే జరిగింది.మహిళల రక్షణ కు సంబంధించి కూడ కాంగ్రెస్ పైనే ఎక్కువ నమ్మకంగా పరిస్థితి ఉన్నది. ఈ విషయాలు అన్నింటికన్నా ముఖ్యమైనది, మనదేశం రాజ్యాంగం, రాజ్యాంగం ద్వారా సంక్రమించే హక్కులు, మరో వైపు ప్రజాస్వామ్యం పరిరక్షణ ప్రస్తుత ఎన్నికల్లో ప్రధాన విషయం అయిపోయింది. బీజేపీ మరో సారి అధికారం లోకి వస్తే గ్యారంటీ గా రాజ్యాంగం లో మార్పులు వస్తాయి. ఆ పార్టీ ఎంపీ లు,నేతలు ఈ విషయాలను ఎత్తి చూపుతూ, తమకు ఈసారి 375 నుంచి 400 సీట్లు వస్తే రాజ్యాంగం మార్చవచ్చు, అని చెప్పిన విషయం అందరికీ తెలిసిందే! ఇప్పుడు ఇది నిజం కాదని చెబితే, చెప్పింది అబద్ధం, అయిపోతుందా?



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# నోట్లకు ఓట్లను అమ్ముకోవద్దు

భారత దేశం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందిన తర్వాత జాతీయ నాయకులు దేశ పరిస్థితులను దృష్టిలో వుంచకొని ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంపిక చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు పునాది. ఎన్నికల కమిషన్ ఏర్పడి 60 సంవత్సరాలైన సందర్భంగా ఎన్నికల కమిషన్ 2023 జనవరి 25న దేశంలో 12వ జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహిస్తుంది. ఓటు హక్కు' ఓటు విలువ 'ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన చైతన్యం కలిగించి ఓటర్లతో సదస్సులు ర్యాలీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది "బలమైన ప్రజాస్వామ్యం కోసం ఎన్నికల అక్షరాస్యత "అనే నినాదం తో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఎన్నికల కమిషన్ నిర్వహిస్తోంది. భారత్ రాజ్యాంగం 326 ప్రకారం 18 సం॥రాలు నిండిన జాతీయ పౌరులకు వయోజన ఓటుహక్కు కల్పించబడింది. కుల, మత, లింగ, ప్రాంత, ధనిక, పేద వివక్ష లేకుండా అక్షరాస్యులకు నిరక్షరాస్యులకు సార్వత్రిక వయోజన ఓటు హక్కు కలిపించి ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టింది.

అభివృద్ధి చెందిన దేశాల కంటే ముందే మన దేశంలో వయోజన ఓటింగ్ హక్కు కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది. ఓటు హక్కు అందరికీ వజ్రా యుధం అయింది. సామాన్యుని గొంతుకైంది. ఓటు హక్కు ద్వారా ఓటరు స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు కలిగి ఉన్నాడు. తమకు నచ్చిన ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అధికారం వుంటుంది. ప్రజాస్వామ్యంలో ప్రజల చేతిలో సార్వ బౌమాధికారం అధికారం వుంటుంది. ఓటు హక్కు ద్వారా 5 ఏళ్ళకు ఒక సారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తమ సార్వ భౌమాధికారాన్ని వినియోగిస్తారు. ప్రజలే ప్రభువులు అమెరికా మాజీ అధ్యక్షులు 'అబ్రహం లింకన్' అభిప్రాయం ప్రకారం 'ప్రజలచేత ప్రజల కొరకు నిర్వహించబడే ప్రజల ప్రభుత్వం' ప్రజాస్వామ్యమని నిర్వచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ప్రజాస్వామ్య మనుగడకు ఓటే పునాది. ఎన్నికల కమిషన్ ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి తో పనిచేస్తూ ఓటరు నమోదు ఓటరు జాబితా తయారు 'దేశములో చట్టసభల స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తుంది. ఎన్నికల్లో ఓటర్లు అందరు విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి.

## ఓటు హక్కు నిర్లక్ష్యం

దేశంలో చాలా మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం లేదు1952 లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో 45 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించారు. 2019 నాటికి17 వ లోకసభ ఎన్నికల్లో67 శాతం మంది ఓటు వేశారు. మొత్తం ఓటర్లలో 90 శాతం ఓటింగ్ జరిగితే దేశం అభివృద్ధి పథంలో పురోగమిస్తుందన్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్య ఓటర్లకు కనువిప్పు కావాలి. యువత దేశ భవిత దేశ రాజకీయాల్లో యువత క్రియాశీలకంగా పాల్గొనాలి యువత రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.ఓటు వేయడం పై ఆసక్తి చూపడం లేదు. సాధారణ ఎన్నికల్లో యువత ఓటింగ్ శాతం గ్రామీణ ప్రాంతాల కంటే తక్కువ వుంటుంది.పట్టణ ప్రాంతాలలో చదువుకున్న వారు ఓటింగ్ పై ఆసక్తి చూపడం లేదు.



## నోటుకు ఓటు ప్రజాస్వామ్యానికి చేటు

ఓటరు నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. కానీ రాజకీయ పార్టీలు ఓటును అంగడి సరుకుగా మార్చాయి .డబ్బు మద్యం వివిధ ప్రలోభాలకు ఓటును అమ్ముకునే నోటుకు ఓటు సంస్కృతి పెరిగి ప్రజాస్వామ్యానికి చేటుగా పరిణమించింది.రాజకీయ పార్టీలు ఓటర్లకు డబ్బులుఎరగా చూపి ఓటు వేయించు కుంటున్నారు . ఎన్నికల కమిషన్ సూచించిన దాని కంటే ఎన్నికల వ్యయం చేస్తున్న రాజకీయ పార్టీల మీద నియంత్రణ లేదు.ఈ పరిస్థితులు ప్రజాస్వామ్య వ్యవస్థ స్ఫూర్తికి విఘాతం గా పరిణమించాయి. ఓటును అమ్ముకోవడం ద్వారా ప్రజలు ప్రజా ప్రతినిదులను ప్రశ్నించే హక్కును కోల్పోతారు. ప్రజాసంక్షేమం కుంటుపడుతుంది. దేశ భవిష్యత్తు నాయకుల చేతుల్లో వుంటుంది. ఆనాయకుల తలరాత మార్చేది ఓటు" కాళోజీ అన్నట్లు "అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు ఏ పాటి వాడో చూడాలి" ప్రజలకు ఇప్పటివరకు ఏమిచేశాడో గమనించి నేరచరిత లేని నిజాయితీ వంతులను ప్రజా ప్రతినిధులు గా ఎన్నుకొని అవినీతి రహిత' నేరరహిత రాజకీయ వ్యవస్థకు ఓటర్లు ఉద్యమించాలి. దేశ భవిష్యత్తు అభివృధి ప్రభుత్వాల మార్పుకు ఓటు వజ్రాయుధం లాంటిది. ప్రభుత్వం నిర్బంధ ఓటింగ్ విధానాన్ని అమలు చెయ్యాలి. ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల ప్రచారంలో చుయిస్తున్న శ్రధకంటే ఎక్కువగా ఓటింగ్ హక్కు వినియోగం ఎన్నికల విధానం ఎన్నికల అక్షరాస్యత మీద దృష్టి పెట్టాలి.

## రాజకీయ పార్టీలు యువత విభాగం

అధ్వర్యంలో ఓటు నమోదు ఓటరు గుర్తింపు ఆధార్ కార్డు తో ఓటరు కార్డు అనుసంధానం దొంగ ఓటర్ల గుర్తింపు ఎన్నికల అక్షరాస్యత పరివ్యాప్తికి శిక్షణ తరగతులు నిర్వహించి ఓటింగ్ శాతం పెంచడానికి కృషి చెయ్యాలి. ప్రభుత్వం నిర్బంధ ఓటు హక్కును కలిపించాలి. ప్రభుత్వం ఎన్నికల కమిషన్ పౌరసమాజం యువత' మహిళా సంఘాలు' స్వచ్ఛంధ 'సామాజిక సేవా సంస్థలు ఓటు హక్కు వినియోగం పై అవగాహన చైతన్యం కలిగించాలి. కళాశాలల్లో ఓటు హక్కు వినియోగం మీద సాంస్కృతిక కళా బృందాల ప్రదర్శనల ద్వారా ఓటర్లను చైతన్య పరచాలి . "ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా సమర్థులైన అభ్యర్థులకు ఓటువేసి ఎన్నుకుంటానని ప్రతిజ్ఞ చెయ్యాలి" అప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ బల్లోపేతం అవుతుంది. భారత రాజ్యాంగ పిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు భారత దేశం చారిత్రకంగా వెనుకబడిన వర్గాలు దళితులు ఆదివాసీలు తాడితులు పీడిత వర్గాలు రాజకీయంగా అభివృధి చెందటానికి ఓటు హక్కు ముఖ్యమైన మార్గం అని పేర్కొన్నారు. ప్రతి ఓటరు ఓటు విలువ తెలుసుకొని ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కు వినియోగించు కోవాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం ప్రజల సామాజిక బాధ్యత. లిఓటరుగా వున్నందుకు గర్వపపడుతున్న ఓటు వేయడానికి సిద్ధంగా వున్న అనేది నినాదం కాకుండా ఓటర్ల విధానంగా వర్ధిల్లాలి.లి ఓటు వేద్దాం ప్రజాస్వామ్య పరిపుష్టికి పాటుపడుదాం అని ఓటర్లు ప్రతిజ్ఞ చేయాలి. పట్టణ ' నగర ప్రాంతాల్లోని ఉద్యోగులు ఐటి రంగంలో పనిచేసే ఉద్యోగులు మే 13 వ తేదీని సెలవు దినంగా పాటించకుండా పొల్లింగులో పాల్గొని ప్రజాస్వామ్య పండుగను ఓట్ల సందడితో విజయవంతం చేసి ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచ దేశాలకు చాటాలి.



**నేదునూరి కనకయ్య**
తెలంగాణ ఎకనమిక్ ఫోరం అధ్యక్షులు
కరీంనగర్, 9440245771

# ఓటుతో వేటు

పరికించు ఓ మారు
ఆలోచించు పలుమార్లు
వజ్రాయుధమైన హక్కును
కలిగినందుకు తనివితీరా
ఆనందించు ఆస్వాదించు
అలసత్వంతో ఆ హక్కును
అసహ్యంగా
అంతమొందించకు
అవినీతి పరులకు
అందలమెక్కించకు
విలువైన ప్రజాయుధం
ప్రజాస్వామ్య రథచక్రం
ప్రజల రక్షణ అస్త్రం
చరిత గతిని మార్చేది
భవితకు భద్రత
భరోసా కలిగించేది
అక్రమార్కుల పని పట్టేది
సమాజ హితానికి
హేతువయ్యేది ఓటు
వట్టి మాటలు వినకు
భవిత అంగారం చేయకు
యువత నవశక్తులు
సరియైన పంథాలో
పయనం చేయాలంటే
ఆలోచించు నీ హక్కుకై
ఏరి కోరి ఏంచి
మెచ్చి పట్టం కట్టు
ఒకరిపై ఒకరు చేసుకొనే
వ్యంగ్యాస్త్రాలకు మట్టుపెట్టు
సమయం వృధా చేసే
పరస్పర దూషణ భాషణల
రాజకీయాలకు దూరంగా
ఉండు
మంచిని కోరి మమతను
పెంచి
కుల మత ప్రాంత భాషా
లింగ భేషజాలకు లొంగక
ఉన్న పవిత్ర పార్టీకి
వేయి నీ ఓటు
మాటల మాయల పకీరు
మాంత్రికులు వద్దు
చేతల చేవగల
తాంత్రికులు కావాలి నేడు
భారత అఖండ అభివృద్ధికి
శ్రీకారం చేసే రేడు రావాలి
ఐదేళ్లకు ఓ మారొచ్చే
ఓట్ల పండుగ
వయోజన పోరుకు అండగ
పోలింగ్ రోజు ఉండగ
చూపించు నీ జోరు
ప్రజా హితం కోరు
ఓడిపో నీయకు నీ ఓటు
వినియోగించు బాధ్యతగా
బరిలో ఉన్న బడా
నేతలందరూ
బడబాగ్నులే అయితే
తూటా లాంటి "నోటా " తో
తప్పక ప్రతిస్పందించు
నోటుకు ఓటు ఓటుకు నోటు
ఇకనైనా మాను
తాత్కాలిక మాటల
తాయిలాలకు లొంగక
శాశ్వత పరిష్కార మార్గాలకు
వేయాలి రాచ బాట
మద్యానికి మనీకి
బానిస కాకుండా
వేసేయి ఓటు తో వేటు
లేదు దానికి సరి ధీటు.

**సంధ్య సుత్రావె,**
హైద్రాబాద్.
9177615967

## జీవామృతం

వృథా చేయకు
ఆకలికి తగ్గట్టు
అన్నం అమృతం
పారేయ బోకు
పళ్లెం దుఃఖించు

**రేడియమ్**
9291527757

## నీడ


నిరాశ
నీడ కూడా నన్ను వదిలేసి
పోతుందని ఆశ
ఎప్పటికైనా నీడల్లోంచి నేను
బయటపడ్తానని

**కోటం చంద్రశేఖర్**
9492043348

# ఫిరంగిలే సివంగులైన వేళ!

మొబైల్ ఫోన్లు, వాట్సప్, ఇంటర్నెట్లు అందుబాటులో లేని రోజులవి. కాని ఒక పోరాటం మీరట్ నుండి ఢిల్లీ వరకూ ఉప్పెనలా పొంగింది. పాలకుల మోసాలు, దౌర్జన్యాలు, పన్నాగాలపై విసుగు చెంది హృదయంతరాళల్లో ఉద్రేకంతో, నరాలలో నెత్తురుమండి, బానిస గొలుసుల విముక్తికై నవ జీవన విప్లవ శంఖం పూరించి సివంగిల్లా కదం తొక్కడానికి ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ప్రజల ఆరాటమే ఈ పోరాటానికి కారణమై నాందయ్యింది. ఆ పోరాటమే 10 మే 1857 న ప్రారంభమైన సిపాయుల తిరుగుబాటు... ! భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం....!

ఆర్థిక దోపిడీ, వివక్షాపూరిత విధానాలు, కొత్త భూ ఆదాయ వ్యవస్థల ప్రవేశ పెట్టారు. ఇవి ప్రజలకు ఆర్థిక ఇబ్బందిని కలుగ జేసాయు. వారి సామాజిక విధానాలు కూడా తిరుగుబాటుకు కారణమయ్యాయి. పాశ్చాత్య విద్య మరియు సంస్కృతిని ప్రవేశపెట్టే విధానం ప్రజలలో పరాయీకరణ భావనకు దారితీసింది. సామాజిక సాంస్కృతిక సమస్యలు సృష్టించారు. మత మార్పిడులను ప్రోత్సహించారు. విదేశీ యుద్ధాల్లో భారతీయ సైనికులను ఉపయోగించుకున్నారు. వేతనాలలో తారతమ్యం చూపారు. భారతీయుల సైనికులకు పెన్షన్ సౌకర్యం లేదు. తమ హక్కులు హరించుకు పోతున్నాయన్న భావన పెరిగి తీవ్ర అశాంతితో ప్రజలున్నారు. అన్ని అంశాల్లోను భారతీయుల కంటే యూరోపియన్లుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. భూస్వామ్య ఉన్నత వర్గాలకు అనుకూలంగా ఉండి సామాన్య రైతుల ప్రయోజనాలను హక్కులను విస్మరించింది. రైతులను వారి భూముల నుండి వలన వారి భూమి, వనరులపై నియంత్రణను తిరిగి పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ కలెక్టర్లును నియమించి, కౌలుదారులు, వడ్డీ వ్యాపారులను ప్రోత్సహించి, గిరిజన ప్రాంతాలను ఆక్రమించి, స్వదేశీ పరిశ్రమలను విధ్వంసం చేసి, పన్ను పోటులు పెంచి భూస్వాములుకు, వడ్డీ వ్యాపారులు ప్రయోజనాలకు అనుకూలంగా ఉండే ఈస్టిండియా కంపెనీ పాలన ఆకృత్యాలను భరించలేక పాలనకు వ్యతిరేకంగా రైతులు, చేతివృత్తులవారు, గిరిజనులు,అన్ని మతాలకు చెందిన ప్రజలు సమిష్టిగా తమను తాము రక్షించుకోవడానికి సాయుధ ప్రతిఘటనను ఎన్నుకున్నారు. వీటిల్లో సన్యాసి తిరుగుబాటు, వెల్లూరు తిరుగుబాటు, పైకా తిరుగుబాటు లాంటివి కొన్ని ముఖ్యమైనవి. ఈ ప్రతిఘటన ఉద్యమాలలో నిర్దిష్టమైన మనోవేదనలు విభిన్నంగా ఉన్నప్పటికీ అవన్నీ బ్రిటీష్ పాలనను అంతం చేయాలనే ఉమ్మడి లక్ష్యంతో ఏకీభవించాయి. కంపెనీ పాలనకు వ్యతిరేకంగా నిరసనను పెంచడానికి వారిని ప్రేరేపించాయి. కానీ 1857 లో జరిగిన తిరుగుబాటు భారతదేశంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటుల్లో ప్రత్యేకత కలిగి విజయవంతం కాకపోయినా స్వాతంత్ర్య పోరాటానికి పునాదులు వేసి చరిత్ర సృష్టించినదే మొదటి స్వాతంత్ర్య సంగ్రామం లేదా సిపాయిల తిరుగుబాటు.



రాజ్య సంక్రమణ విధానాన్ని ప్రవేశపెట్టారు.దీని మూలాన చాలా రాజ్యాలు కంపెనీ పాలయ్యాయి. ప్రభావితమైన రాజ్యాలలో సతారా, నాగ్‌పూర్, ఝాన్సీలు ఉన్నాయి. ఇంకా జైత్‌పూర్, సంబల్‌పూర్, ఉదయపూర్ రాజ్యాలు కూడా విలీనం చేయబడ్డాయి. 1850లో హిందూ వారసత్వ చట్టాన్ని మార్చి క్రైస్తవ మతంలోకి మారిన హిందువు తన పూర్వీకుల ఆస్తులను వారసత్వంగా పొందేలా చేసింది.

భారతీయులను క్రైస్తవ మతంలోకి మార్చాలని ప్రభుత్వం యోచిస్తోందని ప్రజలు విశ్వసించారు.పాశ్చాత్య విద్యా పద్ధతులను ప్రవేశపెట్టడం హిందువులతో పాటు ముస్లింలకు సనాతన ధర్మాన్ని నేరుగా సవాలు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, జమీందార్లు భూమిపై భారీ పన్నులు కంపెనీ అనుసరించిన కఠినమైన ఆదాయ సేకరణ పద్ధతులపై ఆగ్రహానికి గురయ్యారు. రుణదాతలకు అప్పు తీర్చలేక చాలామంది తరతరాలుగా కలిగి ఉన్న భూములను కోల్పోయారు. పారిశ్రామిక విప్లవం వలన బ్రిటీష్ తయారీ వస్తువులు దిగుమతి అయ్యాయి. ఇది స్థానిక పరిశ్రమలను, ముఖ్యంగా భారతదేశంలోని వస్త్ర పరిశ్రమను నాశనం చేసింది. హస్తకళల పరిశ్రమలు బ్రిటన్లో యంత్రంతో తయారు చేయబడిన చౌకైన వస్తువులతో పోటీ పడవలసి వచ్చింది. బ్రిటీష్ దళాలలో 87% క మంది భారతీయ సిపాయిలు ఉన్నా కూడా బ్రిటిష్ సైనికుల కంటే తక్కువస్థాయి వారీగా పరిగణించబడ్డారు. సిపాయిల వేతనాలలో వ్యత్యాసం చూపించారు.తిరుగుబాటుకు రాజకీయ, ఆర్థిక, సామాజిక మతపరమైన కారణాలు ఎన్నున్నా తక్షణ కారణం మాత్రం బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ 'ఎన్ఫీల్డ్ రైఫిల్స్' అనే తుపాకీలో ఆవు, పంది కొవ్వు పూసిన తూటాలను వాడటం. సిపాయిలు ఈ తూటాలను నోటితో ఒలిచి రైఫిళ్ళలో నింపాల్సి రావటంతో హిందూ ముస్లిం సిపాయిలు వాటిని వాడటానికి నిరాకరించారు. 29 మార్చి 1857లో బారక్‌పూర్‌లోని సైనిక పటాలంలో మంగళ్ పాండే అనే యువ సిపాయి ఎన్‌ఫీల్డ్ రైఫిల్‌ను ఉపయోగించడానికి నిరాకరించి కోపంతో తనపైఅధికారిపై ఆయుధాలతో దాడి చేశాడు. మిగిలిన సిపాయిలు ఈ చర్య నుండి ప్రేరణ పొంది రెజిమెంట్లో ఉన్న సిపాయిలందరూ అతనికి మద్దతు ఇచ్చారు. అప్పటికి ప్రాణాలతో బయటపడినా 8 ఏప్రిల్ 1857న మంగళ్ పాండేని ఉరితీశారు. 9 మే1857న మీరట్‌లో ఎన్‌ఫీల్డ్ రైఫిల్‌ను ఉపయోగించేందుకు నిరాకరించిన 85 మంది సిపాయిల యూనిఫాంను తొలగించి వారికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు. తిరుగుబాటు 10 మే1857న బ్రిటిష్ అధికారులకు వ్యతిరేకంగా మీరట్‌లో సిపాయిలు ఢిల్లీ వైపు కవాతు చేసి 11 మే 1857 నేడు ఢిల్లీ ఎర్రకోటకు చేరుకొని బహదూర్ షాను చక్రవర్తిగా ప్రకటించారు. లక్నోలో 4 జూన్ 1857న బేగం హజ్రత్ మహల్, 5 జూన్ 1857న కాన్పూర్లో నానా సాహెబ్, ఝాన్సీ గ్వాలియర్లలో లక్ష్మీ బాయి మరియు తాంతియాతోపే, బరేలీలో ఖాన్ బహదూర్ ఖాన్, అలహాబాద్ మరియు బనారస్ లలో మౌల్వీ లియాకత్ అలీ, బీహార్లో కున్వర్ సింగ్ నాయకత్వాలలో పోరాటాలు కొనసాగాయి. కొంతమంది వీర మరణం పొందారు. చాలా మంది జైలుపాలయ్యారు. తిరుగుబాటు సుమారు సంవత్సరానికి పైగా కొనసాగింది. ఈ పోరాటంలో ముఖ్యంగా పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌లో రైతులు కంపెనీ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటులో చురుకుగా పాల్గొన్నారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తొలి ప్రతిఘటనలో దేవీ చౌధురాణి పాల్గొనడం మహిళల పాత్రను తెలియజేస్తుంది.అనేక కారణాల వల్ల అది 1858 మధ్యలో అణచివేయబడింది. ఎగువ, మధ్య తరగతి మేధావి వర్గం తిరుగుబాటుకు పెద్దగా మద్దతు ఇవ్వలేదు. పెద్ద రాచరిక రాష్ట్రాలు, హైదరాబాద్, మైసూర్, ట్రావెన్‌కోర్, కాశ్మీర్, చిన్న రాజపుతానా రాష్ట్రాలు తిరుగుబాటులో చేరలేదు. దక్షిణ ప్రావిన్స్‌లు ఇందులో పాల్గొనలేదు. సమర్థవంతమైన నాయకత్వం లేదు. తగినన్ని ఆర్థిక వనరులు లోపించాయి. విద్యావంతులైన భారతీయులు తిరుగుబాటు యొక్క భూస్వామ్య వ్యవస్థకు భయపడి తటస్థంగా ఉండిపోయారు. బ్రిటిష్ కంపెనీ సైన్యం ఉపయోగించిన ఆధునిక ఆయుధాల ముందు భారతీయ సిపాయిల సాంప్రదాయ ఆయుధాలు పెద్దగా పోటీ ఇవ్వలేకపోయాయి. చక్రవర్తిగా ప్రకటించిన భహుదూర్ షా పోరాడే వయస్సులో లేకపోవడం కూడా ఒక కారణం.

ఈ తిరుగుబాటు భారతదేశ చరిత్రలో ఒక ముఖ్య మలుపయ్యింది. బ్రిటిషు వారు ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనను రద్దుచేసి విక్టోరియా రాణి పరిపాలనను ప్రవేశపెట్టారు. భారత పాలనావ్యవహారాలను చూసుకోవటానికి వైస్రాయిని నియమించారు. ఈవిధంగా భారతదేశం నేరుగా బ్రిటిషు పాలనలోకి వెళ్ళింది. ఆ తరువాత 1947 ఆగస్ట్ 15 న మనకు స్వాతంత్ర్యం వచ్చింది.



**డీజే మోహన్‌రావు**
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

**(1857 మే 10న సిపాయుల తిరుగుబాటు ప్రారంభమైన సందర్భంగా..)**




తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
09.05.2024
Follow :




మాటంటే మాటే..



# మాట నిలబెట్టుకున్నాం.. రైతురుణమాఫీ చేస్తాం

చెప్పిన తేదీకంటే ముందే రైతుభరోసా ఇచ్చాం

ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తాం

ఉత్తరాది రైతులు కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి నల్లచట్టాలను రద్దు చేయించారు

నిజామాబాద్, ఆర్మూర్ రైతులూ పసుపుబోర్డు కోసం వారిలా పోరాడాలి

బీజేపీ, బీఆర్ఎస్‌లు రాష్ట్రానికి చేసిందేమీ లేదు

కాంగ్రెస్ గ్యారెంటీలను విమర్శించే అర్హత కేసీఆర్‌కు లేదు

ఆర్మూర్ రోడ్ షో, నిజామాబాద్ కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్



**నిజామాబాద్, ఆర్మూర్ (జనంసాక్షి):** నిజామాబాద్, ఆర్మూర్ రైతులు కూడా ఉత్తరాది రైతుల వలే పోరాడాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పసుపుబోర్డు తెస్తానని చెప్పిన ధర్మపురి అర్వింద్ మోసం చేశారని దుయ్యబట్టారు. ఈ ప్రాంత ప్రజలంటే మోదీకి చులకన, సులువుగా మోసం చేయొచ్చని భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు కావాలంటే జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసినప్పుడు వందరోజుల్లో చక్కెర పరిశ్రమలు తెరిపిస్తానని కవిత హామీ ఇచ్చారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. రైతు లకు మాట ఇచ్చి మోసం చేస్తే, బండకేసి కొడతామని నిజామాబాద్ రైతులు నిరూపించారని ఆయన పేర్కొన్నారు. గెలిచిన 5 నెలల్లో పసుపుబోర్డు తెస్తాన ని ధర్మపురి అర్వింద్ బాండ్ పేపర్ రాసిచ్చారని, పసుపుబోర్డు తెస్తానని చెప్పిన ధర్మపురి అర్వింద్ కూడా మోసం చేశారని సీఎం రేవంత్ రెడ్డి మండి పడ్డారు. పదేళ్లు అధికా రంలో ఉన్న మోదీ ఎన్నికల ముంగిట పసుపుబోర్డు ప్రకటన చేశారని, గుజరాత్, యూపీలో ప్రకటన చేస్తే, పదేళ్లు నెరవేరకుండా ఉంటుందా? అని ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజలంటే మోదీకి చులకన,

మిగతా 4లో..



# అధికారమివ్వండి

ఎస్సీ వర్గీకరణ చేస్తాం • వేములవాడ, హన్మకొండ సభల్లో మోదీ

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి/ వేములవాడ మే 8 (జనంసాక్షి):** కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని వేములవాడలో బుధవారం బీజేపీ ఎములాడ రాజన్న సన్నిధిలో నిర్వహించిన 'జనసభ' ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగ సభ

మిగతా 4లో..

# భాజపా గెలిస్తే పెట్రోల్ రూ.400

మోదీ ఎజెండాలో పేదల గోసలు.. రైతుల బాధలుండవ్..

అందరూ ఏకమై తెలంగాణను కాపాడుకోవాలి • నర్సాపూర్ కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్



**నర్సాపూర్(జనంసాక్షి):** ప్రధాని నరేంద్ర మోదీ ఎజెండాలో పేదల గోసలు, రైతుల బాధలుండవని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. నర్సాపూర్ రోడ్‌షోలో భాగంగా కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నరేంద్ర మోదీ పార్టీతో ఏమన్నా పైసా లాభమైనా ఉన్నదా? సబ్ కా సాత్ సబ్‌కా వికాస్ ఏమైనా అయ్యిందా? మోదీ పాలనో రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే రూ.84కి పడిపోయింది. ఏ ప్రధానమంత్రి కాలంలో దిగజారనంత దిగజారిపోయింది. పెట్టుబడులు పోయాయి. పరిశ్రమలు మూతపడ్డాయి. కార్మికులు రోడ్డునపడుతున్నరు. ఎల్ఐసీని ముంచే ప్రయత్నం చేస్తున్నరు. పబ్లిక్ సెక్టార్ అంతా ప్రైవేటీకరణ చేస్తున్నరు' అంటూ మండిపడ్డారు. 'మోదీ ఎజండాలో పేదల బాధలు, గోసలుండయ్. రైతుల బాధలుండవు. ఢిల్లీలో రైతులు ధర్నా చేస్తే.. 750 మంది రైతులను చంపిన

మిగతా 4లో..



# మనది వైవిధ్య భారత్!

దేశ భిన్నత్వంపై కాంగ్రెస్ సీనియర్ నేత శ్యాం పిట్రోడా అభిప్రాయం

ఎన్నికల వేళ ఆయన వ్యాఖ్యలపై బీజేపీ రాద్ధాంతం

శరీరం రంగుతో ప్రజలను అవమానిస్తారా అంటూ ప్రధాని వ్యాఖ్యలు

పిట్రోడా రాజీనామాను ఆమోదించిన ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే

**న్యూఢిల్లీ/వరంగల్, మే 8 (జనంసాక్షి):** 'లౌకిక దేశాన్ని సాధించడం కోసం మన స్వాతంత్ర్య సమరయోధులు బ్రిటిషర్లతో పోరాడారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యానికి మన దేశమే ఉత్తమ నిదర్శనం. మనది వైవిధ్యమైన దేశం. తూర్పున ఉన్న ప్రజలు చైనీయుల్లా.. పశ్చిమ వాసులు అరబ్బులుగా

మిగతా 7లో..

# హైదరాబాద్‌లో విషాదం

భారీవర్షంతో బాచుపల్లిలో గోడ కూలిన ఘటనలో ఏడుగురు మృతి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్‌లో విషాదం చోటుచేసుకుంది. గోడకూలి ఏడుగురు కూలీలు మృతిచెందారు. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి బాచుపల్లిలోని రేణుక ఎల్లమ్మ కాలనీలో గోడ కూలింది. రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల

మిగతా 4లో..



# రైతులు అధైర్యపడొద్దు

తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తాం :మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్రంలో అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎఫ్‌సీఐ ధర తగ్గిస్తే, తగ్గిన మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని వెల్లడించారు. తాగునీటి కోసం నీరు ఇచ్చేందుకు కర్ణాటక అంగీకరించిందని, నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి రాష్ట్రానికి 2.25 టీఎంసీలు

మిగతా 4లో..

# జూన్ 5న 25 మంది భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి

బీఆర్ఎస్ ఛాప్టర్ క్లోజ్ అయినట్లే • వచ్చే పదేళ్లూ సీఎం రేవంత్‌రెడ్డే

మోడీ మరోమారు గెలిస్తే..ఇక రష్యా మాదిరి నిరంకుశ పాలనే

మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**హైదరాబాద్/నల్లగొండ (జనంసాక్షి):** తనకు పదవులపై ఆశలేదని.. రానున్న పదేళ్లూ రేవంత్‌రెడ్డే సీఎం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పునరుద్ఘాటించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో

మిగతా 4లో..



# రైతుల అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం:మంత్రి ఉత్తమ్

వస్తాయని తెలిపారు.రాష్ట్రంలో పంట చేతికొచ్చే తరుణంలో అకాల వర్షాలు, రైతులను కలవరపెడుతున్నాయి. ఐకేపీ విక్రయ కేంద్రాలకు తరలించిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. ఈ నేపథ్యంలో పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్? కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని మద్ధతు ధరకు కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. వర్షానికి ధాన్యం కొట్టుకుపోయి రైతు నష్టపోతే, దానికి కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయాన్ని ప్రభుత్వం అత్యవసర అంశంగా పరిగణిస్తోందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు పగడ్బందీగా నడుస్తున్నాయని అందుకు కావాల్సిన మౌలిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించినట్లు చెప్పారు. రైతుల నుంచి ధాన్యాన్ని ఎఫ్‌సీఐ తీసుకునే సమయంలో ధర తగ్గితే ఆ తగ్గిన మొత్తం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని వెల్లడించారు.మిల్లర్లు తరుగు తీస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతేడాది ఇదే సమయానికి 13.77 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని, ఇప్పుడు 24.85 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు వివరించారు. గతంలో కంటే ఈసారి రెట్టింపు కొనుగోలు చేసామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులను మూడు నాలుగు రోజులకే చెల్లిస్తున్నామని తెలిపారు.తనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తాగునీటి కోసం నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి కృష్ణా నీటి నుంచి ఇవ్వాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరగా 2.25 టీఎంసీల నీళ్లు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసిందని వెల్లడించారు. మేడిగడ్డపై ఎన్‌డీఎస్‌ఏ మధ్యంతర నివేదిక ఇచ్చిందని పూర్తి నివేదిక రావాల్సి ఉందని, వారం పది రోజుల్లో సమగ్ర నివేదిక వస్తుందని మంత్రి వివరించారు.మరోవైపు అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. సిద్దిపేట జిల్లా కొమ్మురవెల్లిలోని పీపీసీ కేంద్రాలను ఆయన సందర్శించారు. ప్రైవేట్ భూముల్లో ఏర్పాటు చేసిన పీపీసీ కేంద్రాల అద్దెను రైతుల నుంచి వసూలు చేస్తున్న విషయాన్ని అధికారులతో ఆరా తీశారు. ఐకేపీ కేంద్రాల సొసైటీ కమిషన్ నుంచి పీపీసీలు అద్దె చెల్లించాలని జాయింట్ కలెక్టర్‌ను డీఎస్ చౌహాన్ ఆదేశించారు.

# మరో రెండురోజులు వర్షాలు

**అప్రమత్తం చేసిన వాతావరణశాఖ**

**హైదరాబాద్(జనంసాక్షి):** తీవ్ర ఎండలకు అల్లాడిపోతున్న రాష్ట్రం ప్రజలు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఇరు రాష్ట్రాల్లో దట్టమైన మబ్బులు, ఈదురు గాలులతో వాతావరణం చల్లబడింది. ఈ నేపథ్యంలో తెలంగాణ జిల్లాలకు భారత వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిక జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీచేసింది. వరుసగా రెండ్రోజులు వేర్వేరు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో ఈదురుగాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పోలీసుశాఖ కూడా అప్రమత్తమైంది. పిడుగులు పడే ప్రమాదం ఉండడంతో ఎవరూ చెట్ల కిందకు వెళ్లవద్దని, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలను తాగవద్దని హెచ్చరించింది. అలాగే, శిథిలావస్థలో ఉన్న భవనాలకు దూరంగా ఉండాలని, అత్యవసరమైతే 100కి డయల్ చేయాలని కోరింది. ఇకపోతే హైదరాబాద్‌లో భారీ వర్షం, ఈదురు గాలులతో నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చాలా చోట్ల ట్రాఫిక్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు ఏర్పడడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసరంగా సమీక్ష నిర్వహించారు. వరంగల్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి నుంచే జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, సిటీ పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస రెడ్డి, ట్రాన్స్‌కో సీఎండీ ఎస్.ఏ.ఎం రిజ్వి, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు. భారీ వర్షాలు, ఈదురు గాలులతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన చేయూతను అందించాలని సూచించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని, సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు.

# ఆరు నెలల్లో కేసీఆర్ తిరిగి రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారు

**బీఆర్ఎస్‌కు 12 ఎంపీ సీట్లిస్తే గెలిపిస్తే గుంపు మేస్త్రీ ఇంటికి వెళ్లడం పక్కా**

**కల్వకుర్తి ఎన్నికల ప్రచారంలో కేటీఆర్**

**కల్వకుర్తి (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ ఎంపీ స్థానంతో పాటు 12 ఎంపీ సీట్లు గెలిపించి ఇవ్వండి.. ఆరు నెలల్లోనే కేసీఆర్ తిరిగి రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారు.. గుంపు మేస్త్రీ ఇంటికి పోయే పరిస్థితి వస్తుంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా ప్రసంగించారు.ఐదు నెలల కిందట కల్వకుర్తి, ఆమనగల్‌కు వచ్చాను. ఇట్లనే లొల్లి పెట్టారు. జైపాల్ యాదవ్ గెలిచిండు అనుకున్నా.. కానీ ఏదో మోసం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపిడితే మోసపోయారు. రెండు లక్షల రుణమాఫీ, బస్సు ఫ్రీ, బంగారం ఫ్రీ, రూ. 2500 ఇస్తా.. నేను నల్లబమల్ల బిడ్డను.. పాలమూరు బిడ్డను అని చెప్పి మోసం చేశారు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.కల్వకుర్తి శివారులో కాంగ్రెస్ ఎమ్మెల్యే.. ఐదు గ్యారెంటీలు అమలు చేశామని హోర్డింగ్ పెట్టారు. మరి రుణమాఫీ అయిందా..? రైతు భరోసా వచ్చిందా..? రూ.15 వేలు వచ్చాయా..? తులం బంగారం వచ్చిందా..? ఆడబిడ్డలకు రూ. 2500 వచ్చాయా..? స్కూటీలు వచ్చాయా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ లూటీ మొదలైంది. మోచేతికి బెల్లం పెట్టి ఓట్లు వేయించుకున్నాక పట్టించుకోవడం లేదు. సిగ్గు లేకుండా రేవంత్ మాట్లాడుతున్నాడు. ఐదు గ్యారెంటీలు అమలు చేశానని బొంకుడే కాకుండా కొత్త మంత్రం మొదలుపెట్టిండు. లంకె బిందెలు ఉన్నాయని వచ్చా.. కానీ ఇక్కడ ఖాళీ కుండలు ఉన్నాయని అంటున్నాడు. లంకె బిందెల కోసం దొంగలు తిరుగుతారు. రోత మాటలు మాట్లాడుతున్నాడు. ఒక్కొక్క మాట మాట్లాడుతంటే ఇలాంటి వ్యక్తి మన సీఎం అయ్యాడా అని ఆశ్చర్యమేస్తోంది. పేగులు మెడలో వేసుకుంటా అంటున్నాడు. ఆయన ముఖ్యమంత్రా..? బోటి కొట్టేటోడా..? అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.రేవంత్ రెడ్డి అంటే రియల్ ఎస్టేట్.. రియల్ ఎస్టేట్ అంటే రేవంత్ రెడ్డి అని మాట్లాడారు. మరి కల్వకుర్తిలో రియల్ ఎస్టేట్ ఎందుకు పెరగలేదు. ప్రభుత్వాన్ని నడుపుడు అంటే పాన్ డబ్బా నడిపినంతా ఈజీ కాదు. నోటికొచ్చినట్టు, ఇష్టమొచ్చినట్టు బూతులు మాట్లాడం కాదు. పరిపాలన అంటే దమ్ముండాలి. దక్షత ఉండాలి. అది ఉన్న నాయకుడు కేసీఆర్ కాబట్టి రియల్ ఎస్టేట్ పెరిగింది. భూముల ధరలు పెరిగాయి. పరిశ్రమలు వచ్చాయి. నీళ్ల వచ్చాయి. కళ్ల నుంచి కన్నీళ్లు రాలేదు. వాడేదో ఇస్తామనేసరికి ఆశపడ్డాం.. ఆగమైపోయం అని కేటీఆర్ పేర్కొన్నారు.



# మాట నిలబెట్టుకున్నాం.. రైతురుణమాఫీ చేస్తాం

సులువుగా మోసం చేయొచ్చని భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆర్మూర్‌కు కనీసం మున్సిపాలిటీ కార్యాలయం కూడా తేలేదని, నిజామాబాద్, ఆర్మూర్‌ను ఇక్కడి నేతలే మోసం చేశారని దుయ్యబట్టారు.పంజాబ్, హరియాణా రైతులు మోదీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారని, నిజామాబాద్, ఆర్మూర్ రైతులు కూడా ఉత్తరాది రైతుల వలే పోరాడాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. చక్కెర కర్మాగారం తెరిపించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని, రూ.42 కోట్ల బకాయిలు చెల్లించేందుకు నిధులు విడుదల చేసినట్లు గుర్తు చేశారు. మే 9లోపు రైతుభరోసా పూర్తి చేస్తామని కేసీఆర్‌కు సవాలు విసిరానని, చెప్పిన తేదీ కంటే ముందే మే 6న రైతుభరోసా నిధులు వేసినట్లు పేర్కొన్నారు.పంద్రాగస్టు లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని సవాలు విసిరానని, రూ.2 లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్‌రావు అన్నారని తెలిపారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ పూర్తవుతుందని, సిద్దిపేటకు హరీశ్ రావు శని వదులుతుందని పేర్కొన్నారు. పసుపుబోర్డు తెచ్చుకోవాలంటే జీవన్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని పిలుపునిచ్చారు. చక్కెర పరిశ్రమను తెరిపించి చెరకు రైతులను ఆదుకుం టామని హామీ ఇచ్చారు. తెలంగాణలో అత్యధిక స్థానాల్లో గెలుపొందడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోంది. ఇందుకోసం ఆ పార్టీ తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి అన్నీ తానై పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతూ ముందుకు పోతున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా వరుస పర్యటనలతో హోరెత్తిస్తున్నారు. హస్తం పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఆయా జిల్లాలో ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆర్మూర్? రోడ్?షో అనంతరం నిజామాబాద్ కార్నర్ మీటింగ్‌లో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగిచారు. ఆయన నిజామాబాద్ వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పార్టీకార్యకర్తలు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిచారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కాంగ్రెస్ గ్యారంటీల గురించి విమర్శించే నైతికహక్కు లేదని రేవంత్ రెడ్డి పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ఘన విజయానికి పార్టీ శ్రేణులు కలిసి పనిచేయాలని సూచిస్తున్నారు.

# జూన్ 5న 25 మంది భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి

ఆయన మాట్లాడారు.దిల్లీ మద్యం కేసులో అరెస్టయి జైలులో ఉన్న భారాస ఎమ్మెల్సీ కవిత తెలంగాణ పరువు తీస్తున్నారని విమర్శించారు. త్వరలోనే భారాస దుకాణం ఖాళీ అవుతుందన్నారు. ఆ పార్టీకి చెందిన 25 మంది ఎమ్మెల్యేలు జూన్ 5న కాంగ్రెస్‌లో చేరతారని కోమటిరెడ్డి చెప్పారు. ఆరుగురు భారాస ఎంపీ అభ్యర్థులు తనను సంప్రదించారన్నారు. డీలిమిటేషన్‌తో రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 154కి చేరుతుందని.. అందులో 125 చోట్ల కాంగ్రెస్ గెలుస్తుందని వ్యాఖ్యానించారు.వచ్చే పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డే ఉంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడమే గాకుండా, గత పాలకుల అవినీతిపైనా పోరాడుతుందని అన్నారు. ఎన్నికల తరవాత బిఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందనిఅ న్నారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌ఓ నిర్వహించాన మీట్ ది ప్రెస్‌లో కోమటిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. జూన్ 5 న 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ దుకాణం ఖాళీ అవుతుందన్నారు. బీఆర్ఎస్ నుంచి నామినేషన్ వేసిన ఆరుగురు ఎంపీ అభ్యర్థులు కాంగ్రెస్‌లోకి వస్తామని తనను సంప్రదించారన్నారు. డీ లిమిటేషన్ తర్వాత తెలంగాణలో 154 సీట్లు అవుతాయన్నారు. 154 సీట్లలో 125 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని కోమటిరెడ్డి తెలిపారు. కవితను చూస్తే చాలా నవ్వొస్తోందని అన్నారు. కవిత బతుకమ్మ చుట్టూ తిరుగుతుంది అనుకున్నామని.. కానీ బతుకమ్మలో బ్రాందీ బాటిల్ పెట్టుకొని తిరుగుతుందని మేం గుర్తించలేదని కోమటిరెడ్డి అన్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కంటే శంకరమ్మకి తెలివి ఎక్కువ ఉందన్నారు. తలసాని మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని ఫుట్ బాల్ ఆడుకుంటానన్న తలసాని మంత్రి అయ్యి గొర్రెలు, బర్రెలు, చేపలు తిన్నాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో క్యాంప్ పెట్టినప్పుడు మూడు రాత్రులు తాను కనీసం రూం నుంచి కాలు బయట పెట్టలేదన్నారు. కొందరు డిల్లీ వెళ్లి పైరవీలు చేసుకున్నారన్నారు. కానీ తాను మాత్రం ఎక్కడికీ వెళ్ళలేదని అన్నారు. కవిత వల్ల మన పరువు పోయిందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలువదన్నారు. జూన్ 4 తర్వాత తెలంగాణ భవన్ క్లోజ్ అవుతుందన్నారు. . కేసీఆర్ సచ్చిన పాములాంటోడన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో వచ్చేది లేదు.. సచ్చేది లేదని మంత్రి అన్నారు. ఈ ఎన్నికలు ఎంతో చాలా కీలకమన్నారు. రాముడి పేరు మీద బీజేపీ రాజకీయం చేస్తోందని విమర్శించారు. పదేండ్లు ప్రధానిగా ఉండి.. రాముడి పేరు చెప్పి ఓట్లు అడుక్కునే పరిస్థితి వచ్చిందని మోడీకి పట్టిందని ఎద్దేవా చేశారు. రిజర్వేషన్లపై మోదీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ÷రైయ్యారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ నాయకులు మత కలహాలు రేపుతున్నారని మండిపడ్డారు. ఓట్ల కోసం బీజేపీ చిల్లర రాజకీయం చేస్తుందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల ముచ్చట ఏమైందని ప్రశ్నించారు. జీఎస్టీ పేరుతో భారీ మోసం జరుగుతుందని చెప్పారు. అంబానీ, అదానీ చేతుల్లోనే దేశ సంపద ఉందన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ 14 నుంచి 15 సీట్లు గెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. మూడోసారి మోదీ ప్రధాని అయితే దేశంలో ఇక ఎన్నికలు ఉండవన్నారు. మన దేశంలోనూ రష్యా, చైనా తరహా పాలన వస్తుందని సంచలన ఆరోపణలు చేశారు. రాజ్యాంగాన్ని మార్చి వాళ్లే పాలకులుగా ఉంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 25 కోట్ల మంది ముస్లింల రిజర్వేషన్లు తీసేస్తామని ఎలా అంటారని బీజేపీకి కౌంటర్ వేశారు. వాళ్లంతా రోడ్ల మీదకు వస్తే ఏం జరుగుతుందో తెలుసా అని హెచ్చరించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుందని విమర్శించారు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ శకం ముగిసిపోయిందని.. తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ మొత్తం 17 స్థానాలకుగానూ 14 సీట్లు గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ పార్టీ లక్ష్యం 15 స్థానాల్లో విజయం సాధించడమని, అయితే 14 స్థానాల్లో గెలుస్తామన్న నమ్మకం తమకు ఉందని తెలిపారు. జూన్ 5 తరువాత దేశంలో చాలా మార్పులు వస్తాయన్నారు.

**మోదీ గెలిస్తే రష్యాలో మాదిరిగా ప్రజాస్వామ్యం ఖతం : మంత్రి కోమటిరెడ్డి**

మరోసారి మోదీ ప్రభుత్వం అధికారంలో వస్తే రష్యాలో మాదిరిగా దేశంలో ప్రజాస్వామ్యం ఖతం అవుతుందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నల్లగొండలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ సవరణ పేరుతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ముస్లిం రిజర్వేషన్ల రద్దు చేస్తామని అనడం దారుణమని అన్నారు. 2013 లో మోదీ ఇచ్చిన హామీలు ఒక్కటికూడా అమలు కాలేదని వెల్లడించారు. జన్‌ధన్ ఖాతాల్లో రూ. 15 లక్షలు, రెండు కోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

# కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై రేపు తీర్పు

**ఢిల్లీ(జనంసాక్షి):** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చే అంశంపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపిన సంగతి తెలిసిందే.ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. దీనిపై మే 10వ తేదీన (శుక్రవారం) మధ్యంతర ఆదేశాలను వెలువరిస్తామని జస్టిస్ ఖన్నా నేడు వెల్లడించారు. అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పైనా అదే రోజున వాదనలు వింటామని తెలిపారు.ఈ కేసులో మార్చి 21న ఈడీ అధికారులు ఢిల్లీ సీఎంను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, అరెస్టు పిటిషన్‌పై విచారణకు సమయం పట్టే అవకాశం ఉన్నందున.. మధ్యంతర బెయిల్ ఇచ్చే అంశాన్ని పరిగణిస్తామని ఇటీవల అత్యున్నత న్యాయస్థానం వెల్లడించింది. ఈక్రమంలోనే మంగళవారం దీనిపై విచారణ జరిపింది. ఒకవేళ, ఈ కేసులో కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే.. సీఎం బాధ్యతల్లో అధికారిక విధులు నిర్వర్తించేందుకు అనుమతించబోమని ధర్మాసనం స్పష్టం చేసింది. బెయిల్‌పై విడుదలైతే ఫైళ్లపై సంతకాలు చేయొద్దని తెలిపింది.ఇదిలాఉండగా.. తిహాడ్ జైలు నుంచి కేజ్రీవాల్ పాలనాపరమైన బాధ్యతలు నిర్వర్తించేలా తగిన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అలాగే సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా రాజకీయ ప్రత్యర్థులను నిలువరించాలని, వాటిని ప్రసారం చేయకుండా అడ్డుకోవాలని పిటిషనర్ అభ్యర్థించారు. దీనిపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తంచేసింది. "మేం ఎమర్జెన్సీ విధించాలా? మార్షల్ చట్టాన్ని అమలుచేయాలా? రాజకీయ ప్రత్యర్థులు చేసుకునే వ్యాఖ్యలను ప్రసారం చేయకుండా మేం మీడియాపై సెన్సార్‌షిప్ ఎలా విధించగలం?" అని ప్రశ్నించింది. ఈ పిటిషన్‌ను కొట్టేస్తూ రూ.లక్ష జరిమానా విధించింది.

# మార్కెట్ల నుంచి కోవిడ్ టీకాను వెనక్కి

**– ఆస్ట్రాజెనికా కీలక నిర్ణయం**

**లండన్(జనంసాక్షి):** ఆస్ట్రాజెనికా కంపెనీ తన కోవిడ్ టీకాను ప్రపంచ మార్కెట్ల నుంచి వెనక్కి రప్పిస్తున్నది. ఆ టీకా వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నట్లు కోర్టులో రుజువు కావడంతో బ్రిటీష్ కంపెనీ తన ఉత్పత్తుల్ని వెనక్కి తీసుకుంటున్నది. ఆస్ట్రాజెనికా, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలు ఈ టీకాను తయారు చేశారు. అయితే ఇండియాలో ఆ టీకాను కోవీషీల్డ్ పేరుతో సీరం సంస్థ ఉత్పత్తి చేస్తున్న విషయం తెలిసిందే.ప్రస్తుతం మార్కెట్లో కోవిడ్19కు చెందిన అప్‌డేటెడ్ వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని, వాణిజ్య కారణాల దృష్ట్యా తమ టీకాను మార్కెట్ల నుంచి వెనక్కి రప్పిస్తున్నట్లు ఆస్ట్రాజెనికా కంపెనీ తెలిపింది. కొత్త వేరియంట్లను నియంత్రించగల కొత్త వ్యాక్సిన్లు మార్కెట్లోకి వచ్చేశాయని, అందుకే ఆ టీకాను మార్కెట్ల నుంచి విత్‌డ్రా చేస్తున్నట్లు ఓ మీడియాలో వెల్లడించారు.యురోపియన్ యూనియన్‌లో ఈ టీకాను ఉత్పత్తి చేయడం లేదని, దీన్ని ఇక ముందు వాడబోమని కూడా కంపెనీ వర్గాలు తెలిపాయి.

# అధికారమివ్వండి

గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఉదయం 10 గంటలకే బహిరంగ సభకు భారీగా జనం తరలివచ్చారు. సరిగ్గా 10.30 గంటలకు సభ ప్రాంగణానికి వచ్చిన మోదీ జన ప్రవాహాన్ని చూసి ఆశ్చర్యచకితులయ్యారు.సభా ప్రాంగణం జనంతో కిక్కిరిపోగా బయట నుండి ఇంకా జనం తరలివస్తూనే ఉన్న ద్రుశ్యాలను హెలికాప్టర్ ద్వారా తిలకించిన మోదీ జనసందోహాన్ని చూసి అయన ఫిదా అయ్యారు.ఈ ఎన్నికల సమావేశంలో మోడీ మాట్లాడుతూ దక్షణ కాశిలో శ్రీ రాజశ్వరస్వామి వారిని దర్శించుకుని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నానన్నారు. రాజన్న సన్నిధిలో ఇంత పొద్దుటి పూట కూడా ఇంత జనాలు రావడం నన్ను ఆనందింప చేశాయాన్నారు. దేశంలో ఇప్పటికే మూడవ దశ పార్లమెంటు ఎన్నికలు జరిగాయని,4వ దశలో కూడ ఎన్డీయే కూటమి గాలి వీస్తుందన్నారు.దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె అయోధ్య రామలయానికి తాళం వేస్తారని ప్రజలంతా గమనించాలన్నారు.కాంగ్రెస్ ,ఇండియా కూటమితో ఎన్నికలలో వస్తుందని,రాష్ట్రంలో బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు అయినదన్నారు.10 ఏండ్లలో నా పనితీరు చూశారని,జమ్మూ కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు చేశమని, ముస్లిం మహిళలకు ట్రిపుల్ తలాకు తొలగించామని, అయోధ్యలో రామాలయం నిర్మించడం కూడా మీ ఓట్లతో సాధ్యమైన దన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వ్యవసాయరంగాన్ని మార్చి పోయిందన్నారు. ఎన్డీయే కూటమి ద్వార రైతులకు అన్ని రంగాలలో సౌకర్యాలు కల్పిస్తున్నామని రైతులకు పెట్టు బడి సాయం ఇస్తున్నామాన్నారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ కుటుంబ పార్టీలని, అవి కరప్షన్ పార్టీలన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టిఆర్ఎస్ ఏమో చేస్తుందని ఆ పార్టీని గెలిపిస్తే10 ఏళ్లలో ఏమి చేశారో ఆలోచించండన్నారు.కాంగ్రెస్ పార్టీ కుటుంబ పార్టీగా మారిందని, దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు కు మేము భారత రత్న ఇచ్చామని,కాంగ్రెస్ పార్టీ పీవీని ని ఎంత అణచి వేచిందో మనకు తెలుసన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు అవినీతి కుంభకోణంలో ఒక్కటేనని, రెండు పార్టీలు ఒకరిని ఒకరు కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో డబల్ ఆర్ టాక్సీ పై తీవ్ర చర్చ జరుగుతుందని డబల్ ఆర్ టాక్సు వెయ్యి కోట్లు దాటిందన్నారు.డబల్ ఆర్ పై రాష్ట్రానికి విముక్తి కావాలన్నారు.రాహుల్ గాంధీ గత 5 ఎండ్ల నుండి అంబానీ, అదాని పై విరుచుకు పడుతున్నాడని,. ఎన్నికల సమయంలో వారిపై ఎందుకు మాట్లాడం లేదు ప్రజలు ఆలోచించాలన్నారు.కాంగ్రెస్ ,బిఆర్ఎస్ హైదారాబాద్ లో ఎంఐఎంకు మద్దతు చేస్తున్నారని, ఆ పార్టీకి బిజెపి గట్టి పోటీ ఇస్తున్నదన్నారు.మేము రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని,కాంగ్రెస్ వాళ్లు బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తొలగిస్తరని ప్రచారం చేస్తున్నారని మేము ముస్లింల రిజరెవ్షన్లు తొలగించి,ఎస్సీ ఎస్టీ బీసీ లకు ఆ రిజర్వేషన్లు పెంచుతమన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మేము పనిచేస్తున్నామన్నారు.భాజాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఉత్తర కాశి నుండి దక్షణ కాశికి మోడీ వచ్చాడని,రాజన్నను దర్శించుకుని సభకు వచ్చాడన్నారు.మోడీకి ఆస్తి పాస్తులు,,కుట్రలు కుతంత్రాలు లేవన్నారు.ఆయన బ్యాంక్ బ్యాలన్స్ 5 లక్షలన్నారు. ఆయన దేశం కోసం సేవ చేస్తున్న మహానుభావుడని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ దేశాన్ని సర్వ నాశనం చేసిందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాశ్మీర్ అంశంలోని 370 ఆర్టికల్ రద్దుచేసి త్రిపుల్ తలాకును కొనసాగిచ్చే విధంగా చట్టాలు చేస్తామని చెప్పడం సిగ్గు చేటన్నారు.కరోనా సమయంలో దేశవ్యాప్తంగా ప్రజలందరికీ మోడీ ప్రభుత్వం వ్యాక్సిన్ అంద చేశారాని,రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభం చేశామన్నారు.కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ పార్టీ అని,బిజెపి దేశ ప్రజల పార్టీ అన్నారు.దేశం అభివృద్ధి కావాలంటే మూడో సారి మోడీ పిఎం కావాలని, ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్యేఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో గాడిద గుడ్డు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ రామకృష్ణ పెద్దపల్లి, అదిలాబాద్ భాజపా పార్లమెంట్ అభ్యర్థులు, నాయకులు డాక్టర్ లక్ష్మణ్ ప్రేమ్చందర్ రెడ్డి రాణి రుద్రమదేవి, పెద్దిరెడ్డి, డాక్టర్ వికాస్ రావు,ఎర్రం మహేష్, అల్లాడి రమేష్, వేములవాడ నియోజకవర్గ భాజపా నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న సేవలో మోడీ

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలోభాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం మరోసారి తెలంగాణ పర్యటనకు వచ్చారు. వేములవాడ, వరంగల్ లలో నిర్వహించే బహిరంగ సభలలో ప్రసంగించారు. బుధవారం ఉదయమే హైదరాబాద్‌కు చేరుకున్న ఆయన రాజ్‌భవన్‌లో కాసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత బేగంపేట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో వేములవాడకు చేరుకున్నారు. వేములవాడ రాజన్న ఆలయంలో శ్రీరాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని కోడెమొక్కులు తీర్చుకున్నారు. ప్రధాని మోడీ ఆలయ విశేషాలు అడిగి తెలుసు కున్నారు. ప్రధాని మోడీకి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం వేదాశీర్వచనం చేశారు. ఆలయంలోని మహానందికి పుష్పాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.గోమాతకు కూడా పూజలు నిర్వహించిననంతరం ఆలయంలో ప్రదక్షిణ చేస్తూ రాజరాజేశ్వర స్వామి గర్భాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఆలయ ప్రధాన అర్చకులు మోదీకి తిలకధారణ చేసి స్వామివారికి పుష్పార్చనలు నిర్వహించారు. తదనంతరం ప్రధాని మోదీ హారతి కళ్లకు అద్దుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో, ప్రధాన అర్చకులు, వేద పండితులు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి వేద ఆశీర్వచనం అందజేశారు. ఆపై శాలువా కప్పి సన్మానించారు. స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఇక తిరుగుపయనం అయ్యే క్రమంలో క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు అభివాదం చేస్తూ, వందనం చేస్తూ బయటకు వచ్చారు. ప్రత్యేక హెలికాప్టర్ లో వేములవాడ బహిరంగ సభకు బయలుదేరారు. ప్రధాని రాకతో భారీ భద్రతను ఏర్పాటు చేశారు.

# భాజపా గెలిస్తే పెట్రోల్ రూ.400

వ్యక్తి నరేంద్ర మోదీ. మళ్లీ యూపీ ఎన్నికలు వస్తే సారీ చెప్పి.. మాఫీ చెప్పి వేడుకున్న వ్యక్తి మోదీ. ముఖ్యంగా యువకులు, విద్యా?ర్థులు, మేథావులు, ఆలోచనపరులతో నా మనవి. ఈ రాష్ట్రం, ఈ దేశం మనది. భవిష్యత్ మనది. దయచేసి ఆలోచించి ఓటు వేయండి. ఓ ఒరవడిలో కొట్టుకుపోయి ఓటు వేయడం కాదు. మనకు న్యాయం జరిగాలి. నర్సాపూర్‌లో లంబాడాలు ఎక్కువగా ఉన్నరు. నేను 58 సంవత్సరాలు మొత్తుకుంటే.. ఏ ముఖ్యమంత్రి లంబాడి తండాలను గ్రామ పంచాయతీలు చేయలేదు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిందే కేసీఆర్. మీకు డైరెక్ట్‌గా నిధులు పంపిందే కేసీఆర్. గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్లు పెట్టిందే కేసీఆర్. ఇవన్నీ ఉన్నయ్. టీఎస్‌పీఎస్సీలో గ్రూప్–1 పరీక్షలు జరుగుతున్నయ్. పరీక్షల సమయంలో హైకోర్టు ప్రభుత్వాన్ని అడిగింది. పదిశాతం రిజర్వేషన్లు విరుద్ధంగా ఉందని చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం చాలా బలంగా వాదించాలి కదా? కొట్లాడాలి కదా? అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం రిపోర్ట్ తెప్పించి.. కమిటీ వేసి చేసిందాన్ని నిలబెట్టాలి కదా? ఇవాళ మనం లేము. వాళ్లు మాట్లాడే పరిస్థితుల్లో లేరు' అన్నారు.'మన పదిశాతం రిజర్వేషన్ మనది మనకే ఉండాలన్నా.. పార్లమెంట్‌కి వెంకట్రామిరెడ్డి వెళ్లాలి. మన తరఫున వాదించాలి. గిరిజనులకు పోడు భూములు ఇచ్చాం. పోడు భూములకు రైతుబంధు పడ్డదా? బీఆర్ఎస్ ఉన్నప్పుడు వచ్చింది.. బీమా కూడా చేశాం. ఇప్పుడు రైతుబంధు ఎవరికీ లేదు. సమాజంలో ఏ ఒక్క వర్గం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయడం లేదు. అందరం ఏకమై తెలంగాణను కాపాడుకోవాలి. కృష్ణా, గోదావరి నీళ్లను నరేంద్ర మోదీ తమిళనాడుకు తీసుకుపోతా అంటున్నడు. దాన్ని కాపాడాలన్నా.. తెలంగాణ ఆత్మగౌరవం కాపాడాలన్నా ఖచ్చితంగా బీఆర్ఎస్ ఎంపీలుంటేనే పార్లమెంట్‌లో పులిబిడ్డల్లా కొట్లాడుతరు. ఆ నాడు తెలంగాణ కోసం ఎలాగైతే కొట్లాడినమో.. అట్ల కొట్లాడుతరు. అలా హక్కులు ఉంటయ్. ఆల్రెడి నాకు రిపోర్ట్ ఉంది. వెంకట్రామిరెడ్డి తెలంగాణ మొత్తం మీదనే అతిఎక్కువ మెజారిటీతో గెలిస్తున్నడు మీ దీవెనలతోని. నర్సాపూర్ నియోజకవర్గం నుంచి కనీసం 40వేల–50వేల మెజారిటీని తీసుకురావాలని కోరుతున్నానన్నారు.

**అందరం కలిసి యుద్ధం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం నీళ్లు ఇచ్చేలా లేదు..**

అరచేతిలో వైకుంఠం చూపించి.. మనల్ని మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని తెలిపారు. రైతులను, యువకులను.. అందర్నీ కాంగ్రెస్ పార్టీ వంచించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చిందని.. ఒక్క ఉచిత బస్సు మినహా ఏది కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఐదు నెలల్లోనే రాష్ట్రం ఇంత ఆగమాగం ఎందుకయ్యిందని ప్రశ్నించారు.రైతుబంధు కూడా రేపు రేపు వ్యవసాయం చేసినోళ్లకే ఇస్తారంట.. పొలం దున్నినోళ్లకే ఇస్తారంట అని కేసీఆర్ అన్నారు. ఇంతకుముందు అట్ల వచ్చిందా? ఇంతకుముందు అందరికి వచ్చింది కదా? అని ప్రశ్నించారు. రైతుబంధు నాట్లు వేసేటప్పుడు ఇయ్యాలి.. కానీ కోతలు అయినయ్.. కల్లాలు అయినయ్ ఇప్పుడు రైతుబంధు వేస్తామని అంటారు. ఇంతకంటే జోక్ ఏమైనా ఉంటదా? అని అడిగారు. తల, తోక లేకుండా ఈ ప్రభుత్వం అనేక రకాలుగా తెలంగాణను నష్టపరుస్తుందని మండి పడ్డారు. మంచినీళ్ల కోసం కోమటిబండ నుంచి నర్సాపూర్‌కు ప్రత్యేక లైన్ వేయించినా.. కాళేశ్వరం ప్రాజెక్టుతో నర్సాపూర్ లింక్ కావాలని.. శంకరంపేట నుంచి కాల్వలు తవ్వుతున్నారు.. మల్లన్నసాగర్ నుంచి ఒక్కసారి నీళ్లు రావడం మొదలైతే.. నర్సాపూర్ బంగారు తునక అవుతుంది.. దాన్ని ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తదనే నమ్మకం లేదు. ఆ కాల్వ పూర్తి కావాలి" అని అన్నారు.

# హైదరాబాద్‌లో విషాదం

కింద ఏడు మృతదేహాలను గుర్తించి వెలికితీశారు. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతులను తిరుపతిరావు (20), శంకర్ (22), రాజు (25), రామ్ యాదవ్ (34), గీత (32), హిమాన్సు (4), ఖుషిగా గుర్తించారు. బాచుపల్లిలో గోడకూలిన ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షంతో ఒక్కసారిగా గోడ కూలినట్లు అధికారులు ఆయనకు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. నాలాలో రెండు మృతదేహాలు కొట్టుకురావడం కలకలం రేపింది. బేగంపేటలోని ఓల్డ్ కస్టమ్స్ బస్తీ వద్ద ఈ మృతదేహాలను గుర్తించారు. బేగంపేట పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# కాంగ్రెస్ 'రద్దు' ప్రచారం విఫలమైంది

**ఆ పార్టీ మాటలను ప్రజలు నమ్మడం లేదు:కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ చేస్తోన్న రిజర్వేషన్ రద్దు ప్రచారం విఫలమైందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రిజర్వేషన్లపై కాంగ్రెస్ చేస్తోన్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఖండిస్తున్నారని తెలిపారు.రిజర్వేషన్ లబ్ధిదారులే భాజపాపై విశ్వాసంతో మద్దతు పలుకుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాలు భాజపా గెలవబోతోందన్నారు. విపక్షాలు చేస్తోన్న వ్యతిరేక ప్రచారం తమకు సానుకూలంగా మారుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిది బాధ్యతారాహిత్యమైన విమర్శగా పేర్కొన్నారు.సీఎం ప్రసంగాల్లో అసహనం కనిపిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి స్వయంగా.. నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు రిజర్వేషన్లపై ఎలాంటి ఆందోళన అక్కర్లేదని చెప్పినా దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇద్దరు ముగ్గురు జర్నలిస్టులను జైల్లో వేస్తే బుద్ధి వస్తుందన్న రేవంత్ రెడ్డి ప్రకటనలు ఆయన అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. భాజపా చేపట్టిన ఊరూరా ప్రచారానికి అద్భుతమైన స్పందన వస్తోందన్నారు.



# మీ ఓటు నాకే వేయండి



• మార్నింగ్ వాకర్స్‌తో చామల వినతి

**భువనగిరి, మే8(జనంసాక్షి) :** భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్ లో పార్లమెంటు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మార్నింగ్ వాకర్స్‌ను కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ నెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. టిఫిన్ సెంటర్స్, టీ స్టాల్స్, చికెన్ సెంటర్స్, కూరగాయల వ్యాపారులతోనూ మాట్లాడారు. ఆయన వెంట మున్సిపల్ ఛైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , నియోజకవర్గ కోఆర్డినేటర్ శిరీష్ రెడ్డి, టీపీసీసీ సభ్యుడు తంగెనపల్లి రవికుమార్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ పోత్నక్ ప్రమోద్ కుమార్, కుంభం కీర్తి రెడ్డి, నియోజకవర్గ సేవాదళ్ నాయకులు, సీనియర్ నాయకులు ఉన్నారు.

# క్రిశాంక్ బెయిల్ పిటిషన్ తీర్పు నేటికి వాయిదా

• అరెస్ట్ అక్రమం: కెటిఆర్



**హైదరాబాద్, మే 8 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు గురువారానికి వాయిదా పడింది. వాదోపవాదనలు విన్న తర్వాత తీర్పును ఈ నెల 9వ తేదీకిజడ్జి వాయిదా వేశారు. వాస్తవానికి ఈ కేసు విచారణను 7వ అదనపు చీఫ్ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ విచారించాల్సి ఉండే. కానీ కేసును 21వ సెషన్ జడ్జికి బదిలీ చేశారు. గురువారం రోజు 21వ సెషన్ జడ్జినే విచారణ చేపట్టనున్నారు.షరతులతో బెయిల్ మంజూరు చేయాలని, నిందితుడికి ఐపీసీ సెక్షన్ 468 వర్తించదని ఆయన తరపు న్యాయవాది కోర్టుకు నిన్న వెల్లడించారు. ఎలాంటి ఫోర్జరీ జరుగకుండానే ఐపీసీ సెక్షన్ 468ను పెట్టారని తెలిపారు. ఇటీవల అమిత్‌షా మార్ఫింగ్ వీడియో కేసులో కాంగ్రెస్ సోషల్‌మీడియా ప్రతినిధులపై నమోదైందని, వారిని అరెస్టు చేయరాదని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ ఉత్తర్వు ఈ కేసుకు కూడా వర్తిస్తుందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కీలకదశలో ఉన్న తరుణంలో బీఆర్ఎస్ సోషల్ మీడియాకు వెన్నెముకగా ఉన్న క్రిశాంక్ సేవలు ముఖ్యమని, బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు. నిరుడు ఓయూ ఇచ్చిన నోటీసు, ఇటీవల జారీచేసిన సెలవు నోటీసుకు మధ్య వ్యత్యాసం గురించి పోలీసులు విచారణ చేపట్టకుండా కేసును నమోదు చేశారని తెలిపారు. విద్యుత్తు, నీటి కొరత ఉన్నదన్న విషయాన్ని తప్పుపట్టడంలో అర్థంలేదని, రాజకీయాలను అడ్డంపెట్టుకుని సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యర్థి పార్టీకి చెందిన వారిపై కేసులు నమోదు చేయిస్తున్నారని పేర్కొన్నారు. ఇదిలావుంటే భారాస నేత క్రిశాంక్ అరెస్టు అప్రజాస్వామికమని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం మెస్‌ల మూసివేతపై దుష్ప్రచారం చేసిన కేసులో చంచల్‌గూడ జైలులో ఉన్న క్రిశాంక్‌ను ఆయన కలిశారు. అనంతరం మాట్లాడుతూ.. క్రిశాంక్ చేసింది తప్పయితే తాను జైలుకు వెళ్తానన్నారు. సీఎం రేవంత్‌కు దమ్ముంటే ఆయన పెట్టిన సర్క్యులర్, తమ పార్టీ నేత పెట్టిన సర్క్యులర్ నిపుణుల ముందు పెట్టాలన్నారు. తప్పు చేసిన వారిని జైల్లో పెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తన భర్తపై తప్పుడు కేసు పెట్టారని క్రిశాంక్ భార్య సుహాసిని ఆరోపించారు. ఇలాంటి కేసులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు. ఓయూ మెస్‌ల మూసివేతపై సర్క్యులర్‌ను మార్ఫింగ్ చేశారన్న అభియోగంపై ఈ నెల 1న క్రిశాంక్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## రన్నింగ్ కామెంటరీ



విభజన హామీలు
అమలు చేయని మోడీ
బిడ్డ కోసం రాష్ట్రాన్ని
తాకట్టు పెట్టిన కేసీఆర్ కేడీ

ఇద్దరికి ఇద్దరూ
జతకట్టిన జోడీ
ఇద్దరిదీ తరచిచూస్తే
ఒకటే కదా నాడీ

\- పీఎస్ రవీంద్ర

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన వారిని ఆదుకోవాలి

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, మే 8 (జనంసాక్షి) :** అకాల వర్షాల వల్ల నష్టపోయిన వారిని ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కోరారు. రాష్ట్రవ్యాపితంగా మే 7న ఈదురుగాలులు, వడగండ్ల వర్షాల వల్ల ఏడుగురు మృతి చెందారని, కరెంట్ స్థంబాలు, చెట్లు విరిగిపోవడంతో అనేక ఇండ్లకు నష్టం వాటిల్లిం దని తెలిపారు. బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వర్షాల వల్ల నష్టపోయిన వారిని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మార్కెట్లల్లో ధాన్యం తడిచి, బస్తాలు కొట్టుకు పోయాయని, ఇంకా యాసంగి కోతకొచ్చిన వరి పంట దెబ్బతిన్నది. జొన్న, వేరుశనగ, మొక్కజొన్న పంటలతో పాటు, కూరగాయలు, మామిడి తదితర పండ్లతోటలకు నష్టం కలిగిందని, తక్షణమే నష్టపోయిన రైతులకు, సామాన్య ప్రజలకు నష్టపరిహారం చెల్లించి అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. మరోరెండు రోజులపాటు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపద్యంలో మార్కెట్లలో తగు రక్షణచర్యలు కల్పించాలని కోరారు. అకాల వర్షాలకు చనిపోయినవారి కుటుంబాలకు రు. 5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు దెబ్బతిన్న ఇండ్లకు మరమ్మతుల కోసం రు. 10వేలు చెల్లించాలని, ధాన్యంనష్టపోయిన వారికి తగు పరిహారం చెల్లించాలని, తడిచిన ధాన్యాన్ని ఎటువంటి కొర్రీలు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలని కోరారు.

# రాహుల్ గాంధీతోనే దేశ ప్రగతి

• 9న నర్సాపూర్ కి రాహుల్ గాంధీ...

• రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**నర్సాపూర్, మే 8 (జనంసాక్షి) :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశం ప్రగతి పథంలో దూసుకుపోతోందని తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం నర్సాపూర్ లో రాహుల్ గాంధీ సభ ఏర్పాట్లను ఏఐసిసి పర్యవేక్షకులు సురేష్, మెదక్ పార్లమెంట్ పరిశీలకులు విశ్వనాథ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ఇతర నాయకులతో కలిసి పరిశీలించారు. రాహుల్ గాంధీ దిగే హెలిప్యాడ్ పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. ఈనెల 09 న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పాల్గొనే బహిరంగ సభకు లక్షలాదిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం దుబ్బాక నియోజకవర్గం లో ప్రచారం నిర్వహిస్తున్న మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పదేళ్ల కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. దేశంలో మోదీ విభజన రాజకీయాలు చేస్తే రాష్ట్రంలో కెసిఆర్ తెలంగాణను అవినీతి కేరాఫ్ గా మార్చడంతో పాటు అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మళ్లీ భారత్ అభివృద్ధి బాటలో పయనిస్తుందని తెలిపారు. మహానేత ఇందిరమ్మ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంటు స్థానంలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు అగ్రకులాల అభ్యర్థులకు పోటీ చేసే అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీ మాత్రం బీసీ బిడ్డ నీలం మధుకు అవకాశం ఇచ్చిందన్నారు. వెంకట్రామిరెడ్డి సిద్దిపేట కలెక్టర్‌గా రైతులకు చేసిన అన్యాయాన్ని ఈ ప్రాంత ప్రజలు మరచిపోలేదన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ మాయమాటలకు

# మళ్లీ మోసపోవద్దు

• అభివృద్ధి చేసే వినోద్ కుమార్‌కే పట్టం కట్టాలి

• మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**కరీంనగర్ బ్యూరో, మే 08 (జనం సాక్షి) :** పార్లమెంటు ఎన్నికలలో భాగం గా గంగాధర మండలం కాసారం గ్రామం లో ఉపాధి హామీ కూలీలతో కలిసి పనిచేసి బిజెపి, కాంగ్రెస్ పార్టీల అబద్ధపు హామీలను ఎండగడుతూ, కెసీఆర్ , వినోద్ కుమార్ లు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా బోయినపల్లి వినోద్ కుమార్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వేముల దామోదర్, మాజీ ఎంపీటీసీ శివశం కర్, బిఆర్ఎస్ నాయకులు గంగాధర్, మధు సూదన్, శ్రీనివాస్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం ధర తగ్గాలంటే

# రాహుల్ గాంధీ ప్రధాని కావాలి

• టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**హైదరాబాద్, మే 8 (జనంసాక్షి) :** మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తులం బంగారం 28 వేలు మాత్రమేనని, బీజేపీ పాలనలో తులం బంగారం 76 వేలు అని, బంగారం ధర తగ్గాలంటే రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కోరారు. గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. హిందు ముస్లింల మధ్య ఘర్షణ పెట్టడం అంటే రాజకీయంగా మోడీ బలహీన పడ్డట్లేనని అన్నారు. మోడీ గ్లామర్ తగ్గిందని, పీవీ ఇంటికి మోడీ వెళ్లాడంటే ఆ గుర్తింపునిచ్చింది సోనియా గాంధీనేనని అన్నారు. రాహుల్..మోడీ మధ్యనే జాతీయ రాజకీయ పోరాటం కొనసాగుతోందన్నారు. ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగు పర్చడం మీదనే ఇండియా కూటమి దృష్టి పెట్టిందన్నారు. పదేళ్ల మోడీ పాలన తరవాత ఇందిరమ్మ చెప్పిన రోటీ..కపడా..మకాన్ నినాదం మళ్ళీ తెర మీదకు వచ్చిందన్నారు. మోడీ మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నాడని, ధరలు తగ్గించామని చెప్పి ఓట్లడిగే ధమ్ముందా? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ కుటుంబం త్యాగం ముందు మోడీ..అమిత్ షా రాజకీయం జీరో అని, ఆధానీ, అంబానీ తో కాంగ్రెస్ కి డీల్ కుదరడం ఏంటి..? అని, . మోడీ ఏం మాట్లాడుతున్నాడో అర్థం పర్థం లేదని అన్నారు.

# తెలంగాణ బతుకుల్లో మార్పు రాలేదు

• తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై







**హైదరాబాద్, మే8 (జనంసాక్షి) :** తెలంగాణలో ప్రభుత్వ మారిన ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదని భారతీయ జనతా పార్టీ తమిళనాడు అధ్యక్షులు అన్నామలై అన్నారు. గచ్చిబౌలి సంధ్యా కన్వెన్షన్ సెంటర్లో ఫోరం ఫర్ ఐటీ ఎంప్లాయీస్ (ఫైట్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నామలై సాఫ్ట్ వేర్ ఉద్యోగులతో లెట్స్ యునైట్ వికసిత్ భారత్ పేరుతో ముఖాముఖి అయ్యారు. ఈ క్రమంలోనే ఆయన తెలంగాణ ప్రభుత్వం పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఐదు నెలల క్రితం తెలంగాణలో ప్రభుత్వం మారినప్పటికీ ప్రజల జీవన విధానంలో, అవినీతి పాలనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. అవినీతిలో, ప్రజలను దోచుకోవడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్య ఎలాంటి తేడా లేదని అన్నామలై అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ముందు చూపు, దార్శనికతతో మన దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని ఆయన చెప్పారు. అవినీతికి తావు దేశంలో లేకుండా పాలన అందిస్తున్న ఘనత భారతీయ జనతా పార్టీకి మాత్రమే దక్కిందన్నారు. చేవేళ్ల పార్లమెంట్ ప్రజలు సేవ చేయాలనే తపన ఉన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించాలని అన్నామలై కోరారు.

**మోదీతోనే దేశాభివృద్ధి : కొండా**

నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ సర్కారులోనే దేశాభివృద్ధి ఉందని ఆ పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోదీ తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలతో ప్రభుత్వ రంగ బ్యాంకులన్నీ లాభాల బాటలో పయనిస్తున్నాయని చెప్పారు. త్వరలోనే భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో మూడవ స్థానానికి చేరుతుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీతా రెడ్డి, ఆయన సోదరి అనితా రెడ్డి, పలువురు బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తలసేమియా నిర్మూలనకు కృషి చేద్దాం

• టీఎస్‌సీఎస్ డాక్టర్ ప్రదీప్ సేవలు అభినందనీయం

• మంత్రి తుమ్మల నాగేశ్వరరావు









**ఖమ్మం, మే 8 (జనంసాక్షి) :** ప్రపంచ తలసేమియా దినోత్సవం పురస్కరించుకొని తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు కూరపాటి ప్రదీప్ కుమార్ అధ్యక్షతన ఖమ్మంలోనీ లేక్ వ్యూ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను చిన్నారులతో కలిసి కట్ చేసి తినిపించి దీవించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ, సొసైటీ సేవలతోపాటు సమాజంలో ప్రతి ఒక్కరు తలసేమియా పిల్లల పట్ల బాధ్యతగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి వారికి మీ వంతు కృషిని అందించాలని కోరారు. తలసేమియా రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతుగా మీకు తోచిన రీతిలో వారికి రక్తం అందించేందుకు సహకరించాలని కోరారు. ఇది చాలా పెద్ద బాధ్యత అని, ఇంతటి సమర్థవంతమైన బాధ్యత నిర్వహిస్తున్న టీఎస్‌సీఎస్‌ను, డాక్టర్ కూరపాటి ప్రదీప్ ను మంత్రి అభినందించారు. తలసేమియాను ఆదిలోనే గుర్తించేందుకు, దాని నిర్మూలనకై వివాహానికి ముందే హెచ్‌బీఏ-2 టెస్ట్ తప్పనిసరిగా చేయవలసిన అవసరం ఉందని వైదుల సూచనల మేరకు.. ఆ దిశగా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. డా.ప్రదీప్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా టీఎస్‌సీఎస్, వ్యవస్థాపకులు చంద్రకాంత్ అగర్వాల్, రత్నావలి చేస్తున్న సేవలను వివరించారు. తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం, తలసేమియా నిర్మూలన కోసం పనిచేస్తున్న ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థ టీఎస్‌సీఎస్ అని, 3500 మంది తలసేమియా పిల్లలకు ఉచితంగా సేవలందిస్తున్న ఏకైక సంస్థ టీఎస్‌సీఎస్ అని తెలియచేసారు. ఇప్పటివరకు టీఎస్‌సీఎస్ ఆధ్వర్యంలో 3076 రక్తదాన శిబిరాలు నిర్వహించి 238119 మంది తలసేమియా పిల్లలకు రక్తం ఎక్కించారన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలకూ తల్లిదండ్రులకు ఆటలు పాటలు మరియు డ్యాన్స్ పోటీలు నిర్వహించడంతో పాటు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫైర్ రవి , జబర్దస్త్ ఫేమ్ మొగిలి, మాయాద్వీపం ఫేమ్ నాగేందర్ వారి బృందం పిల్లలను అలరించారు. అనంతరం తలసీమియా దినోత్సవం సందర్భంగా ఐఎంఏ హాల్ లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన ఖమ్మం మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ వారిని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా పద్మశాలి సంఘం రాష్ట్రఅధ్యక్షుడు 24 వ డివిజన్ కార్పరేటర్ కమర్తపు మురళి, ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ ఆద్యక్షుడు జావేద్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు చావా నారాయణ, సైదబాబు, పాలకుర్తి నాగేశ్వరావు, టీఎస్‌సీఎస్ సొసైటీ డాక్టర్ రాజ్ కుమార్ , డాక్టరు యశ్మిత, సభ్యులు నజీర్, అభిషేక్ శర్మ, సిరాజ్, నరేష్, వంశీ, లక్ష్మి, సుచరిత, మల్లేశ్, సుగుణ, దివ్య, నిర్మల, భద్రమ్మ పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను ఎంపీ చేసింది కరీంనగర్ ప్రజలు



• బీజేపీ నాయకులు కరీంనగర్‌కు చేసిందేమీ లేదు

• బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

**శంకరపట్నం,మే08(జనం సాక్షి):** కేసీఆర్‌ను కరీంనగర్ ప్రజలు ఎంపీగా గెలిపిస్తే ఆయన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని వచ్చారని, బీజేపీ నాయకులు కరీంనగర్‌కు చేసిందేమీ లేదని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం, శంకరపట్నం మండల కేంద్రంలో రోడ్ షోలో పాల్గొని వినోద్ కుమార్ మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో కేసీఆర్‌తో వెన్నంటి ఉండి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించాలని కరీంనగర్ నియోజకవర్గ ప్రజలు ఎంపీగా ఆశీర్వదించి గెలిపిస్తే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించి, కరీంనగర్ ఎంపీగా కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా తయారు చేశానని కాంగ్రెస్ బిజెపి పార్టీ నేతలు కరీంనగర్ కు చేసింది ఏమీ లేదని తన హాయంలోనే అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా తనను కారు గుర్తుకు ఓటు వసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వినోద్ కుమార్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జెడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు ఎస్కే మోయిన్, గాండ్ల తిరుపతి, తాజా మాజీ సర్పంచులు సంజీవరెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, రమణారెడ్డి, భద్రయ్య, రాజయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర హోం మంత్రి పర్యటనకు భారీ బందోబస్తు



జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి

**వనపర్తి బ్యూరో మే 08(జనం సాక్షి)**

వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 11న కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా పర్యటన సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణలో నిర్వహించే భహిరంగ సభ ,హెలిపాడ్ ఏర్పాట్లను వనపర్తి ఎస్.పి రక్షిత కె మూర్తి పరిశీలించారు. బందోస్తు సంబంధించి పోలీస్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారుల సిబ్బంది సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు. కేంద్ర హోం శాఖ మంత్రి పర్యటన సజావుగా అయ్యేటట్లు చూడాలని పోలీసు అధికారులకు తెలిపారు. ఎస్పీ తో పాటు వనపర్తి అడిషనల్ ఎస్పీ ఏఆర్ వీరారెడ్డి డిఎస్పి వెంకటేశ్వరరావు , వనపర్తి సీఐ నాగభూషణం, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ముని, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు నరేష్ ,మల్లేష్ వనపర్తి టౌన్ ఎస్సైలు జయన్న, రామరాజు జిల్లా పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# గులాబీమయమైన కల్వకుర్తి

- కాంగ్రెస్ బిజెపిపై విరుచుకుపడ్డ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- గులాబీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం
- విద్యావంతుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి
- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్





**కల్వకుర్తి మే 8(జనం సాక్షి)**

కల్వకుర్తి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమారక్కు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో కలిసి రోడ్ షో నిర్వహించారు. మహబూబ్ నగర్ చౌరస్తా నుంచి హైదరాబాద్ చౌరస్తా వరకు ప్రజలకు పార్టీ అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. రోడ్ షోలో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీజేపీ పార్టీ లను తీవ్రంగా విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపించి ఇచ్చిన హామీలను అమలు మరిచింది అని అన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మా వల్ల చిన్నచిన్న తప్పులు జరిగి ఉంటే వాటిని తుడిపేసి ఇప్పుడు ఎంపీగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను గెలిపించండి ప్రజలను కొరారు. నాగర్ కర్నూల్ ఎంపీతో పాటు పది నుంచి పన్నెండు ఎంపీ సీట్లను గెలిపించి మాకు ఇస్తే మళ్లీ కేసిఆర్ శాసించే స్థాయికి వస్తారు అని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అధికారి గానే అద్భుతాలు సృష్టించాడని ఇప్పుడు ఎంపీగా గెలిపిస్తే అందరి కోసం పనిచేస్తాడు అని తెలిపారు. ప్రధాని మోడీ ప్రజలకు జన్ దన్ ఖాతాల ద్వారా 15 కోట్లు ఇస్తానని నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇవ్వకుండా కనీసం కృష్ణా జిల్లాల వాటా తేల్చకుండా తెలంగాణకు పేద ప్రజలకు తీవ్రంగా అన్యాయం చేశాడు అని మోడీ ప్రధాని అయ్యాక పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగి నిత్యాతర సరుకుల రేట్లు ఆకాశాని కంటాయి అని అన్నారు. ప్రధాని మోడీ ఆదాని అంబానీలకు రుణమాఫీ చేసి వేలకోట్ల రూపాయలను వారికి కట్టబెట్టాడు అని మోడీ పేద ప్రజల కడుపు కొట్టి బడా బాబులకు పంచి పెట్టాడు అని కేటీఆర్ విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ..ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ఈ నాలుగు నెలల కాలంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని ప్రవీణ్ కుమార్ గెలిస్తే నాగర్ కర్నూల్ అభివృద్ధి చెందడంతో పాటు మన పిల్లల భవిష్యత్ బాగుంటుందని అని అన్నారు. మన ప్రాంత బిడ్డను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వెల్దండ జడ్పిటిసి విజిత రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్, కల్వకుర్తి మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసాలను నిలదీయండి

- ఎంపిగా మళ్ళీ మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించండి
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్ఆర్ రెడ్డి



**నారాయణపేట జిల్లా బ్యూరో మే 8 (జనం సాక్షి):**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలు కాంగ్రెస్ 5 నెలల్లో చేసిన మోసాలపై నిలదీసి మళ్ళీ బిఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డిని గెలిపంచాలని నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి కోరారు. బుధవారం నారాయణపేట నియోజక వర్గంలోని ధన్వాడ మండలం హాన్మాన్ పల్లి,కిష్టా పూర్ గ్రామాలతో పాటు నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన రోడ్డుషో నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యస్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ వచ్చింది కరెంట్ కష్టాలు మొదలయ్యాయని, కాంగ్రెస్ వచ్చింది రైతులకు కరెంటు నీరు లేక పంటలు ఎండుతున్నాయి. పదేళ్ల కాలంలో కేసీఆర్ కష్టపడి నిర్మించిన తెలంగాణ 5 నెలల్లో ఆగం చేసిన కాంగ్రెస్ పార్టీని ఓడించాలన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన పార్లమెంట్‌లో కొట్లాడటానికి బిఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ ప్రచారంలో పార్టీ ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్‌లో జననీరాజనం

- దౌల్తాబాద్‌లో ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచారం
- స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు
- దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్ షో, కార్నర్ మీటింగ్



దౌల్తాబాద్ మే 8(జనం సాక్షి)

మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ లో చేపట్టిన ప్రచారానికి జన నీరాజనం పలికారు. రాయపోలు నుంచి దౌల్తాబాద్‌కు చేరుకున్న ఎంపీ అభ్యర్థి నీలం మధుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ప్రచారం రోడ్ షో కార్యక్రమానికి మహిళలు భారీగా తరలివచ్చారు. దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దౌల్తాబాద్ లో ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. ప్రచార రథంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు.

### కార్నర్ మీటింగ్‌లో ఎంపీ అభ్యర్థి నీలం మధు

దౌల్తాబాద్ కార్నర్ మీటింగ్‌లో ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న బిజెపి కనుక మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు, ఉద్యోగాలలో పిల్లల భవిష్యత్తు ఏమవుతుందో? ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని సూచించారు. దేశంలో ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తున్న బిజెపి ఈసారి అధికారంలోకి వస్తే ధరలు ఆకాశాన్ని అంటుతాయని తెలిపారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని, ఉపాధి కూలీలందరికీ మంచి రోజులు రాబోతున్నాయన్నారు. ఉపాధి కూలీలందరికీ 365 రోజులు పని కల్పించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. అలాగే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనకు కూడా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏమిచ్చిందని ప్రశ్నిస్తున్న వారు ఇందిరమ్మ హాయంలో ఇండ్లు, భూములు, పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి బాటలు వేసిన విషయాలను గుర్తించుకోవాలన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటేయాలని సూచించారు. తనను ఎంపీగా గెలిపిస్తే రాష్ట్ర ప్రభుత్వ, ఎంపీ నిధులను తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు, ఎంపీటీసీ ఆది వనిత, దుబ్బాక నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి, మద్దుల సోమేశ్వర్ రెడ్డి, మద్దుల గాల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండారు లాలు, దౌల్తాబాద్ మాజీ సర్పంచులు ఆది వేణుగోపాల్, భద్రయ్య, మండలం ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, పడాల మల్లేశం, డాకోల్ల ఆంజనేయులు గౌడ్, ఆనందం, బ్యాగరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో భారీ ఎత్తున లిక్కర్, గంజాయి, డబ్బు పట్టివేత




**నారాయణపేట జిల్లా బ్యూరో మే 8(జనం సాక్షి):**

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఇప్పటి వరకు పెద్ద ఎత్తున లిక్కర్,గంజాయి,డబ్బు పట్టుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. నారాయణపేట జిల్లాలోని ఎక్సైజ్ చెక్ పోస్ట్‌ల పరిధిలోని ఎక్సైజ్ అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా కర్ణాటక మద్యం నాటు సారా కల్లు గంజాయి డబ్బు భారీ మొత్తంలో పట్టుపడ్డాయని ఎక్సైజ్ అధికారులు నోడల్ అధికారి సుధాకర్ నారాయణపేట ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పరిధిలోని ఐదు ఎక్సైజ్ చెక్ పోస్ట్ పరిధిలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిలాల్పూర్ ఎక్లాస్పూర్ కృష్ణ చేగుంట ముడుమల్ పరిధిలో ఉమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో భారీ మొత్తంగా డబ్బు, గంజాయి, మద్యం, కర్ణాటక లిక్కర్ పట్టుబడ్డదని ఆయన తెలిపారు. నాటుసార తయారు చేస్తున్న ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేసి ఎమ్మార్వో దగ్గర బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. ఒక్కసారి కేసైన బైండోరైన వ్యక్తులు వారి తీరు మారకపోతే ఎక్సైజ్ చట్టం ప్రకారంగా తీవ్ర కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. మాగనూరు మండలం కొత్తపల్లి దగ్గర తనిఖీలు నిర్వహించే సమయంలో గంజాయి 380 గ్రాములు పట్టుకోవడం జరిగిందని, అదేవిధంగా మక్తల్ మండలం జక్లేర్ దగ్గర స్కూటీపై మద్యం తరలిస్తున్న వ్యక్తిని మద్యాన్ని స్కూటీనిఅదుపులో తీసుకోవడం జరిగిందన్నారు.పేట జిల్లా పరిధిలోని మద్యం 56 లీటర్లు, బీర్లు 80 లీటర్లు, కల్లు 2000 లీటర్లు నాటు సారా తయారీకి బెల్లం పానకం 4,6930 లీటర్లు పారదోషం, కర్ణాటక లిక్కర్ 18 లీటర్లు నగదు డబ్బు 1,64,7 100, లిక్కర్, మద్యం బీర్లు స్కూటర్ గంజాయి మొదలగు మొత్తం వ్య లివేషన్ 7409232.5 పట్టుకోవడం జరిగిందని నారాయణపేట ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు రమేష్ శిరీష గురువయ్య ఎక్సైజ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## అభివృద్ధికై కాంగ్రెస్‌కి ఓటు వేయండి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఓటర్లను కోరారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎర్ర సత్యం చౌరస్తా దగ్గర మున్సిపల్ పరిధిలోని 48, 49 వార్డు ఓటర్లతో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తున్నామని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మిగిలిన సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఏమాత్రం అభివృద్ధి చేయకుండా పాలమూరు పై సవితి తల్లి ప్రేమ చూపారని, తన సొంత జిల్లా అయిన మెదక్ జిల్లా కు నిధులు వరదలా పారించారని, అందుకే మన పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నారని మన పాలమూరును కూడా ఘనంగా అభివృద్ధి చేయాలనే పట్టుదలతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల పరిశీలకులు, బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, టిపిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, ఎపి మిథున్ రెడ్డి, గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు శాంతన్న, శ్రీపూజిత, టెన్ని ప్రవీణ్ కుమార్, రాషెద్ ఖాన్, ఇర్ఫాన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, బెక్కరి మనుషులను రెడ్డి, మల్లు నరసింహ రెడ్డి, శేఖర్ నాయక్, శ్రీనివాస్ యాదవ్, సుధాకర్ రెడ్డి, ధర్మపురి నరసింహ రెడ్డి, సిపిఎం నాయకులు కురుమూర్తి, ఆంజనేయులు, రాజు, చిన్నయ్య, గోవింద్ యాదవ్, వెంకట్ రాములు పాల్గొన్నారు.

## పాలమూరు ప్రగతికై అరుణమ్మను గెలిపించండి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

పాలమూరు ప్రగతి కోసం బిజెపి అభ్యర్థి డి.కే.అరుణమ్మ ను గెలిపించాలని బిజెపి నాయకుదు నారాయణరెడ్డి,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బి.కృష్ణ కోరారు. నారాయణపేట మండలం జాలాల్ పూర్‌లో బిజెపి నాయకులు నారాయణరెడ్డి ,మాజీ సర్పంచ్ అశోక్ మాజీ సర్పంచ్ శివ చంద్రప్ప ఆధ్వర్యంలో పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మను ఒకటో నెంబర్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతోగెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రప్ప మహెందర్ గౌడ్, ఎస్ లింగరాజు గ్రామంలోని బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి పెట్టండి



- అల్లర్లు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘ పెట్టండి
- అంతర్ జిల్లా చెక్ పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి ప్రతినిధి, మే 8 (జనం సాక్షి)**

ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ఎస్పీ కార్యాలయంలో 13 జరగనున్న హెచ్‌ఓపి ఎన్నికలకు సంబంధించి జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఎక్కడైనా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉంటే నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ రోజు నుండి 72 గంటల పాటు నిఘా విభాగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. యస్‌హెచ్‌ఒలు తమ ఏరియాలో గల క్రిటికల్, నార్మల్ పోలింగ్ స్టేషన్ లను ప్రత్యేకంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించాలని తెలిపారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. పోలింగ్ రోజుకు ముందు రోజు 48 గంటలపాటు తమ తమ ఏరియాలలో గల మద్యం దుకాణాలు, లేట్ నైట్ దాబాలు క్లోజ్ చేయించాలన్నారు. ఇంటింటి ప్రచారాలు, క్యాంపెనింగ్ వెహికల్స్ తిరగకుండా చూసుకోవాలని అన్నారు. ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్స్, ఫ్లెక్సీలు, బ్యానర్లు, లేకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు వేరే నియోజకవర్గాలలో ఉండడానికి వీలు లేదన్నారు. అందుకుగాను తమ ఏరియాలో గల రెస్టారెంట్స్, లాడ్జీలను చెక్ చేయాలని సూచించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న సమయంలో అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటివి కూడా అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల బందోబస్తు కోసం వచ్చిన సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని ఎస్‌హెచ్‌ఒలకు సూచించారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..భారత రాజ్యాంగం మనకు అందించిన మహా ఆయుధం ఓటు హక్కు కావున ప్రజాస్వామ్య రక్షణ కొరకు మీ విలువైన ఓటును వేసి, ప్రజాస్వామ్య రక్షణలో మీవంతు బాధ్యత పోషించాలన్నారు.

# మాదిగల మద్దతు మల్లు రవికే



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మే 8 (జనం సాక్షి):**

ఈ ప్రాంతానికి సుపరిచితుడైన నాగర్ కర్నూల్ అభివృద్ధి ప్రదాత డాక్టర్ మల్లు రవి కే మాదిగల మద్దతు ఉంటుందని ఏఐసీసీ అబ్జర్వర్ నాగర్ కర్నూల్ మహబూబ్ నగర్ జహీరాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ఎం రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్ నాగర్ కర్నూల్ మహబూబ్ నగర్ జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఎం రమేష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ప్రాంతంలో 1991–96లో రెండు పర్యాయాలు పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచి ఈ ప్రాంతంలో ఎంతో అభివృద్ధి చేశాడని, ప్రతి ఒక్కరి మనసును దోచుకున్న మల్లు రవికి సబ్బండ వర్గాలు బ్రహ్మరథం పడుతున్నారని అన్ని వర్గాల ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. కేంద్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి ఇచ్చిన ప్రత్యేక హోదాను మరిచి తెలంగాణను ఎడారిగా మార్చిన బిజెపి ప్రభుత్వానికి ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. ప్రజలు డాక్టర్ మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. మాదిగ మహా కూటమి ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు బొనాసి రాములు మాట్లాడుతూ..నాగర్ కర్నూల్ అభివృద్ధి ప్రదాత డాక్టర్ మల్లు రవికే ఎంపీ పదవిని కట్టబెట్టాలని మాదిగ మహా కూటమి ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు బొనాసి రాములు అన్నారు.వర్గానికి మాల సామాజిక వర్గమైన తాను ఎక్కువ మాదిగ సామాజిక వర్గాలతోనే సన్నిహితము ఎక్కువ అని ఆయనకు మాల మాదిగ అనే భేదము లేదు అందరితో నా సమానంగా ఉండి ఏ వర్గం వారైనా ఆపదల ఉంది అంటే పిలువకపోయినా వచ్చి ఆ ఆపదను పరిష్కరించే విధంగా ఉన్న గొప్ప వ్యక్తి డాక్టర్ మల్లు రవి అని ఆయన అన్నారు. తప్పకుండా డాక్టర్ మల్లు రవి కాంగ్రెస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.



# కేంద్రంలో వచ్చేది బిజెపినే

- మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీనే
- బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్

**మల్దకల్ మే 8 (జనం సాక్షి)**

కేంద్రంలో వచ్చేది బిజెపి పార్టీనే..నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ అన్నారు .బుధవారం మల్దకల్ మండలంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ భరత్ ప్రసాద్ కు మద్దతుగా నడిగడ్డ పోరాట హక్కుల సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్దకల్ తిమ్మప్ప ఆలయంలో రంజిత్ కుమార్ తో పాటు,నాగర్ కర్నూల్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రోడ్ షో ర్యాలీని ప్రారంభించారు. మల్దకల్ మండల కేంద్రం నుండి ప్రారంభమైన రోడ్ షో సద్దనోని పల్లి, అమరవాయి,బిజ్వారం, ఉలిగేపల్లి,దాసరిపల్లి,మేకల సోంపల్లి గ్రామాల మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ మాట్లాడుతూదేశంలో మూడోసారి మోడీ గెలిస్తే దేశాన్ని పేదరికం లేకుండా భారత్ ని ప్రపంచంలో అగ్రస్థానంగా నిలబెడుతారని అన్నారు. పేద ప్రజలకు,దేశ అభివృద్ధికి పాటుపడుతున్న మన ప్రియతమ నేత నరేంద్ర మోడీ ని ముచ్చటగా మూడోసారి ప్రధానిని చేయాలని కోరారు.చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారి శక్తి వందన్ అది నియమ్ బిల్లు పాస్ చేశారని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఉచిత ఆహార భద్రత పథకంతో 80 కోట్ల మందికి బియ్యం పంపిణీ చేసిన ఘనత ప్రధాన మోడీకే దక్కుతుందన్నారు. పీఎం కిసాన్ సన్ నిధి ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ. 6వేల ఆర్థిక సాయం అందిస్తున్నారని, గత పది ఏళ్లలో దేశం సాధించిన అభివృద్ధి వేగంగా మరింత ముందుకు కొనసాగాలంటే నరేంద్ర మోడీ మరోసారి ప్రధానమంత్రి కావాలని కోరారు. ఈ సంద్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు ఒప్పుకున్నటువంటి పార్టీగా, బీసీలకు నాలుగు ఎంపీ సీట్లు ఇచ్చినందుకు గాను అలాగే కేంద్రంలో బీసీలకు క్యాబినెట్ హోదాలో 27 మందికి 12 ఎస్సీలకు,5 మందికి మైనార్టీలకు క్యాబినెట్ హోదాలో స్థానం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు జిల్లా కార్యదర్శి లవన్న మల్దకల్ మండలాధ్యక్షుడు విష్ణు నాయకులు రంగస్వామి, పరశురాముడు, వెంకట్రాములు, మల్దకల్, ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, నజిముల్లా, కార్యదర్శి తిమ్మప్ప, ఆశన్న, నేతన్న, లక్ష్మన్న, గోపాల్, చిన్న రాముడు, ఆయా మండల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్, బీజేపి మాయ మాటలకు మళ్లీ మోసపోవద్దు

**అభివృద్ధి చేసే వినోద్ కుమార్ కె పట్టం కట్టాలి.**

**మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :** పార్లమెంటు ఎన్నికలలో భాగంగా గంగాధర మండలం కాసారం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి పనిచేసి బిజెపి , కాంగ్రెస్ పార్టీల అబద్ధపు హామీలను ఎండగడుతూ, కెసీఆర్ , వినోద్ కుమార్ లు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా బోయినపల్లి వినోద్ కుమార్ ని గెలిపించాలని కోరిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వేముల దామోదర్, మాజీ ఎంపీటీసీ శివశంకర్, బిఆర్ఎస్ నాయకులు గంగాధర్, మధుసూదన్, శ్రీనివాస్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ ను కలిసిన ఎడపల్లి ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్



**ఎడపల్లి, మే8(జనంసాక్షి) :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఎడపల్లి మండల పరిషత్ అధ్యక్షులు కొండెంగల శ్రీనివాస్ కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎడపల్లి మండలంలో టిఆర్ఎస్ పార్టీ స్థితిగతుల గురించి చర్చించడంతోపాటు మండలంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను ఎంపీపీ కేసీఆర్ కు వివరించారు.

## రైతులకు నల్ల మనోహర్‌రెడ్డి పరామర్శ



**పెద్దపల్లి,మే 08(జనంసాక్షి) :** జూలపల్లి మండల కేంద్రంతో పాటు పెద్దాపూర్, వడ్కపూర్, గ్రామంలో గల వడ్ల కొనుగోలు కేంద్రాలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి సందర్శించి మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పి తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆయనతో పాటు స్థానిక ఎంపీపీ కూసుకుంట్ల రమ-రాంగోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ నాడేం మల్లారెడ్డి, కొండపల్లి కృష్ణమూర్తి, తొగరు శ్రీనివాస్, జెకె యాదవ్, మద్దెల నరేష్, గుమ్మడి రాజిరెడ్డి, కళ్లెం మల్లారెడ్డి, పాశం మల్లయ్య, కుసుకుంట్ల వెంకట్ రెడ్డి, కొమ్మ రాజు యాదవ్, దాడి నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ...అభివృద్ధిని ఆకాంక్షించే కొప్పుల ఈశ్వర్ ను ఆదరించాలి

**జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

మంథని, (జనంసాక్షి) : నాటి నుంచి నేటి వరకు అబద్దాలు చెప్పి మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు అలవాటుగా మారిందని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ విమర్శించారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామంలోనీ ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రదేశాల్లో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక హమీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు రాగానే ఆ పథకాలను అమలు చేస్తామంటూ మభ్యపెడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని, పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని ఆయన అన్నారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలని, ప్రజాసేవ, అభివృద్ధిని ఆకాంక్షించే ఈశ్వరన్నను ఆశీర్వించి ఆదరించాలని కోరారు.



# అభివృద్ధి, సంక్షేమమే ఎజెండా

- తమతో కలిసి పనిచేసేందుకు వచ్చేవారిని స్వాగతిస్తున్నాం
- అందరికీ న్యాయం చేస్తా.. ఎవరు ఆందోళన చెందవద్దు
- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- ఉమ్మడి కమాన్ పూర్ టిఆర్ఎస్ నుంచి ముఖ్య నాయకులు కాంగ్రెస్ లోకి చేరిక



**కమాన్‌పూర్,(జనంసాక్షి) :** అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ముందుకు సాగుతామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మాది ప్రేమ వారిది స్వార్థమని.. తమతో కలిసి పని చేసేందుకు ముందుకు వచ్చిన ఇతర పార్టీల నాయకులను తమ పార్టీలోకి స్వాగతిస్తున్నామని అన్నారు. తన గెలుపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం కోసం పదేళ్లు కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికీ న్యాయం చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. బుధవారం కమాన్ పూర్ లోని కేఎన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చేరికల కార్యక్రమంలో కమాన్ పూర్, పాలకుర్తి మండలాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు ఇనుగంటి రామారావు, పీట్ల గోపాల్, మల్క రామస్వామి, మాజీ ఎంపిటిసి దేవి లక్ష్మీనరసయ్య, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ కుడిక్యాల సురేష్ తోపాటు వారి అనుచర గణం సుమారు 500 మందితో మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొత్తగా చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.. పాత కాంగ్రెస్ నాయకులు అందరు సమిష్టిగా పనిచేసి పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కన్నాల అండర్ రైల్వే బ్రిడ్జి పనులను త్వరలోనే చేపడతామని, కమాన్ పూర్ మండల కేంద్రం నుంచి ఆదర్శ నగర్ వరకు సెంటర్ లైటింగ్, పెంచికల్ పేట మీదుగా ఎఫ్సిఐ రోడ్డు వరకు డబుల్ రోడ్డు పనులను చేస్తామన్నారు. త్వరలోనే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామని.. ఎవరైనా కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త రూపాయి వారి వద్ద నుంచి వసూలు చేసినట్టు తెలిస్తే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. తమ నాయకత్వంలో అవినీతిని సహించేది లేదని.. పేద ప్రజలకు సేవ చేయడమే తమ కర్తవ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మండల కన్వీనర్ ఎస్ఎస్ అన్వర్, నాయకులు కోలేటి మారుతీ, సూర సమ్మయ్య, ఇనుగంటి భాస్కరరావు, బయ్యపు మనోహర్ రెడ్డి, గాండ్ల మోహన్, రంగు సత్యం, ఆడపు రమేష్, రఫిక్, బొంపల్లి రాజయ్య, ఇక్బాల్, ఆకుల ఓదెలు, తొగరి అశోక్, శిలారపు మల్లయ్య, బొల్లంపల్లి తిరుపతి గౌడ్, జెమినీ గౌడ్, భద్రపు శంకర్, గడప కృష్ణమూర్తి, కిషన్ రెడ్డి, పిల్లి శేఖర్, చింతపండు మధు, ముస్తాక్, పెండ్యాల రాజు, లల్లు తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతన్నలకు అండగా ఉంటాం

## అకాల వర్ష బాధిత రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి,మే08(జనంసాక్షి):** కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో బుధవారం మండలంలోని పరిసర ప్రాంతాల ఐకేపీ మరియు సింగిల్ విండో కొనుగోలు కేంద్రాలను సందర్శించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. మంగళవారం కురిసిన అకాల వర్షానికి రైతుల పండించిన వడ్లు తడిచి పోవడంతో రైతన్నల ఇబ్బందులు మరియు మామిడి తోటల వారి సమస్యలను పరిష్కరిస్తామని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు.అదే విధంగా గౌరవ ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు మరియు పండ్ల తోట రైతులకు ఇబ్బందులు లేకుండా వారి పంట నష్టాన్ని నమోదు చేసుకొని నష్ట పరిహారం అందించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనీ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు నామమాత్రంగా వచ్చి పంట నష్టాన్ని చూసి పోయే విధంగా కాకుండా మా ప్రభుత్వంలో అధికారులు క్షేత్రస్థాయిలో మా నాయకులతో కలిసి తిరిగి పంట నష్టాన్ని పరిశీలించడం జరుగుతుంది అని అలాగే ఈరోజు మామిడి తోటలు ఐకేపీ, సింగిల్ విండో కేంద్రాలను పరిశీలించడం జరిగింది. నష్టపోయిన రైతులకు సంబంధిత వ్యవసాయ అధికారులతో మరియు పండ్ల తోటలకు సంబంధించి జిల్లా అధికారి జ్యోతి తో మాట్లాడి పూర్తి స్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులు అధైర్య పడకుండా ఉండాలని పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మే13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

**ఏఐటీయూసీ బలపరుస్తున్న**

**కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ క్రిష్ణను గెలిపించాలి**

**నేటి బైక్ ర్యాలీని జయప్రదం చేయాలి**

**గోదావరిఖని, మే 8, (జనంసాక్షి) :** మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని, ఏఐటియుసి బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ క్రిష్ణను గెలిపించాలని కోరుతూ మే 9న గోదావరిఖనిలో సాయంత్రం 5 గంటలకు ఏఐటియుసి ఆర్జీ-వన్ బ్రాంచి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి పేర్కొన్నారు.బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి-నియంతృత్వానికి, జనవాదానికి - మనువాదానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని, ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని వారు పేర్కొన్నారు. కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం పదేండ్లు అధికారం లో ఉండి ప్రజలకు, కార్మికులకు చేసిందేమీ లేదని, కేవలం ఆదాని అంబానీలకు



లక్షల కోట్లు దేశ సంపదను దోచి పెట్టిందని వారు ఆరోపించారు.బొగ్గు గనులను ప్రైవేటుకు ఇచ్చేందుకు టెండర్లను పిలుస్తుందని వారు ఆరోపించారు.కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీక్రిష్ణను గెలిపించేందుకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ-వన్ బ్రాంచి ఆధ్వర్యంలో గనులపై ప్రచారంతో పాటు ఈ నెల 9 న సాయంత్రం 5 గంటలకు గోదావరిఖని భాస్కర్‌రావు భవన్ నుండి బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి ర్యాలీ ని జయప్రదం చేయాలని వారు సింగరేణి కార్మికులను, కాంట్రాక్టు కార్మికులను, ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎం.ఎ.గౌస్, సిర్ర మల్లికార్జున్, వొన్నాల లక్ష్మి నారాయణ, జెరిపోతుల దేవయ్య, బండారి శ్రీనివాస్, ఏ.వి.ఎస్ ప్రకాశ్, జైపాల్ రెడ్డి, వినయ్, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మే 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేస్తాం

**గోదావరిఖని, మే 8, (జనంసాక్షి) :** మే 13న జరిగే లోక్ సభ ఎన్నికల్లో తప్పకుండా ఓటు వేస్తామని స్వశక్తి మహిళలతో రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సి. హెచ్.శ్రీకాంత్ ప్రతిజ్ఞ చేయించారు.స్వీప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎన్‌టిపిసి అన్నపూర్ణ కాలనీ అంబేద్కర్ భవన్ లో స్వశక్తి మహిళలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటు విలువ తెలుపుతూ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాటలు పాడారు.ఈ కార్యక్రమంలో మెప్మా సిఓ స్వరూప,ఆర్‌పిలు, వెన్నెల, శ్రీ సరస్వతి, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## తాడికల్‌లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

**శంకరపట్నం,మే08(జనంసాక్షి):** పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ జెండా హస్తం ఎల్లకాలం ఉంటుందని పార్లమెంటు ఎన్నికలలో ఆదరించి గెలిపించాలని తాడికల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జనగాం శ్రీనివాస్ ఓటర్లను కోరారు .బుధవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలో శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామంలో ఇంటింటా పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావును అస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో జనగాం రాజయ్య, బత్తిని శ్రీనివాస్, కీసర వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం

**సుల్తానాబాద్, 08(జనంసాక్షి):** సుల్తానాబాద్ మండలం కోదురుపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మాజీ ఉపసర్పంచ్ తాటికొండ మహేందర్,గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి సురేష్, వార్డ్ మెంబర్ సట్టు మహేందర్, సంఘం సభ్యులు మడుపు వెంకటేశ్వర్లు,తాటికొండ రంగచారి,కందుకూరి రాములు,కందుకూరి సుభాష్,రవీందర్,కుమారస్వామి,శ్రీనివాస్,శ్రీనివాస్,శ్రీనివాస్,రాజయ్య,కనకయ్య,సదానందం,సాయి క్రిష్ణ, రాజేందర్. మనోజ్,నవీన్,రాకేష్, వినయ్,రాకేష్,శ్రావణ్, తులసీరాం, రాజేందర్,రోహిత్ విఘ్నేష్, శేఖర్, వినోజ్,బద్రి,మధు,విజయ్,ప్రవీణ్,శివశంకర్,మోహన్‌తో పాటు పలువురు.వారందరికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం కృషి చేయాలని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు కోరారు.ఈ కార్యక్రమంలో కోదురుపాక మాజీ సర్పంచ్ దేవరనేని సాగర్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు ,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, మే 08 (జనంసాక్షి) :** మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పొన్నం చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో వెలిచాల రాజేందర్ రావు తన అనుచరులతో వెళ్లి పుష్పగుచ్ఛము అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఇంకా మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఈ సందర్భంగా రాజేందర్ రావు ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి మంత్రికి తినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## గడ్డం వంశీకృష్ణ గెలుపుకు కృషిచేయాలి

**ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్..**

**గోదావరిఖని, మే 8, (జనంసాక్షి) :** కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ గెలుపునకు విస్తృత స్థాయి సమావేశాన్ని సీపీఐ(ఎం) విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు.బుధవారం గోదావరిఖని బృందావన్ గార్డెన్‌లో సిపిఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రామగుండం శాసనసభ్యులు రాజ్‌ఠాగూర్ హాజరయ్యారు.ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్‌బాబు ఆశీర్వాదంతో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు.10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు అన్యాయం చేసిన బీజేపీ.. బీఆర్ ఎస్ పార్టీలను తరిమికొడదామన్నారు. నిరుద్యోగులందరికీ ఉద్యోగ కల్పన కాంగ్రెస్‌తోనే సాధ్యమని రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను చిత్త శుద్ధితో అమలు చేస్తుందన్నారు. పార్లమెంటు ఎన్నికలలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ 5 న్యాయ గ్యారంటీలు అయిన రైతులందరికీ కనీస మద్దతు ధర, ఉపాది హామీ కూలీలకు రోజుకు రూ.400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా లక్ష రూపాయలు, రూ.25 లక్షల వరకు క్యాష్ లెస్ వైద్య సాయం అందేలా హెల్త్ స్కీం, నిరుద్యోగులకు 30 లక్షల ఉద్యోగాల కల్పన అనే పథకాలను ప్రవేశపెట్టారని, వాటిని కూడా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా అమలు చేస్తుంది అని అన్నారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గాని, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతితో అధిక ధరలతో..నిరుద్యోగంతో ప్రజలను మోసం చేశాయని విమర్శించారు.పెద్దపల్లి నియోజకవర్గంలో పార్లమెంటు పరిధిలో గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరి కోరారు.మే 13 వ తేదీన హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం కృష్ణ ఖాయం

**బొంకూరి కైలాసం**




**పెద్దపల్లి,మే 08(జనంసాక్షి) :** పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు ఖాయం అంటున్న మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపకులు బొంకూరు కైలాసం అన్నారు. బుధవారం పెద్దపల్లిలోని ప్రెస్ క్లబ్ ప్రతినిధులతో మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధన సంఘము అధ్యక్షతన అంబెద్కర్ సంఘము బీసీ సంఘాలను కలుపుకుకొని ప్రచారం చేస్తున్నాము సర్వేలో భాగంగా ఎ గ్రామానికి వెళ్లిన ఎ మండలానికి వెళ్లిన వంశీ కృష్ణ గారి గెలుపు కొరకు ముందుకు వస్తున్నారు. ఎందుకు అంటే కాకా వెంకటస్వామి కి చేసిన అభివృద్ధి పనులు దృష్టిలో ఉంచుకొని,వివేక్ విశాఖ ట్రస్ట్ లో ఎంతోమందికి ఉద్యోగలు కలగాచెస్తూ స్కూల్ లలో అన్ని వసతులు కల్పిస్తూ గ్రామాలలో నీటి సదుపాయం కల్పించిన ఘనత వారిదే మూతపాడిన ఎఫ్ సి ఐ ఫ్యాక్టరీ ని తెరిపించిన ఘనత వారిదే ఇవ్వన్నీ ప్రజలకు తెలుసు కాబట్టే ముందుకు వస్తున్నారు అమూల్యమైన ఓటు కాంగ్రెస్ కి వేసి గడ్డం వంశీ ని భారీ మెజారిటీ తో మనము గెల్పించుకుందాం అంటున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి మచ్చకార్మిక వ్యవస్థపక అధ్యక్షులు ఉస్తేమ్ శ్రీనివాస్ ముదిరాజ్. పొనగంటి రాజనర్సు అంబెద్కర్ సంఘ నాయకులు మహనీయుల సంఘము నాయకులు వోడపెల్లి ఎల్లేష్, మధు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి భారీ బిగ్ షాక్

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అనుచరుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**సాదరంగా ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు**



**వీణవంక మే 8(జనంసాక్షి)**

వీణవంక మండల సింగిల్ విండో మాజీ చైర్మన్ నర్సింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతిరెడ్డి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అనుచరుడు గా వున్న గంగాడి తిరుపతిరెడ్డి తోపాటు ఇదే గ్రామానికి చెందిన పలువురు ముఖ్య బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్లు నాయకులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు అనంతరం వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ప్రణవ్ బాబు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి వెలిశాల రాజేంద్ర రావు గెలుపుకు సహకరించాలని అన్నారు.రానున్న రోజులలో వీణవంక మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడం ఖాయమని పార్లమెంటు ఎన్నికల్లో వీణవంక మండలంలో అత్యధిక శాతం కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వస్తాయనే నమ్మకం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు.గంగాడి రాజిరెడ్డి.కొమ్మిడి రాకేష్ రెడ్డి.ఎండి సాహెబ్ హుస్సేన్.ఎక్కేటి రఘుపాల్ రెడ్డి.పంజాల సతీష్.జైపాల్ రెడ్డి.పైడి కుమార్.రాజు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మనది వైవిధ్య భారత్..!

కన్పిస్తారు. ఇక ఉత్తరాది వాళ్లు శ్వేతజాతీయులుగా.. దక్షిణాది వాళ్లు ఆఫ్రికన్ల మాదిరిగా ఉంటారు. ఇవన్నీ ఎలా ఉన్నా.. మనమంతా సోదరసోదరీమణులమే' అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా అభివర్ణించారు. భాషలు, మతాలు, సంప్రదాయాలు, ఆహార అలవాట్లను పరస్పరం గౌరవించుకుంటామని, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృ త్వం మన మూలాల్లో పాతుకుపోయాయని విభిన్న దేశంగా వెల్లడిరచారు. ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయగా.. లోక్‌సభ ఎన్నికల వేళ బీజేపీ రాద్ధాంతానికి దిగింది. ఏకంగా ప్రధాని మోడీ.. పిట్రోడా వ్యాఖ్యలపై వరంగల్ సభలో స్పందించారు. కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసినవి జాతి వివక్ష వ్యాఖ్యలని, శరీర రంగు చూపి ప్రజలను అవమానిస్తారా? అని రుసరుసలాడారు. చాలా మంది ప్రజల శరీరరంగు నలుపు ఉంటుంది. దాని ఆధారంగా ఆ వ్యక్తి యోగ్యతను నిర్ణయిస్తారా? శ్రీకృష్ణుడి రంగు కూడా నలుపు అని గుర్తించాలని మోదీ వ్యాఖ్యానించారు. శరీర రంగు ఆధారంగా ప్రజలను అవమానిస్తే దాన్ని తానెప్పటికీ సహించబోనని హెచ్చరించారు. ఓవర్సీస్ ఛైర్మన్ పదవికి శామ్ పిట్రోడా రాజీనామా భిన్నత్వంలో ఏకత్వ దేశమని భారత్‌ను వర్ణించే క్రమంలో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో కాంగ్రెస్ పార్టీ ఓవర్సీస్ ఛైర్మన్ శామ్‌పిట్రోడా తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదించారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఈ విషయాన్ని వెల్లడిరచారు. ఇటీవల కాలంలో ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో ఆయనే స్వయంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇటీవలే వారసత్వ పన్నుపై పిట్రోడా చేసిన వ్యాఖ్యలపైనా విమర్శలు వ్యక్తమవైన విషయం విదితమే. అయితే పిట్రోడా వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదని, ఆయన వ్యాఖ్యల నుంచి కాంగ్రెస్ పూర్తిగా దూరంగా ఉంటుందని పార్టీ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ స్పష్టం చేశారు.

# ‘ఉద్యోగం ఉంటుందో?లేదో..?

## ఎయిరిండియా విమానాల రద్దుపై ప్రయాణికుల ఆందోళన




దిల్లీ మే 08 (జనం సాక్షి):
సంస్థలో కొన్ని విధానాలపై నిరసన వ్యక్తం చేస్తూ ఒక్కసారిగా సిబ్బంది మూకుమ్మడి సిక్ లీవ్ పెట్టడంతో పలు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానాలు రద్దయిన సంగతి తెలిసిందే. మంగళవారం రాత్రి నుంచి దాదాపు 80 విమానసేవలు నిలిచిపోయినట్లు సమాచారం. దాంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దిల్లీ, కొచ్చి, కొయ్‌కోడ్, తిరువనంతపురం సహా పలు నగరాల్లో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తోన్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి.

**ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఉద్యోగుల మూకుమ్మడి సెలవు..80కి పైగా విమానాల రద్దు**

గల్ఫ్ దేశాలకు విమానం ఎక్కేందుకు ఎయిర్‌పోర్టులో వేచి చూస్తోన్న తరుణంలో రద్దు గురించి తమకు సమాచారం ఇచ్చారని ఓ ప్రయాణికుడు ఆసహనం వ్యక్తం చేశారు. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఇప్పటికే రీఫండ్ ఇస్తామని, ఫ్లైట్‌రీ షెడ్యూల్ చేస్తామని ప్రకటించింది. కానీ ప్రయాణికులు మాత్రం తక్షణమే రీఫండ్, అదేరోజు రీ షెడ్యూల్ కోసం డిమాండ్ చేస్తున్నారు. వర్క్ వీసాలు గడువు ముగిసిపోనుండటంతో.. ఈ ఆలస్యం వల్ల తాము ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి తలెత్తుందని మరికొందరు ఆందోళనపడుతున్నారు. “నేను మే 10కి వెళ్తే ఉపయోగం ఏముంది..? మే9లోపు వెళ్లకపోతే.. నా ఉద్యోగం ఉండదు” అని ఓ మహిళ మీడియాకు వెల్లడించారు. అలాగే ఎయిర్‌పోర్టుల్లో తమకు ఎలాంటి వసతి కల్పించలేదని కొందరు ఆరోపించారు. మరికొందరు కౌంటర్ల వద్దకు దూసుకొచ్చి తమ అసహనాన్ని వెళ్లగక్కారు. ఆకస్మాత్తుగా విమానాలు రద్దు కావడంపై ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ క్షమాపణలు చెప్పింది. ఏడు రోజుల్లోగా ప్రయాణాన్ని రీషెడ్యూల్ చేసుకోవచ్చని సూచించింది. లేదా రిఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరింది. ప్రస్తుతం సెలవులో ఉన్న తమ సిబ్బందితో సంప్రదింపులు కొనసాగిస్తున్నట్లు వెల్లడించింది.

# రోజంతా ఒడుదుడుకుల్లో సూచీలు



ముంబయి మే 08 (జనం సాక్షి):
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. లోక్‌సభ ఎన్నికల వేళ మదుపరులు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడమే ఇందుకుకారణం. ముఖ్యంగా ఎఫ్‌ఎంసీజీ, బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో దాదాపు 600 పాయింట్ల మేర లాభనష్టాల మధ్య చలించి చివరికి ఫ్లాట్‌గా ముగిసింది. నిఫ్టీ 22,300 స్థాయిని నిలబెట్టుకుంది. సెన్సెక్స్ 73,225 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. మధ్యాహ్నం కాసేపు లాభాల్లోకి వచ్చినా.. మళ్లీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 73,073.92 - 73,684.93 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 45.46 పాయింట్ల నష్టంతో 73,466.39 వద్ద ముగిసింది. నిఫ్టీ నిన్నటి ముగింపు వద్దే (22,302.50) స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.51గా ఉంది. సెన్సెక్స్‌లో ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టపోగా.. టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, ఎల్‌అండ్‌టీ, మారుతీ షేర్లు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ చమురు 82.27 డాలర్లుగా ఉంది.

# భారత్‌లోకి గూగుల్ వాలెట్

దిల్లీ మే 08 (జనం సాక్షి):
భారత్‌లో ఆండ్రాయిడ్ యూజర్ల కోసం గూగుల్ ప్రైవేట్ డిజిటల్ వాలెట్‌ను విడుదల చేసింది. ఇందులో లాయల్టీ కార్డులు, మూవీ టికెట్లు, పాసులు, ఐడీలను భద్రంగా స్టోర్ చేసుకోవచ్చు. ఇది గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులోకి వచ్చింది. దీన్ని తీసుకు రావడం వల్ల ‘గూగుల్ పే’పై ఎలాంటి ప్రభావం ఉండదని, దాన్ని ప్రాథమిక చెల్లింపుల యాప్‌గా కొనసాగిస్తామని గూగుల్ స్పష్టం చేసింది. ప్రధానంగా లావాదేవీలయేతర అవసరాల కోసమే వాలెట్‌ను రూపొందించినట్లు తెలిపింది.

## ఏమేం యాడ్ చేయొచ్చు..?

ఫోన్‌లోనే మెట్రో కార్డులు, విమాన టికెట్లు, బస్ పాస్‌లు తీసుకెళ్లొచ్చు. గూగుల్ సెర్చ్ నుంచి అందిన సమాచారంతో ప్రయాణ సమయాల్లో మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. లాయల్టీ, గిఫ్ట్ కార్డులను గూగుల్ వాలెట్‌కు అనుసంధానిచొచ్చు. ఫలితంగా వాటి గడువు ముగిసేలోపు ప్రయోజనాన్ని పొందేలా ఎప్పటికప్పుడు గుర్తుచేస్తుంది. క్రికెట్ మ్యాచ్, సినిమా లేదా ఏదైనా ఎంటర్‌టైన్‌మెంట్ షో టికెట్లను వాలెట్‌కు జత చేసుకోవచ్చు. తద్వారా ఆ సమయానికి వాలెట్ మిమ్మల్ని అప్రమత్తం చేస్తుంది. ఫలితంగా ఏమాత్రం ఎంటర్‌టైన్‌మెంట్ మిస్ కాకుండా ఉంటారు. భద్రపరిచే ప్రతి సమాచారం సురక్షితంగా ఉంటుందని కంపెనీ తెలిపింది. 2-స్టెప్ వెరిఫికేషన్, ఫైండ్ మై ఫోన్, రిమోట్ డేటా ఎరేజ్, కార్డు నంబర్లను బహిర్గతం చేయకుండా ఎన్‌క్రిప్టెడ్ పేమెంట్ కోడ్ వంటి గూగుల్ భద్రతా ఫీచర్లన్నీ వాలెట్‌కూ వర్తిస్తాయి.

# యాపిల్ నుంచి ఐప్యాడ్ ఎయిర్, ఐప్యాడ్ ప్రో, పెన్సిల్

**ధర, విశేషాలు ఇవీ..**

దిల్లీ మే 08 (జనం సాక్షి):
ప్రముఖ టెక్ కంపెనీ యాపిల్ ‘లెట్ లూజ్’ ఈవెంట్‌ను మార్చి 7న నిర్వహించింది. యాపిల్ ప్రియులు ఎంతగానో ఎదురుచూసే ఈవెంట్‌లో సరికొత్త డివైజ్‌లను ఆవిష్కరించింది. కొత్త ఐప్యాడ్ ఎయిర్, ఐప్యాడ్ ప్రో, యాపిల్ పెన్సిల్ ప్రోను లాంచ్ చేసింది. వీటి ధర, ఫీచర్లపై ఓ లుక్కేయండి.



**ఐప్యాడ్ ఎయిర్**

ఐప్యాడ్ ఎయిర్‌లో శక్తిమంత ఎం2 చిప్‌ను అమర్చారు. ఈ ప్యాడ్ రెండు సైజుల్లో లభిస్తుంది. 11 అంగుళాలు, 13 అంగుళాల లిక్విడ్ రెటినా డిస్‌ప్లేతో యాపిల్ తీసుకొచ్చింది. బ్లూ, పర్పుల్, స్టార్‌లైట్, స్పేస్ గ్రే రంగుల్లో లభిస్తుంది. 128జీబీ, 256 జీబీ, 512జీబీ, 1టీబీ స్టోరేజీ వేరియంట్లలో లభిస్తుంది. ముందుభాగంలో 12 ఎంపీ అల్ట్రా వైడ్ కెమెరా, వెనక వైపు 12 ఎంపీ వైడ్ కెమెరా ఇచ్చారు. 11 అంగుళాల ఐప్యాడ్ ఎయిర్ (వైఫై మోడల్) ధర రూ.59,900, వైఫైంసెల్యులార్ మోడల్ ధర రూ.74,900గా నిర్ణయించారు. 13 అంగుళాల ఐప్యాడ్ ఎయిర్ (వైఫై మోడల్) ధర రూ.79,900, వైఫైంసెల్యులార్ మోడల్ ధర రూ.94,900గా ఉన్నాయి. యాపిల్ ఆన్‌లైన్ స్టోర్‌లో వినియోగదారులు కొత్త ఐప్యాడ్ ఎయిర్‌ను ఆర్డరు చేసుకోవచ్చు. ఈనెల 15 నుంచి వినియోగదారులు ఇవి అందుబాటులోకి వస్తాయి.

**ఐప్యాడ్ ప్రో**

ఐప్యాడ్ ప్రోలో ఎం4 చిప్ అమర్చారు. 11 అంగుళాలు, 13 అంగుళాల డిస్‌ప్లే సైజుల్లో అత్యాధునిక టెన్డం ఓఎల్ఈడీ అల్ట్రా రెటినా ఎక్స్‌డీఆర్ డిస్‌ప్లేని కలిగిఉంటుంది. సిల్వర్, స్పేస్ బ్లాక్ రంగుల్లో లభిస్తుంది. 256 జీబీ, 512 జీబీ, 1 టీబీ, 2టీబీ కాన్ఫిగరేషన్లతో లభిస్తుంది. ముందుభాగంలో 12ఎంపీ అల్ట్రా వైడ్ కెమెరా, వెనకవైపు 12ఎంపీ వైడ్ కెమెరా కలిగిఉంటుంది. 11 అంగుళాల ఐప్యాడ్ ప్రో (వైఫై మోడల్) ధర రూ.99,900గా, వైఫైంసెల్యులార్ మోడల్ ధర రూ.1,19,900గా నిర్ణయించారు. 13 అంగుళాల ఐప్యాడ్ ఎయిర్ (వైఫై మోడల్) ధర రూ.1,29,900, వైఫైంసెల్యులార్ మోడల్ ధర రూ.1,49,900గా ప్రకటించింది. థండర్‌బోల్డ్ 3, యూఎస్‌బీ 4, వైఫై 6ఈ, 5జీ, యూఎస్‌బీ-సీకి ఈ ప్యాడ్ సపోర్ట్ చేస్తుంది.

**పెన్సిల్ ప్రో**

ఐప్యాడ్‌లపై రాసుకునేందుకు వీలుగా కొత్త పెన్సిల్ ప్రోను కూడా ఇదే ఈవెంట్‌లో యాపిల్ లాంచ్ చేసింది. ఈ పెన్సిల్.. ఐప్యాడ్ ప్రో (13 అంగుళాలు), ఐప్యాడ్ ప్రో 11, ఐప్యాడ్ ఎయిర్ 13, ఐప్యాడ్ ఎయిర్ 11కు సపోర్ట్ చేస్తుంది. స్క్వీజ్, బారెల్ రోల్, హాప్టిక్ ఫీడ్‌బ్యాక్ వంటి అధునాతన ఫీచర్లతో దీన్ని తీసుకొచ్చింది. గతంలో తీసుకొచ్చిన పెన్సిల్ కంటే ఇది మరింత మెరుగైందని కంపెనీ పేర్కొంది. దీని ధరను రూ.11,900గా యాపిల్ నిర్ణయించింది.

# ఆస్ట్రేలియాలో చదువు.. బ్యాంకు బ్యాలెన్స్ రూ.16 లక్షలు ఉండాల్సిందే..!

వలసలను కట్టడి చేసేందుకు ప్రయత్నాలు చేస్తోన్న ఆస్ట్రేలియా.. ఉన్నత చదువుల కోసం వచ్చే విదేశీ విద్యార్థులపై కీలక నిర్ణయం తీసుకుంది. వీసా కోసం దరఖాస్తు చేసుకునే విదేశీ విద్యార్థుల కనీస బ్యాంకు బ్యాలెన్సు మొత్తాన్ని 29,710 ఆస్ట్రేలియన్ డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. మన కరెన్సీలో అది సుమారు రూ.16,35,000. ఈ నిబంధన మే 10 నుంచి అమల్లోకి రానుంది. గత ఏడు నెలల్లో విద్యార్థుల బ్యాంకు బ్యాలెన్సు ఇలా పెంచడం రెండోసారి. ఆంథోనీ ఆల్బనీస్ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం భారత విద్యార్థులపైనా భారం పడనుంది. ఆస్ట్రేలియాలో ఉన్నత విద్య కోసం వెళ్లే విద్యార్థులు.. అక్కడ ఏడాది నివాసానికి అయ్యే ఖర్చుల మొత్తాన్ని తమ ఖాతాలో ఉన్నట్లు చూపెట్టాల్సి ఉంటుంది. ఈ వీసా డిపాజిట్ కనీస పరిమితి గతంలో 21,041 ఆస్ట్రేలియన్ డాలర్లుగా ఉండేది. గతేడాది అక్టోబర్‌లో దాన్ని 24,505 డాలర్లకు పెంచగా.. తాజాగా 29,710 డాలర్లకు పెంచుతున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది 19,576 అమెరికన్ డాలర్లతో సమానం.

**ఆస్ట్రేలియాలో..అడుగుపెడదామా!**

కొవిడ్-19 ఆంక్షల సడలింపు తర్వాత ఆస్ట్రేలియా వైపు వలసలు ఎక్కువయ్యాయి. దీంతో అద్దె ఖర్చులు భారీగా పెరగడంతోపాటు వారందరికీ మౌలిక సదుపాయాలు కల్పించడం ఇబ్బందికరంగా మారింది. ఇలా పెరుగుతోన్న విద్యార్థుల వలసలు, మోసపూరిత దరఖాస్తులను నిరోధించేందుకు అక్కడి ప్రభుత్వం కఠినచర్యలకు ఉపక్రమించింది. ముఖ్యంగా విద్యార్థి వీసాలపై నియంత్రణ పెడుతోంది. వీటిలో భాగంగా ఐఈఎల్‌టీఎస్ స్కోరును కూడా ఇటీవల పెంచింది. అంతేకాకుండా విద్యార్థులను ఎంపిక చేసుకొనే క్రమంలో అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 34 విద్యాసంస్థలపై కఠిన చర్యలుంటాయని అక్కడి హోంశాఖ హెచ్చరించింది. భారత్, చైనా, ఫిలిప్పీన్స్ దేశాల నుంచి భారీ సంఖ్యలో విద్యార్థులు ఆస్ట్రేలియాకు వెళ్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. జనవరి-సెప్టెంబర్ 2023 మధ్యకాలంలో దాదాపు 1.2 లక్షల మంది భారతీయ విద్యార్థులు ఆస్ట్రేలియాలో చదువుతున్నట్లు తేలింది.

# బ్యాంక్ ఆఫ్ బరోడాకు ఊరట..!

## యాప్‌పై ఆంక్షలు ఎత్తివేసిన ఆర్‌బీఐ




ముంబయి మే 08 (జనం సాక్షి):
ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంక్ ఆఫ్ బరోడాకు ఊరట లభించింది. బ్యాంక్‌కు చెందిన మొబైల్ అప్లికేషన్ బీఓబీ వరల్డ్‌పై విధించిన ఆంక్షలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎత్తివేసింది. కొత్త కస్టమర్లను చేర్చుకోవడానికి అనుమతించిందని ఆ బ్యాంక్ బుధవారం పేర్కొంది. మొబైల్ అప్లికేషన్‌లో కొన్ని లోపాలు బయటపడడంతో కొత్త కస్టమర్లను చేర్చుకోవడంపై ఆర్‌బీఐ ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దాదాపు 7 నెలలుగా తమ మొబైల్ అప్లికేషన్‌పై అమల్లో ఉన్న ఆంక్షలను ఆర్‌బీఐ ఎత్తివేసిందని బ్యాంక్ ఆఫ్ బరోడా తాజాగా తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. తక్షణమే ఈ నిర్ణయం అమల్లోకి వచ్చిందని పేర్కొంది. దీంతో కొత్త కస్టమర్లను చేర్చుకోవడానికి ఉన్న ఇబ్బందులు తొలగిపోయాయని తెలిపింది. ఇకపై ఆర్‌బీఐ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకుంటామని పేర్కొంది.

# చల్లాను గెలిపించి సీఎం గౌరవాన్ని నిలబెట్టే బాధ్యత మనందరిపై ఉంది



## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)
మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ని గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌరవాన్ని నిలబెట్టే బాధ్యత మనందరిపై ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ గ్రామీణ మండలం పరిధిలోని మాచనపల్లి తండా, పోతన్ పల్లి, వెంకటాపురం, రేగడిగడ్డ తాండ, జైనల్లి పూర్, కోటకదిర గ్రామంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మన పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నారనీ, ఈ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని కాబట్టి పాలమూరు గడ్డ ఆత్మ గౌరవాన్ని పెంచే ఎన్నికలుగా భావించి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌరవాన్ని పెంచాలని పాలమూరు ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీ పథకాలు హామీ ఇచ్చారనీ, ఆ హామీలలో ఐదు గ్యారెంటీ పథకాలు అమలు అవుతున్నాయని ఇంకా కొన్ని సంక్షేమ పథకాలు ఎన్నికల కోడ్ వల్ల ఆగిపోయాయని, కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అన్ని సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మంచి మెజారిటీ ఇచ్చి నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించారనీ , ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిపించినందుకు మన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని ఆయన అన్నారు . మన పాలమూరు గత 70 సంవత్సరాల పాటు ఎంతో గొస కు గురైందని, అభివృద్ధికి నోచుకోలేదని, మనం రాజకీయ బిక్ష పెట్టిన కేసిఆర్ సైతం మోసం చేసి తన సొంత జిల్లా మెదక్ జిల్లా కు యాబై వేల కోట్ల రూపాయల తో అభివృద్ధి చేసుకుండు కాని, పాలమూరు ను పట్టించుకోలేదన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో తీరని అన్యాయం చేసి మన ప్రాంతంపై సవితి తల్లి ప్రేమ చూపారని ఆయన ఆరోపించారు. కానీ మన పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రైతులకు సాగునీరు అందించేందుకు ఎన్నో ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారని, విద్యారంగంలో వెనుకబాటు తనంతో చదువుకు దూరమౌతున్న విద్యార్థులు కోసం విద్యాసంస్థలను స్థాపించేందుకు 10 వేల



కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని ఆయన చెప్పారు. గతంలో పేదల ఆత్మ గౌరవాన్ని పెంచేందుకు ఇందిరమ్మ ప్రధానిగా వున్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందని. కానీ, గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజేపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆయన అన్నారు . కాబట్టి మన పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి ఇంచార్జీగా ఉన్న మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానానికి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించి రేవంత్ రెడ్డికి మద్దతుగా నిలిచి వారి గౌరవాన్ని పెంచేందుకు ప్రతి పాలమూరు బిడ్డ కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మైబు, టి పిసిసి ప్రదాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, బెక్కరి మదుసూన్ రెడ్డి, మల్లు నర్సింహ్మారెడ్డి, శేఖర్ నాయక్, శ్రీనివాస్ యాదవ్, సుధాకర్ రెడ్డి, ధర్మాపూర్ నర్సింహ్మారెడ్డి, సిపిఎం కురుమూర్తి, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, ఆంజనేయులు, రాజు, చెన్నయ్య, గోవింద్ యాదవ్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు

Telangana State Board of Intermediate Education

# ఇంటర్ కాలేజీల్లో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

హైదరాబాద్ మే 08 (జనం సాక్షి)
పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థులకు బిగ్ అలర్ట్. రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ బోర్డు తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. పదో తరగతిలో వచ్చిన జీపీఏ ఆధారంగా ప్రవేశాలు కల్పించనున్నారు. మే 9వ తేదీ నుంచి తొలి దశ ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం కానున్నట్లు బోర్డు బుధవారం అధికారికంగా ప్రకటించింది. మే 9వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తులను ఇంటర్ కాలేజీల్లో స్వీకరించనున్నారు. జూన్ 1వ తేదీ నుంచి ఇంటర్ తరగతులు ప్రారంభం కానున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు వెల్లడించింది. కాగా, జూన్ 30వ తేదీ లోపు తొలి దశ అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయనున్నారు. అయితే పదో తరగతి పూర్తి చేసి ఇంటర్మీడియట్ లో ప్రవేశాలు పొందాలనుకునే వారు.. ఆన్ లైన్ ద్వారా డౌన్లోడ్ చేసుకున్న మార్క్స్ మెమో, ఆధార్ కార్డును తప్పనిసరిగా జతపరచాలి. తాము ఎంచుకున్న కాలేజీల్లో ప్రొవిజినల్ అడ్మిషన్ పూర్తి అయిన తర్వాత కచ్చితంగా విద్యార్థులు ఒరిజినల్ మెమోతో పాటుగా టీసీని కాలేజీలో సమర్పించాలి.

# డబ్బు మద్యం పంపిణీ ఉచిత కానుకల పంపిణీపై గట్టిగా ఉంచాలి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)
మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం పంపిణీ, ఉచిత కానుకల పంపిణీపై గట్టి నిఘా ఉంచాలని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగ స్వామి లు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రవి నాయక్ తో కలిసి ఎక్సైజ్, పోలీస్, వాణిజ్య పన్నుల శాఖ, ఇన్ కంటాక్స్ శాఖల అధికారులు, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి ఎల్డియంతో సమావేశం నిర్వహించి ఎన్నికల సందర్భంగా తీసుకుంటున్న చర్యల పై పలు సూచనలు చేశారు. చెక్ పోస్ట్ ల వద్ద అన్ని వాహనాలు తనిఖీలు చేయాలని సూచించారు. బ్యాంక్ లలో అనుమానిత లావాదేవీలు, గూగుల్ పే, యు.పి.ఐ, ఫోన్ పే ద్వారా మల్టిపుల్ ట్రాన్సాక్షన్ లపై బ్యాంక్ అధికారులు పరిశీలించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ఆదేశించారు. బస్ స్టాండ్, రైల్వే ల ద్వారా డబ్బు, మద్యం రవాణా పై కూడా నిఘా ఉంచాలన్నారు. క్యూ అర్ కోడ్, కూ పన్స్ ద్వారా చెల్లింపులు పై కూడా దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ జి.రవి నాయక్ మాట్లాడుతూ ఎన్నికలలో వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అధికారులు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పనిచేయాలని ఆయన సూచించారు.

# జాతీయం అంతర్జాతీయం



# కాంగ్రెస్‌పై భాజపా వివాదాస్పద పోస్టు.. జేపీ నడ్డాకు సమన్లు

బెంగళూరు మే 08 (జనం సాక్షి):
కాంగ్రెస్‌ను విమర్శిస్తూ చేసిన ఒక సోషల్ మీడియా పోస్టుపై భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయకు కర్ణాటక పోలీసులు సమన్లు ఇచ్చారు. అలాగే బెంగళూరులోని హై గ్రౌండ్స్ పోలీస్‌స్టేషన్‌లో వారిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ సమన్లలో భాగంగా వారు హాజరయ్యేందుకు అధికారులు వారం రోజుల సమయం ఇచ్చారు. ముస్లిం ఓటుబ్యాంకు కోసం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, బడుగువర్గాల రిజర్వేషన్లు గుంజుకునేలా రాజ్యాంగాన్ని మార్చాలన్నది కాంగ్రెస్, దాని మిత్రపక్షాల విధానమని ప్రధాని మోదీ సహా భాజపా నేతలు విమర్శలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఆ మాటలు ప్రతిబింబించేలా ఒక వీడియోను భాజపా కర్ణాటక యూనిట్ ఎక్స్ ఖాతాలో పోస్టు చేసింది. ఆ వీడియోను కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. ఆ పోస్టును వెంటనే తొలగించాలని కర్ణాటక చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఆదేశాలు ఇచ్చారు. దానిని తొలగించాలంటూ మంగళవారం ఎక్స్‌కు నోటీసులు కూడా ఇచ్చారు. ఇదిలాఉంటే.. కొద్దిరోజుల క్రితం మోదీ మాట్లాడుతూ..‘’‘కర్ణాటకలో కాంగ్రెస్ అనేకమంది ముస్లింలను అక్రమంగా ఓబీసీ జాబితాలో చేర్చింది. దేశ వనరులు తొలుత ముస్లింలకే చెందుతాయని కాంగ్రెస్ ప్రకటిస్తుంటే.. వాటిపై పేద ప్రజలకే మొదటి హక్కు ఉందని నేను చెబుతున్నా. మతపరంగా ఎటువంటి వివక్ష లేకుండా 80 కోట్ల మందికి భాజపా ప్రభుత్వం ఉచితంగా రేషన్ అందించింది. ప్రజల భవిష్యత్తుతో ఆడుకుంటూ.. ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని కాంగ్రెస్ ఆటలు ఆడుతోంది. వాళ్లు అధికారంలోకి వస్తే ‘వారసత్వ పన్ను’ పేరుతో ప్రజల నుంచి సగానికి పైగా ఆస్తిని దోచుకుంటుంది” అని విమర్శించిన సంగతి తెలిసిందే.

# మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన
# కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పండి

- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టతోనే తెలంగాణ అభివృద్ధి
- ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ
- తనను గెలిపిస్తే ప్రశ్నించే గొంతుకనవుతా.. కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్..







**సుల్తానాబాద్,మే 08 (జనంసాక్షి) :**
గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, అసత్యపు వాగ్దానాలతో ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి బి ఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీనియర్ నేత కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. బుధవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక నరహరి కల్యాణ మండపంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి కొప్పుల ఈశ్వర్ హాజరై మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపెడితే అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్ పై లేనిపోని అసత్యపు ఆరోపణలు మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారని స్పష్టం చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టులో పెద్ద అవినీతి జరిగిందని ఆరోపణలు చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీపై ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని ప్రతి బి ఆర్ఎస్ నాయకుడు కార్యకర్త ఈ నాలుగు రోజులు గడపగడపకు వెళ్లి ప్రచారం చేయాలని కొప్పుల ఈశ్వర్ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు వికలాంగులకు వితంతువులకు గౌడ పద్మశాలి ముదిరాజ్ అన్ని వర్గాలకు న్యాయం చేయాలని ఎన్నో సంక్షేమ పథకాలు పింఛన్లు అమలు చేసి చూపెట్టారని, రైతులకు 24 గంటల కరెంటును ఉచితంగా అందజేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని అన్నారు. భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నింపిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనను చూసి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తును గెలిపించాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని, కెసిఆర్ స్ఫూర్తితోనే పెద్దపల్లి పార్లమెంటును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపెడతానని కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఆచరణకు అమలు కానీ హామీలను ఇస్తూ తిరిగి ప్రజలను మాయమాటలతో మోసం చేయాలని చూస్తున్నారని ప్రజలందరూ గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని, నేటి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను గుర్తించాలని కోరారు. ఆరు గ్యారంటీ పథకాలు ఇప్పుడు కాదు కదా ఇంకా సంవత్సరమైనా అమలు కావని అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న బి ఆర్ఎస్ పార్టీని గుర్తించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొప్పుల ఈశ్వర్ అభివృద్ధి చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించే బాధ్యత కార్యకర్త నుండి నాయకుని వరకు తీసుకొని కృషి చేయాలని సూచించారు. ప్రతి కార్యకర్త సైనికుడు వలె పని చేస్తేనే గెలుపు సాధ్యం అవుతుందని బాలాజీ రావు పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ మాజీ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పాల రామారావు, బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి తదితరులు మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని రానున్న రోజులు మనవేనని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మోసపూరితమైనవని ప్రజలు గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల కన్వీనర్లు బోయిని రాజ మల్లయ్య, దీకొండ భూమేష్, గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ యువనేత జూపల్లి సందీప్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, యువ నేత పురం రమణ, బి ఆర్ఎస్ యువత మండల అధ్యక్షులు గుడు గుల సతీష్, మైలారం నారాయణ, కొయ్యడ అరుణ్, మొల్గూరి అంజయ్య గౌడ్, మైనార్టీ నేతలు కో ఆప్షన్ సభ్యులు సాజిత్, మీడియా సెల్ మండల నాయకులు రఫిక్, మైనార్టీ యూత్ మండల అధ్యక్షులు వహీద్, గొట్టం మహేష్, కౌన్సిలర్ గొట్టం లక్ష్మి, యువ నాయకులు కన వెన సతీష్, సర్వర్, కర్రె కుమార్, ఎంపీటీసీ సభ్యులు శీలం శంకర్, గట్టు శ్రీనివాస్, ఎర్రం విజయ రమణారెడ్డి, పొన్నాల అనిత, కౌన్సిలర్ రేవల్లి తిరుపతి, గుర్రాల శ్రీనివాస్, కూకట్ల గోపి, అనుమాల అరుణ బాపురావు, మహిళా నాయకురాలు కల్లేపల్లి రజని, వివరం నేనీ శ్రీనివాసరావు, పాపని సురేష్, పోచంపల్లి వెంకటస్వామి, వేయికళ్ల నరేందర్, ఇరుగురాల తిరుపతి, తిప్పారపు దయాకర్, తో పాటు మండలంలోని అన్ని గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే
## ఉపాధి హామీ కూలీ పెంచుతాం

ఉపాధి హామీ పథకాన్ని తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ
హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్చార్జ్
ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం
మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి



**వీణవంక మే 8 (జనంసాక్షి):**
వీణవంక ఉపాధి హామీ పథకాన్ని తెచ్చిందే కాంగ్రెస్ పార్టీయేనని మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సుమారు 400 మంది ఉపాధి హామీ కూలీలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్ద పీట రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేస్తున్నారు. కేంద్రంలో గతంలో కాంగ్రెస్ హయాంలోనే ఎన్ఆర్ఈజీఎస్ లాంటి పథకాన్ని అమల్లోకి తెచ్చామని తెలిపారు. బీజేపీ. బిఆర్ఎస్ పార్టీలు కలసి 10 ఏళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలకు నాలుగు పథకాలు అమలు పరచిన విధానాన్ని ఉపాధి హామీ కూలీలకు వివరించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ఉపాధి హామీ కూలీ ను కాంగ్రెస్ పార్టీ పెంచుతుందని వారన్నారు. ఎండలు విపరీతంగా ఉన్నందున తగు జాగ్రత్తలు పాటిస్తూ పనులు సకాలంలో ముగించుకోవాలని సూచించారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని నాడు ఇందిరమ్మ రాజ్యం నుండి నేడు రేవంత్ రెడ్డి ప్రజా పాలన వరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముందుకు దూసుకుపోతున్నారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిశాల రాజేందర్రావును భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం ...రాష్ట్ర రవాణా శాఖ.బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు మల్లారెడ్డిపల్లిలో గ్రామంలో మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో 56వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎండి సాహెబ్ హుస్సేన్. నల్ల కొండల రెడ్డి. దూలం సమ్మయ్య. పల్లెర్ల కిరణ్. నిమ్మల సమ్మయ్య. జగన్ రెడ్డి. మోహన్ రెడ్డి బిక్షపతి. నల్ల కొండాల్ రెడ్డి. తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిఫా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్



**కరీంనగర్ బ్యూరో, మే 08 (జనంసాక్షి) :**
నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరమ్ ఆఫ్ ఆర్టిస్ట్స్ , యాక్టివిటీస్ (నిఫా) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కరీంనగర్ పట్టణం ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ నియామకం జరిగింది. ఢిల్లీలో జరిగిన నిఫా జాతీయ కార్యవర్గ సమావేశంలో కోలగని శ్రీనివాస్ ను తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా కొలగానీ శ్రీనివాస్ మాట్లాడుతూ... పలు స్వచ్ఛంద సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న నిఫా ఆర్గనైజేషన్ లో భాగస్వామినైనందుకు సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతను అప్పగించిన నీఫా జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నీఫా ఆధ్వర్యంలో స్వచ్ఛంద , సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడానికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నీఫా జాతీయ కార్యవర్గ సమావేశాలు అనంతరం కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ రాష్ట్రపతి భవన్ ను సందర్శించారు.

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కు
## ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు..



**సుల్తానాబాద్, 08(జనంసాక్షి) :**
ఎమ్మెల్సీగా నూతనంగా ఎన్నికైన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ బుధవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లికి వెళ్తుండగా సుల్తానాబాద్ పూసాల చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నేతలు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కు ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, దన్ నాయక్ దామోదర్ రావు, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, నాయకులు చింతల రాజు, నోముల శ్రీనివాస్ రెడ్డి, పహీం, రఫీక్, అమీర్ శెట్టి రాజలింగం, నన్ను, గాదాసు రవి, బిరుదు కృష్ణ, కుమార్ కిషోర్, ఆరేపల్లి కిరణ్, తొర్రి కొండ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలతో కలిసి ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటు అభ్యర్థించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి,మే 08 (జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలంలోని మూలసాల, బొజ్జన్నపేట గ్రామాలల్లో బుధవారం మహాత్మ గాంధీ ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ని బలపరుస్తూ మే 13 వ తేదీన జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతి గుర్తుకు ఓటు వేసి గడ్డం వంశీ కృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో
## ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు..

**కరీంనగర్ బ్యూరో, మే 08 (జనంసాక్షి) :**
రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పొన్నం చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో వెలిచాల రాజేందర్ రావు తన అనుచరులతో వెళ్లి పుష్పగుచ్ఛము అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఇంకా మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఈ సందర్భంగా రాజేందర్ రావు ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి మంత్రికి తినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన దాన్యాన్ని పరిశీలించిన పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల , మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి,మే 08 (జనంసాక్షి) :**
కాంగ్రెస్ పాలనలో సాగు నీళ్లందక పంట పొలాలు ఎండిపోయాయి మిగిలిన ఆ కాస్త పంట రాత్రి కురిసిన వర్షానికి తడిసి ముద్దయి రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మరియు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, పెద్దపల్లి మండలం పెద్దబొంకూరు ఐకెపి సెంటర్ లో తడిసిన ధాన్యాన్ని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు, బీఆర్ఎస్ పాలనలో రైతులు చాలా సంతోషంగా ఉన్నారని, కానీ కాంగ్రెస్ పాలనలో సాగు నీళ్ళు ఇవ్వక సగం పంట పొలాలు ఎండీ పోయాయన్నారు. మిగిలిన ఆ కాస్త ధాన్యం నిన్న కురిసిన అకాల వర్షానికి తడిసిపోయిందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు దుఖం తో అవేదనతో ఉన్నారన్నారు.రైతు బంధు ఇవ్వక, సాగు నీళ్ళు కూడా ఇవ్వక, కరెంట్ ఇవ్వక రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అరిగోస పెట్టిందని చివరకు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యాన్ని వారం రోజులుగా కొనుగోలు చేయకపోతే వర్షానికి పూర్తిగా తడిసిపోయింది. దీనికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమే అని వెంటనే నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతి - శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, వైస్ ఎంపీపీ రాజయ్య, సలెంద్ర రాములు,ధర్మపురి,మాజీ సర్పంచ్ కారుపాకల సంపత్,గ్రామ శాఖ అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్, మామిడి నవీన్ కుమార్, కారుపాకల లక్ష్మీరాజం, భూర్ల రవి, బొడ్డుపల్లి రాజేశం,ఉండింటీ పోచమల్లు, తగరం అనిల్, కల్వల తిరుపతి గౌడ్, మిట్టపల్లి నరేష్, కల్వల రాకేష్, అంజన్న, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు వికలాంగుల సంఘాల జెఏసి మద్దతు




పెద్దపల్లి,మే 08(జనంసాక్షి) :
ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతు తెలుపుతున్నట్లు తెలంగాణ వికలాంగుల సంఘాల జెఏసి రాష్ట్ర కన్వీనర్ డా. నారా నాగేశ్వర్ రావు తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో బుధవారం మీడియా సమావేశంలో ఫ్రెండ్లీ ఎన్విరాన్ మెంట్ ఫర్ ది డిసెబుల్డ్ ప్రధాన కార్యదర్శి చెరుకు నాగభూషణం, అఖిల భారత దివ్యాంగుల ఐక్య వేదిక అధ్యక్షులు పల్లెబోయిన సుధాకర్ వర్మ లతో కలసి మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని దివ్యాంగులు పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ గెలుపుకు కృషి చేయాలని కోరారు. దివ్యాంగుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆపార్టీ అభ్యర్థుల గెలుపుకు రాష్ట్రంలోని దివ్యాంగులు పని చేయాలని పిలుపునిచ్చారు.


# కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే రైస్ మిల్లులకు తరలించాలి

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్
- సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, సుగ్లాంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**సుల్తానాబాద్,మే 08(జనంసాక్షి) :**
కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు సత్వరమే తరలించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, సుగ్లాంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోత లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంరక్షించుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, టార్పాలిన్లను సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ధాన్యాన్ని శుభ్రపర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్ లను వినియోగించు కోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## పోస్టర్ అతికిస్తున్న చక్రధర్ రెడ్డి



**ముస్తాబాద్ మే 8 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తూ, అనంతరం కాంగ్రెస్ పార్టీ పోస్టర్ అతికిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేంద్ర రావు గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుల గా పనిచేసి చేతి గుర్తుకు ఓటేయాలని ప్రచారం నిర్వహించారు.

# డిఆర్‌సి బృందాలు బాధ్యతతో విధులు నిర్వర్తించాలి

## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

**హైదరాబాద్ సిటీ, మే 08(జనం సాక్షి):**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో పని చేసే సంబంధిత డిఆర్‌సి బృందాలు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జూబ్లీహిల్స్‌లోని కొమరం భీమ్ ఆదివాసి భవన్‌లో డిఆర్‌సి బృందాల అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేం ద్రా ల అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, పరిశీలించాల్సిన విషయాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ..గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని డిఆర్‌సి కేంద్రాలలో ఎలాంటి సమస్యలు లేకుండా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సాఫీగా జరిగేలా చూసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ టీం అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు అందించాల్సిన పోలింగ్ మెటీరియల్ బ్యాగ్‌ను చెక్ లిస్ట్‌తో సహా ముందుగా సిద్ధం చేసుకోవాలన్నారు.

### పోలింగ్ సిబ్బందికి నాణ్యమైన రుచికరమైన ఫుడ్ అందించాలి



డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల సిబ్బందికి కౌంటర్లు ఏ విధంగా ఉండాలన్న దానిపై పూర్తి అవగాహన కల్పించాలని, ఆయా అధికారులు ఇచ్చిన సూచనలు విధిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈవీఎంలు, పోల్ మెటీరియల్ ను డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి బస్సులోకి, అదేవిధంగా పోలింగ్ పూర్తయిన పిమ్మట వచ్చిన బస్సు నుండి రిసెప్షన్ కేంద్రం లోకి తీసుకురావడానికి అవసరమైనంత మంది కూలీలను ఏర్పాటు చేయాలని ఏఆర్ఓలకు సూచించారు. రిసెప్షన్ కౌంటర్ ఇన్చార్జి మెటీరియల్, డాక్యుమెంట్స్ కు సంబంధించిన అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని, పోలింగ్ సిబ్బందికి నాణ్యమైన రుచికరమైన ఫుడ్ అందించాలని సూచించారు.

### ఈవీఎం, పోలింగ్ మెటీరియల్ వాహనాలు ఎస్కార్ట్‌తో బయలుదేరాలి

పోలింగ్ బూత్‌లకు పంపడానికి అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బంది ఈవీఎం, పోలింగ్ మెటీరియల్ వాహనాలు ఎస్కార్ట్‌తో బయలుదేరాలని స్పష్టం చేశారు. పోలింగ్ బృందాలకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బందికి భోజనం సరఫరా చేయడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని, సెగ్మెంట్ వారీగా ఆయా ఏఆర్ఓలు ఫుడ్ యాక్షన్ ప్లాన్ కోసం ముందస్తు అన్ని విధాలా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, సిఈఓ మధుకర్ నాయక్, జిల్లా ఎన్నికల శిక్షణ తరగతుల నోడల్ అధికారి, అడిషనల్ కమిషనర్ (యుబిడి) సునంద, జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, హైదరాబాద్ డిఆర్ఓ వెంకటాచారి, ఏఆర్ఓలు, సెక్టార్ అధికారులు, ఇంజనీర్లు, ఏఎల్ఎంటిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం పొడిగింపు

## సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు

**తాండూరు మే 8(జనం సాక్షి)**




ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం పొడిగిస్తున్నట్లు సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికలలో ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం నేటితో ముగిసినందున, ఎలక్షన్ కమిషన్ తేదీని మరో రెండు రోజులు అనగా మే 10 వరకు పొడిగించడం జరిగిందన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ -1లో ఓట రు ఫెసిలిటేషన్ కేంద్రం యందు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సీసీ కెమెరాలు పోలింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో 4 పోలింగ్ కేంద్రాలు అందుబాటులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



# కారు దిగిన ఐదుగురు కౌన్సిలర్

**శంషాబాద్, మే 8 (జనం సాక్షి)**
6 గ్యారెంటీలకు ఆకర్షితులై కారు దిగి, కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఐదుగురు కౌన్సిలర్లు. శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సంజీవ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఐదుగురు కౌన్సిలర్లు కారును వీడి చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శంషాబాద్ మున్సిపాలిటీ నుంచి ఐదుగురు కౌన్సిలర్లు బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్, స్రవంతి శ్రీకాంత్ రెడ్డి, బద్రి నాయక్, మక్కారి శ్రీకాంత్ యాదవ్, మస్రరత్ జాన్ తాజ్ బాబా ఐదుగురు కౌన్సిలర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కౌన్సిలర్లు తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులమై బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు 6 గ్యారంటీలతో ఎంతో మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు సామాన్యునికి అందుబాటులో ఉంటాయన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీ రంజిత్ రెడ్డి గతంలో ఎంపీగా ఉండి శంషాబద్ మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడ్డారన్నారు. శంషాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు ఇచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీ రంజిత్ రెడ్డిని గెలిపించుకునే బాధ్యత తమపై ఉందన్నారు. ప్రజలతో మమేకమై ఆరు గ్యారెంటీలను ప్రజల వద్దకు తీసుకెళ్లి వారి మద్దతు కోరి భారీ మెజార్టీతో చేవెళ్ల ఎంపీగా మరోసారి రంజిత్ రెడ్డిని గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అమృత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పవన్ కుమార్ గౌడ్, శ్రీధర్ యాదవ్, అంకిత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న గృహాలను సర్వే చేసి నివేదిక ఇవ్వాలి

## నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సెల్లార్‌లను గుర్తించాలి

## కమిషనర్ రోనాల్డ్ రోస్

**హైదరాబాద్ సిటీ, మే 08(జనం సాక్షి):**
శిథిలావస్థలో ఉన్న గృహాలను సర్వే చేసి నివేదిక ఇవ్వాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ టౌన్ ప్లానింగ్ అధికారులను అదేశించారు. బుధవారం కమిషనర్ టౌన్ ప్లానింగ్ సిసిపితో కలిసి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులతో మాన్సూన్ ప్రిఫరెడ్నెస్‌పై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ..నగరంలో వర్షాలకారణంగా ఎలాంటి ప్రమాద సంఘటనలు జరగకుండా ఉండేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను అదేశించారు. సర్కిల్ వారిగా శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలను గుర్తించాలని వాటి విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సెల్లార్‌లను గుర్తించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.శిథిలావస్థకు చేరిన నిర్మాణాలు, ప్రహరీ గోడలు, సెల్లార్‌ల తవ్వకం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకునేలా సంబంధిత నిర్మాణదారులకు సూచించాలని, అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలం అయితే వారే భాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. తమ తమ సర్కిళ్ల పరిధిలో ప్రమాదాలు జరగకుండా తీసుకున్న చర్యలతో పాటు శిథిలావస్థకు చేరిన నిర్మాణాల పట్ల పూర్తి నివేదికను ఈ నెల 18వ తేదీ లోగా అందజేయాలని, గత సంవత్సరంలో గుర్తించి, తీసుకున్న చర్యలు, ఈ సంవత్సరం లో గుర్తించి తీసుకోబోయే ముందస్తు చర్యలపై పూర్తి నివేదిక అందజేయాలని, ఈ విషయంలో సిసిపి తగు చర్యలు తీసుకోవాలి కమిషనర్ ఆదేశించారు.



# బిజెపి రిజర్వేషన్లు రద్దు చేసే కుట్ర చేస్తోంది

- 10ఏళ్ల బిజేపి పాలనలో నల్లచట్టాలతో రైతుల నడ్డివిరిచారు
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు మే 8 (జనంసాక్షి)**
బిజెపి రిజర్వేషన్లు రద్దు చేసే కుట్ర చేస్తుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.గిరిజన ఆదివాసీ కాంగ్రెస్ చేవేళ్లపార్లమేంట్ తాండూరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశం. బుధవారం పట్టణంలోని హిమాలయ హెూటల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర గిరిజన ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బెల్యా నాయక్‌తో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లుగా బిజెపి బిఆర్ఎస్ పార్టీలు గిరిజన సోదరులకు చేసింది శూన్యమని అన్నారు.కాంగ్రెస్ హయాంలో నే గిరిజనుకు మేలు జరిగిందన్నారు. 10ఎళ్ల బిజేపి పాలనలో నల్లచట్టాలతో రైతుల నడ్డివిరిచారు.గ్రామ పంచాయతీలుగా గిరిజన తండాలను మార్చిన అక్కడ చేసింది ఏమి లేదని కనీస వసతులు కూడా కల్పించలేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గంలో ఉన్న ప్రతి తండా నుంచి కాంగ్రెస్ పార్టీకి గిరిజన సోదరులు మద్దుతుగా ఉండండి వచ్చే ఐదేళ్లలో ప్రతి గిరిజన తండా కు కనీస సౌకర్యాలు త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, రోడ్, బస్సు సౌకర్యలతో పాటు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ గిరిజన ఆదివాసీ ఇంచార్జ్ గణేష్ రాథోడ్,పెద్దేముల్ జడ్పీటిసి ధారసింగ్, బాబు సింగ్ ఎంపిటిసి, మహిళ నాయకులు సుమిత్ర, కరణం పురుషోత్తం రావు, సురేందర్, లింగా నాయక్, రాంజీరాథోడ్, సిద్రాల శ్రీనివాస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనివాస్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తడిసిన వడ్లను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే

- బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ రైతులను మోసం చేస్తుంది..
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేవు
- క్వింటాల్‌కు 5 కిలోలు కోత
- సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు
- రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 08 (జనం సాక్షి)**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం మాదారం, ఎదులబాద్ గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ధాన్యం బస్తాలు తడిసినా విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి బుధవారం రైతులను పరామర్శించారు. రైతులతో కలిసి ఎక్కడ నష్టం జరిగిందో, దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి వైఎస్ఆర్ మాట్లాడుతూ..రైతులు నెల రోజులుగా వడ్లను ఎండబెట్టి, ఎప్పుడు కొంటారని ఎదురు చూస్తున్నారని, గత వారం రోజుల క్రితం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులు రైతులను పట్టించుకోవడంలేదని,1600 రూపాయలకు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందని, రైతు బాధపడుతున్నారని దీనికి అంతా కారణం వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రం వాళ్ళు ఇక్కడికి వచ్చి, రైతుల గోడు వినాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలకు రైతులంటే గౌరవం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు మొదటి స్థానంలోకి వెళ్తుంది, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం మా వంతు సహాయ సహకారాలు రైతుకు ఎప్పుడు ఉంటాయని, రైతును బాధపెట్టిన ప్రభుత్వం మనుగడ లేకుండా పోయాయని. సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని తెలియజేశారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై నిరసన ఉధృతం చేస్తామని, ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి రైతులకు న్యాయం చేయాలని వైయస్సార్ డిమాండ్ చేశారు.

# నేనూ హిందువునే..మత రాజకీయం వద్దు



- ఏం అభివృద్ధి చెస్తావో చెప్పు..వట్టి మాటలు ఎందుకు?
- కొండా విశ్వేశ్వర్ రెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్ రెడ్డి సవాల్

**హైదరాబాద్ మే 08 (జనం సాక్షి):**
తాను నిఖార్సైన హిందువునని..మతం వ్యక్తిగత విశ్వాసమని..రాజకీయాల్లో దాన్ని తీసుకురావడం సరికాదని కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్‌రెడ్డి స్పష్టం చేశారు. తన రాజకీయ ప్రత్యర్థి ఏం అభివృద్ధి చేశారో చెప్పకుండా..ఏం అభివృద్ధి చేస్తానో చెప్పకుండా..వట్టి మాటలు చెబుతున్నారని విమర్శించారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజల బాధలపై మాట్లాడకుండా.. భావోద్వేగ అంశాలపై మాత్రమే మాట్లాడుతున్నారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రంజిత్ రెడ్డి బుధవారం శేరిలింగంపల్లి, వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా క్యాడర్‌ను ఉద్దేశించి... రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. తాను చేవెళ్ళ ప్రజలకు మంచి చేశానని, మళ్ళీ గెలుస్తనంటూ విశ్వాసం వ్యక్తం చేశారు. తన ప్రత్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈ ప్రాంతం ప్రగతి మరచి లోకల్.. నాన్ లోకల్ అంటూ భావోద్వేగ రాజకీయం లేదా మతోన్మాద ఉద్వేగంతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. తాను 40 ఏండ్లుగా ఇక్కడే ఉంటున్నానని... తనను నాన్ లోకల్ అనడం ఏంటని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రజల ద్వారా ఓట్లను దండుకునేందుకు రకరకాల కుట్రలు చేస్తున్న బిజెపి నాయకులకు ప్రజలు బుద్ధి చెబుతారని పేర్కొన్నాఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతం పేరిట లోక్ సభ ఎన్నికలలో ప్రజలను రెచ్చగొడుతున్నారని అదే వారికి ఆనవాయితీగా మారిందని వారు మండిపడ్డారు. తాను ఈ ప్రాంతానికి చెందిన వాడిని తనను గెలిపించండంటూ అభివృద్ధి చేసి చూపిస్తానంటూ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఇప్పుడు చెబుతున్నారని చెప్పారు. మరి ఆయన పదవిలో ఉన్నాన్నినాళ్ళు ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారో చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి నాన్ లోకల్ అనే అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించే విషపూరితమైన ఆరోపణలు కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బిజెపి గత పది సంవత్సరాలు ప్రభుత్వంలో ఉండి చేసింది ఏమీ లేదని వారు అన్నారు. ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం నుంచి అత్యధిక ఎంపీ సీట్లను గెలిపించి దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం కృషి చేయాలని ఆయన కోరారు.

# అకాల వర్షానికి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు పరిష్కరించాలి

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, మే 08 (జనం సాక్షి) :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో మంగళవారం సాయంత్రం భారీ అకాల వర్షం కురిసిందని, తద్వారా ప్రజా జీవితం అతలాకుతలమై ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డితో కలిసి శేరిలింగంపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పలు విషయాలను వెల్లడించారు. అకాలవర్షం మంగళవారం రాత్రి కురిసిన కారణంగా ముంపు ప్రాంతలలో కలిగే సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి, ప్రజలకు మనోధైర్యం కల్పించడానికి చందానగర్ డివిజన్ పరిధి దీప్తిశ్రీ నగర్ కాలనీలో ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతాల్లో కార్పొరేటర్, బిఆర్ఎస్ నాయకులతోకలిసి పరిశీలించడం జరిగిందన్నారు. సాయంత్రం కురిసిన భారీ వర్షం నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. వర్షకాలం దృష్ట్యా ముంపు ప్రాంతాలు మునిగిపోకుండా ముందస్తు చర్యలో భాగంగా అన్ని రక్షణ చర్యలు తీసుకోవాలని, మాన్ సున్, ఎమర్జెన్సీ టీమ్స్ లు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని అరికపూడి ఆదేశించారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడికి వెళ్లి పరిష్కరించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు. వర్షాకాలంలో నాలా పొంగి ప్రవహించడం ద్వారా ఇండ్లలోకి నీరు ప్రవహించి పరిసరాలు నీటమునిగిన పరిస్థితి విదితమేనని, దీనిని దృష్టిలో పెట్టుకొని మళ్లీ పునరావృతం కాకుండా పనులు చేపట్టాలని, నాలాలో పేరుకుపోయిన చెత్త, మట్టిని పూడిక తీతద్వారా తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 2 లక్షల రుణమాఫీ చేయకపోతే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రాజీనామా చేస్తారా..?



**తాండూరు మే 8(జనం సాక్షి )**
ఆగస్టు 15నాటికి రూ.2 లక్షల రైతులకు రుణమాఫి చేయకపోతే తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రాజీనామా చేస్తారాఅని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిసవాలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం తాండూరు మున్సిపల్ లోని 1,2,3,4,5,6,24,25 వార్డుల్లో రోడ్ షోలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆగస్టు 15 వరకు సీఎం రేవంత్ రుణమాఫీ చేయలేదని గ్రహించి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పందించడం లేదన్నారు. 6 గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ప్రజలకు జరిగిన అన్యాయంపై ప్రతి కారం తీర్చుకుంటారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి తాండూరు ప్రాంతానికి ఏమి చేశాడో చెప్పి ఓట్లు అడగాలన్నారు. బీజేపీ చెపితేనే మనం రాముడికి మొక్కుతామా, రాముడు అందరికి దేవుడే కదా అందరి మనిషి కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించుకుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆశీర్వదించండి..గెలిపించండి

- మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరి షకరిస్తా
- వనస్థలిపురంలో కాపు సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఈటల

**ఎల్బీనగర్, మే 8 (జనం సాక్షి)**
కులాలతో మతాలతో, పార్టీలతో ప్రాంతాలతో జెండాలతో సంబంధం లేకుండా భారత దేశంలో మళ్ళీ ప్రధానమంత్రిగా మోదీ ని చేయాలనేది ప్రజలందరి ఎజెండాఅని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అనేది యావత్ ప్రజల నినాదం వనస్థలిపురంలో కాపు సంఘం ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ఈటల రాజేందర్ పాల్గొన్న సామ రంగారెడ్డి, అంజి రావు, సంఘం ప్రతినిధులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ: ఓటును వృథా చేసుకోవద్దు. దేశంలో ప్రధాని మంత్రి అయ్యే మోదీకి వేయండి అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేస్తే ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తానని రేవంత్ రెడ్డి చెప్తున్నారు. ఆయన ప్రధాని అయ్యేది లేదు. ఈయన చేసేది లేదని ఆన్నారు. ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అనేది యావత్ ప్రజల నినాదం అని తెలిపారు. నేను మోడీ దగ్గరికి వెళ్లడానికి మధ్యవర్తి అవసరం లేదని రోడ్ షో నిర్వహించినప్పుడు మల్కాజ్గిరి ప్రజలు చూపించిన ప్రేమను చూసి మీరు గెలిచి రండి ప్రజలకు అవసరమైన అన్ని పనులు చేసి పెడతానని హామీ ఇచ్చారు. మూసి నది పక్కన ఇళ్ళ వాళ్ల బంగారం కూడా రంగు మారుతుందని చెప్తున్నారు. మూసి ప్రక్షాళన చేయించే బాధ్యత కూడా మేమే తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర జీతాలు ఇచ్చే డబ్బులు కూడా లేవని.అభివృద్ధి పనులు జరగాలంటే కేంద్ర సాయంతోనే సాధ్యం అన్నారు కాపుల సమస్యలు ఫై ప్రతేక ద్రుష్టి పెట్టి పరిషకారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నన్ను ఆశీర్వదించి గెలిపించండి. ఈ నియోజకవర్గంలో ఉన్న ప్రతి సమస్యను తీరుస్తానని హామీ ఇస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సామ రంగారెడ్డి కార్పొరేటర్ మొద్దూ లచ్చిరెడ్డి కాపు సంగం నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులకు హాజరు కాని 40 మంది పిఓ, ఏపిఓల సస్పెన్షన్

## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

**హైదరాబాద్ సిటీ, మే 08(జనం సాక్షి):**
ఎన్నికల విధులకు గైర్హాజరైన 40 మంది పిఓ, ఏపిఓలను సస్పెండ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పోలింగ్ విధుల నిర్వహణ డ్యూటీలు కేటాయించిన వివిధ శాఖలకు చెందిన 40 మంది పిఓ, ఏపిఓలు శిక్షణ తరగతులకు గైర్హాజరవడంతో పాటు ఎన్ని మార్లు ఎస్ఎంఎస్ పెట్టినా, రిమాండర్ చేసిన శిక్షణ తరగతులకు హాజరు కాలేదని తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం (ఆర్ పి యాక్ట్)1951 ఉల్లంఘన కింద వారందరినీ సస్పెండ్ చేసినట్లు డిఇఓ తెలిపారు. పిఓ, ఏపిఓలకు ఈ నెల 9,10 వ తేదీలలో మూడవ దశ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నందున అట్టి శిక్షణ తరగతులకు గైరాజరైనచో వారిపై కూడా ఇదే తరహా చర్యలు ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి హెచ్చరించారు.

# స్థానికుడిని ఆశీర్వదించి గెలిపించండి

- కాంగ్రెస్ బిజెపి అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు
- అన్ని వర్గాలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిచింది
- కేటీ రామారావు



**మల్కాజిగిరి,మే08(జనంసాక్షి) :** కాంగ్రెస్ బిజెపి పార్టీలు ముస్లిం మైనార్టీలను ఓట్ల కోసం వాడుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ మాత్రమే ముస్లిం మైనార్టీ సోదరులకు అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి.రామారావు పేర్కొన్నారు.బుధవారం మౌలాలి డివిజన్ లోని బంజారా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ముస్లిం మైనార్టీ మీటింగ్ కు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీ రామారావు మాట్లాడుతూ.కెసిఆర్ తెలంగాణ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించిందని తెలిపారు.రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందని అన్నారు.కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో ఎవరికైనా ఒక్క సంక్షేమ పథకము అందిందా అని ప్రజలను ప్రశ్నించారు. ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు కాకముందే కరెంటు కష్టాలు మొదలై త్రాగునీరు ఇబ్బందులు పడుతున్నామని అన్నారు.అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్నారని అటువంటి పార్టీలకు బుద్ధి చెప్పాలంటే ఓటు అనే ఆయుధం మీ చేతుల్లో ఉందని ప్రజల వెంటే ఉండి ప్రజా సంక్షేమం కోరే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. స్థానికుడైన అందరికీ అందుబాటులో ఉండే పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నీ గెలిపించాలని నమూనా బ్యాలెట్ లో నాలుగోవ వరుసలో కారు గుర్తుకు మీ యొక్క అమూల్యమైన ఓటును వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి,సబితా అనిల్ కిషోర్ గౌడ్,మేకల సునీత రాము యాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్ధం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య,జేఏసీ వెంకన్న, రాము యాదవ్, అమీనుద్దీన్, జీకే హనుమంతరావు,చిన్న యాదవ్, ఇబ్రహీం, ఉస్మాన్, ఖలీల్ భాయ్,ఉపేందర్ రెడ్డి,ఢిల్లీ పరమేష్,లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, మోసిన్, ఆతిక్ పాష,ఆరీఫ్, రెహమత్, చాంద్ పాషా, జావేద్, డైమండ్ షేక్, ముస్లిం సోదరులు మహిళలు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పదేళ్ల పాలన తెలంగాణకు శాపం

- రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసిన ఘనుడు
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



**కామారెడ్డి, మే 8 (జనంసాక్షి) :** కేసీఆర్ అవలంబించిన, అప్పులు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను ఏకం చేస్తామని కాంగ్రెస్ నేత, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ నుంచి కాంగ్రెస్ అత్యధిక పార్లమెంట్ సీట్లు గెల్చుకుంటుందని అన్నారు. బిఆర్ఎస్‌కు ఒక్కసీటు కూడా రాదన్నారు. ఆ పార్టీని ప్రజలు మర్చి పోయారని, అవితి వరకే గుర్తు పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. రాహుల్ ఆదేశాల మేరకు గ్రామాల్లోకి వెళ్లి ప్రతీ ఇంటిని, ప్రతీ పౌరుదుని కదిలిస్తున్నామని ఆయన చెప్పారు. గత పదేళ్ల కేసీఆర్ పాలన దారిద్రపు పాలనని షబ్బీర్ అభివర్ణించారు. తెలంగాణకు కాపలా కుక్కగా ఉంటానన్న కేసీఆర్ అధికారాన్ని అడ్డుపెట్టు కుని దోచుకున్నారని మండిపడ్డారు. ఎంపీ కవిత భర్త పై అనేక వేల కోట్ల అవినీతి ఆరోపణలు ఉన్నాయని మధుయాష్కీ చెప్పారు. కవిత లిక్కర్ కేసుపై ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. కవిత,ఆమె భర్త పేరుపై ఉన్న ఆస్తులు ఎంతని ప్రశ్నించారు. అలాగే కవిత అపార్ట్ మెంట్ నుంచి కోట్ల విలువ చేసే విల్లాలోకి ఎలా మారారని ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్ ఇందుకు నిదర్శనమని అన్నారు. ఏ వ్యాపారాలు చేయకుండా ఇన్ని ఆస్తులు ఎలా సంపాదించారో కేసీఆర్ కూతురు కవిత చెప్పాలని డిమాండ్ చేశారు. మియాపూర్ భూ కుంభకోణం బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారని, దాని వెనకాల కేసీఆర్ అండ్ ఫ్యామిలీ ఉండొచ్చని మధుయాష్కీ ఆరోపించారు. మతం పేరుతో ప్రధాని మోడీ దేశాన్ని విభజిస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు ఔటర్, పేపర్ లీకేజీ అవినీతి కుంభకోణం పై కేసీఆర్ చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ కుంభకోణంపై కేటీఆర్ ఎందుకు నైతిక బాధ్యత వహించలేదని విమర్శించారు. ఎంతమంది తెలంగాణ యువతకు ఉద్యోగాలు వచ్చాయో కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు.

## మతాలు విభజిస్తాయి తప్ప సంఘటితపరచవు

- బండి సంజయ్ కలలుగంటున్న మత రాజ్యం దేశానికి ప్రమాదకరం
- ఇండియా కూటమి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర



**కరీంనగర్, మే 8 (జనంసాక్షి) :** మతాలు విభజిస్తాయే తప్ప, సంఘటిత పరచవని, కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కలలుగంటున్న మత రాజ్యం దేశానికి ప్రమాదకరమని, ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శివలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపును కాంక్షిస్తూ బస్టాండ్ కూడలి, చౌరస్తా ప్రాంతాల్లో ఓటర్లకు కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలు మాట్లాడుతూ మనువాదమనే విష వృక్షానికి వేళ్లు భూమిలో ఉంటాయని, ఆ వేళ్లు ఆరెస్సెస్ అయితే పైకి కనిపించే మొక్క బీజేపీ అని వారు విమర్శించారు. 13న జరగనున్న ఎన్నికల్లో బండి సంజయ్‌ను తుక్కుగా ఓడించాలని ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడే ఏఐవైఎఫ్ యువజన సంఘంగా తాము కరీంనగర్ పార్లమెంట్ ఓటర్లకు పిలుపుని స్తున్నట్లు వారు ప్రకటించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో మతోన్మాదం హెచ్చు మీరిందని, ఈ విధానాలు దేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయని, బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కాషాయ భావజాల విధానాలను పోకడలను ప్రజలపై రుద్దడానికి తీవ్ర దుష్ట ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ చర్యలు శాస్త్రీయ దృక్పథం కలిగిన భారత పౌరులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో కూడా బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని అదేవిధంగా రాజ్యాంగాన్ని కాపాడాలని వారు ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సదాశివ, రాజ్ కుమార్, వెంకటేష్, చంచల మురళి, భాస్కర్, సంతోష్, జీవన్,కిరణ్ పాల్గొన్నారు.

## ఈసారి 400 సాధిస్తాం

- దేశం కోసం, ధర్మం కోసం మోదీ ఎనలేని కృషి
- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే పాకిస్తాన్‌కు వేసినట్లే
- ఆరు గ్యారెంటీ లు అమలులో కాంగ్రెస్ విఫలం
- అమరావతి ఎంపీ నవనీత్ కౌర్

**సంగారెడ్డి,ప్రతినిధి, మే 8(జనంసాక్షి) :** తెలంగాణలో మెజారిటీ స్థానాలు సాధించే లక్ష్యంతో బీజేపీ ప్రయత్నాలు చేస్తోంది. గత ఎన్నికల్లో నాలుగు పార్లమెంట్ సీట్లు సాధించిన కాషాయ పార్టీ, ఈ సారి తెలంగాణలో 17 సీట్లకు గానూ డబుల్ డిజిట్ సీట్లను సాధించాలనుకుంటోంది. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖ బీజేపీ నేతల్ని రంగంలోకి దించుతోంది. ఇప్పటికే ప్రముక బీజేపీ నేత, తమిళనాడు చీఫ్ అన్నామలై తెలంగాణలో ప్రచారం చేస్తున్నారు. తాజాగా తెలుగు వారికి సుపరిచితమైన, టాలీవుడ్ ఒకప్పటి హీరోయిన్, ప్రస్తుతం బీజేపీ పార్టీలో ఉన్న నవనీత్ కౌర్ బీజేపీ తరుపున ప్రచారం చేస్తున్నారు.జహీరాబాద్ బీజేపీ అభ్యర్థి బీబీ పాటిలి కి మద్దతుగా ఆమె ప్రచారం నిర్వహించారు. నవనిత్ కౌర్ రాణా మాట్లాడుతూ..అందరికి నమస్కారం తనకు తెలుగు ప్రజలు అంటే ఇష్టం అని, తెలంగాణ, ఆంధ్ర వాళ్ళ అందరికి కృతజ్ఞతలు తెలిపారు.బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ బటన్ నంబర్ కూడా విక్టరీ ఉంది అని పేర్కొన్నారు. ఆమె బీజేపీ తరుపున ప్రచారం చేస్తూ, బీబీ పాటిల్ని గెలిపించాలని ప్రజల్ని కోరారు.

**కాంగ్రెస్ కు ఓటు వేస్తే పాకిస్థాన్ కు వేసినట్లే..**

కాంగ్రెస్ కు ఓటు వేస్తే పాకిస్తాన్ కు వేసినట్లే అని, అందరికి సరైన సమాధానం చెప్పే వ్యక్తి మోదీ అని చెప్పారు.పాకిస్థాన్ ను గెలవనివ్వం అని, రాజ్యాంగాన్ని కాపాడే వ్యక్తి మోడీ నే అని తెలిపారు.మోదీ గ్యారెంటీ పై ప్రజల్లో విశ్వాసం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లు అమలులో విఫలం అయ్యిందని స్పష్టం చేశారు. బిబి పాటిల్ గెలిస్తే రైల్వే స్టేషన్, గృహాలు, ఉద్యోగాలు తదితర సమస్యలు తీరుతాయని, 5 లక్షల ఓట్లు మెజార్టీతో బిబి పాటిల్ ను గెలిపించాలని కోరారు. దేశం కోసం, ధర్మం కోసం మోడీ ఎనలేని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.



**ఈ సారి బీజేపీ 400 స్థానాల్లో గెలుస్తాం**

ఈ సారి బీజేపీ 400 స్థానాల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నాలువందల స్థానాల్లో జహీరాబాద్ కూడా ఒకటని ఆమె చెప్పారు. కాంగ్రెస్కి ఓటేయడం అంటే పాకిస్తాన్కి ఓటేయడమని, దాన్ని ఎదురించేందుకే తాను వచ్చానని చెప్పారు. లాలూ ప్రసాద్ యాదవ్ లాంటి వారు మాత్రమే రాజ్యాంగాన్ని రద్దు చేయాలని అంటారని దుయ్యబట్టారు. గిరిజన మహిళని రాష్ట్రపతి చేసిన క్రెడిట్ బీజేపీకే దక్కుతుందని ఆమె చెప్పారు. ఎస్సీ, ఎస్టీలను గౌరవించే వారు ఎవరైనా ఉన్నారంటే అది ప్రధాని నరేంద్రమోడీ అని అన్నారు. గత ఐదేళ్లలో బీబీ పాటిల్ తన నియోజకవర్గంలో పనిచేయడం తాను చూశానని అన్నారు.

## మల్కాజ్‌గిరి గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరడం పక్కా

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల శ్రీనివాస్ గుప్త



**హైదరాబాద్, మే 8 (జనంసాక్షి) :** మల్కాజ్ గిరి గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరడం పక్క అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ లో రాజీవ్ స్వగృహ బీ బ్లాక్‌లో ఏ, బీ, సీ బ్లాక్స్‌లో గ్రేటర్ కమ్యూనిటీ లో 500 మందితో మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డితో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13 న అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి అని చేతి గుర్తు మీద ఓటు వేసి మల్కాజ్ గిరి ఎంపీ గా ఆడబిడ్డ పట్నం సునీత మహేందర్ గారిని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. అదే విధంగా 6 గ్యారంటీలను తప్పక నెరవేరుస్తామని 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ మరియు మహిళలకు ఫ్రీ బస్ అదే విధంగా 200 యూనిట్ల వరకు ఫ్రీ విద్యుత్ 10 లక్షల ఆరోగ్య భీమా అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ రోడ్డు అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, రామ్ మోహన్ గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరేశ్, క్రాంతి ప్రగతి, చిరంజీవి, కృపాకర్ రెడ్డి, సీ బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, పుష్పలత,నాగోల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఉగ్రవాద సంస్థల మద్దతు

- అధికారంలోకి వస్తే దేశం ఉగ్రవాద చేతుల్లోకి
- ఎంపి ధర్మపురి అర్వింద్ హెచ్చరిక

**నిజామాబాద్, మే8 (జనంసాక్షి) :** కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశం ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్తోందని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. టెర్రరిస్ట్ సంస్థలన్నీ కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించాయని తెలిపారు. ముస్లింలంతా కాంగ్రెస్‌కు ఓటెయ్యాలని సిమి (స్టూడెంట్ ఇస్లామిక్ మూమెంట్ ఆఫ్ ఇండియా) ప్రకటించిందని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ధర్మపురి అర్వింద్ మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికలు బీజేపీకి, టెర్రరిస్టులకు మధ్య జరుగుతున్నాయనే సందేహాలు కలుగుతున్నాయని ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. నిషేధిత సంస్థ సిమిపై 15 టెర్రరిస్ట్ కేసులు కూడా ఉన్నాయని వెల్లడించారు. పీఎఫ్ఐ, సిమికి కాంగ్రెస్ మాతృసంస్థగా మారిందని విమర్శించారు. ఆ రెండు సంస్థలు కూడా కాంగ్రెస్‌కు ఫండింగ్ చేస్తున్నాయని ఆరోపించారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రభుత్వాన్ని ఆ సంస్థలే కంట్రోల్ చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. జగిత్యాల పీఎఫ్ఐకి అడ్డాగా, బోధన్ నకిలీ పాస్‌పోర్టు లకు అడ్డాగా మారిందని అన్నారు. ఇలాంటి వారపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ కూటమిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ సకల అవలక్షణాలు కూడా వస్తాయని అన్నారు. కేవలం కుటుంబ పాలనే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతోందని మండిపడ్డారు.

## కేసీఆర్ వెంటే ఎన్ఆర్ఐలు

- బిఆర్ఎస్ ఎన్నారై కోఆర్డినేటర్ మహేష్ బిగాల



**హైదరాబాద్, మే 8 (జనంసాక్షి) :** క్షేత్ర స్థాయిలో పరిస్థితులు బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా వున్నాయని, తెలంగాణ ఎన్ఆర్ఐలంతా కేసీఆర్ వెంటే ఉన్నారని బీఆర్ఎస్ ఎన్నారై కో-ఆర్డినేటర్ మహేష్ బిగాల అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎస్ గ్లోబల్ ఎన్ఆర్ఐ సెల్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీపై విషప్రచారం మొదలుపెట్టారని, కేసీఆర్ బస్సు యాత్రతో కేసీఆర్ బయటకు వచ్చాక కాంగ్రెస్,బీజేపీల్లో భయం మొదలైందని అన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థుల కోసం అమిత్ షా,మోడీ ప్రచారానికి వస్తున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన ఐదు నెలల్లోనే వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. మైనారిటీలను ఓటు బ్యాంకుగా వాడుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమేనని, బిఆర్ఎస్ పార్టీకి 8 నుండి 12 పార్లమెంట్ స్థానాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో కేసీఆర్ కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. మాజీ ఎస్ఎఫ్‌డీసీ చైర్మెన్ అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ఎన్ఆర్ఐలు పని చేస్తున్నారని, తెలంగాణ ఉద్యమంలోనూ ఎన్ఆర్ఐల పాత్ర ఎనలేనిదని తెలిపారు. తెలంగాణను దేశంలో తిరుగులేని రాష్ట్రంగా కేసీఆర్ తీర్చిదిద్దారని, తెలంగాణ వెనుకబాటుకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కారణమని తెలిపారు. కేసీఆర్ ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో చర్చ జరుగుతోందని, బిఆర్ఎస్ పార్టీని ఓడించామని ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయడానికి ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. కాంగ్రెస్,బీజేపీ పార్టీలు కేవలం రాజకీయాలు చేస్తున్నాయన్నారు. బీజేపీ తెలంగాణకు ఏం చేసింది లేదన్నారు. బిఆర్ఎస్ ఎంపీలు వుంటేనే తెలంగాణ కోసం కొట్లాడతారన్నారు. రేవంత్ రెడ్డిని చూసి ఎన్.ఆర్.ఐలు జాలి పడుతున్నారని, ఎన్ఆర్ఐల వద్దకు రేవంత్ రెడ్డి వచ్చి కేసీఆర్ ను తొక్కుతా అని అనడం సీఎంగా ఆయన అవివేకానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు.

## కేంద్రంలో మార్పు కోసం బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించండి

- ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ



**నడికుడ, మే 8 (జనంసాక్షి) :** కేంద్రంలో మార్పు కోసం బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ ప్రముఖ ఆర్థిక సామాజికవేత్త ఆవేదన వ్యక్తం చేశారు. నడికూడ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో 'ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం, సామాజిక న్యాయం సాధించుకుందాం కేంద్రంలో మార్పు కోసం బీజేపీ, బీఆర్ఎస్ లను ఓడిద్దాం' అనే కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు తెలంగాణను ఏలుకొని, దోచుకుని రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులపాలు చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావును ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టి ఓడించారు. కుటుంబ ఆధిపత్య, నియంతృత్వ దోపిడి పాలన కొనసాగించారని, అలాంటి ప్రజా వ్యతిరేక పాలకులను ఓడించాలని పరకాల నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఫోన్ టాపింగు కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, వేలాది ఎకరాల ప్రభుత్వ భూముల కబ్జాలు చేసి ప్రభుత్వ ధనాన్ని దోచుకుని అనేక దందాలకు పాల్పడ్డ కుటుంబం నాయకత్వం వహిస్తున్న ఆ పార్టీని మరోసారి ఓడించాలని విజ్ఞప్తి చేశారు. గత పది సంవత్సరాల నుండి కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమలుపరచిన ఆర్థిక, సామాజిక విధానాలు తిరోగమన దిశలో ఉన్నాయని ప్రొఫెసర్ కూరపాటి ఎద్దేవ చేశారు. ప్రజలకు జివిస్టి పేరుతో డీజిల్, పెట్రోల్, గ్యాస్ మొదలగు నిత్యావసర వస్తువులపై విపరీతమైన పన్నులు పెంచి పేదల నుండి ప్రతి నెల 2 లక్షల పదివేల కోట్ల రూపాయలు వసూలు చేసి కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టుతుందని, దేశంలో 8 లక్షల పేద రైతులు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ వ్యవసాయాన్ని సంక్షోభం నుండి కాపాడలేకపోయారని, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతులకు గిట్టుబాటు ధరలను ఇవ్వలేకపోయారని ప్రొఫెసర్ వెంకట్ నారాయణ ఆందోళన చెందారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేసుకోవడానికి ఒక పటిష్టమైన రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం తెలంగాణ ప్రజలకు ఎంతైనా ఉందని అదేవిధంగా కేంద్రంలో కూడా మార్పు దిశలో ప్రజలు ఓట్లు వేయాలని అది సాధ్యమైనప్పుడే రాష్ట్రం కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని మార్చినట్టుగానే కేంద్రంలో కూడా ఈసారి ప్రభుత్వాన్ని మార్చడం ద్వారా మాత్రమే పేద ప్రజలకు ఆర్థిక సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని వెంకట్ నారాయణ హితవు పలికారు.

ఈ సమావేశంలో పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ 2021 లో జరగవలసిన జనాభా లెక్కలు ఇప్పటివరకు కూడా ప్రారంభించలేదు. జనాభా లెక్కల ద్వారా వివిధ సామాజిక వర్గాల వివిధ ప్రాంతాల వారిగా అభివృద్ధి తీరుతెన్నులు తెలుస్తాయని, అందుకు తగిన విధంగా ప్రణాళిక వేయలేదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఐదు గ్యారెంటీలు అమలు చేయడంతో పాటు బీసీలకు జనగణ చేస్తామని తగిన విధంగా బీసీల రిజర్వేషన్ కోటా పెంచుతామని హామీ ఇచ్చిందని, బీసీల బిడ్డనని చెప్పుకుంటున్న మోడీ మాత్రం జనాభా లెక్కలు చేయడం లేదు ముఖ్యంగా జనగణన చేయడానికి సిద్ధపడటం లేదని తెలిపారు. ఈ సమావేశంలో పాస్, నాయకులు డాక్టర్ చందా మల్లయ్య , డాక్టర్ నల్లాని శ్రీనివాస్, డాక్టర్ సుధాకర్, ఓబీసీ నాయకులు బొమ్మ చంద్రమౌళి, నారగాని కుమారస్వామి, వాంకె రాజయ్య, ఈర్ల చిన్ని, తాళ్ల నవీన్, లింగంపల్లి బిక్షపతి, నారగాని ఐలయ్య, రావుల సురేష్, అట్టెం బాబు, పుట్ట శ్యామ్ రాజ్ , తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105